ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH

LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శుక్రవారము, ఆగష్టు **21, 2009**

13 వ శా. స. II స. వాల్యూం -- IV నంబరు -- **2**

శక సంవత్సరము – **1931,** శ్రావణం – **30**

FRIDAY, THE 21th AUGUST, 2009

13 L.A. II S. VOL-- IV No. - 2

30 - Sravan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

సభాపతి	ః	శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ నాదెండ్ల మనోహర్
కార్యదర్శి	ః	శ్రీ ఎస్. రాజ సదారాం
ప్రత్యేక కార్యదర్శి	ః	శ్రీ కె. గోపాలకృష్ణయ్య
సంయుక్త కార్యదర్శులు	ః	శ్రీ డి.శివరావు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ డి. నర్సింహులు శ్రీ పి. సత్యనారాయణ శ్రీ కె. సుభాష్ చంద్రబోసు శ్రీ ఎ. రామిరెడ్డి
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ ఎస్. జయరాం శ్రీ కె. సత్యనారాయణరావు శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి శ్రీ జి. వెంకట కృష్ణ శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు శ్రీమతి వి. ప్రభ శ్రీమతి వై. వెంకట రమణమ్మ
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి టి. సుశీల

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ శాసనసభ :)

(రెండవ సమావేశము : ఇరవయ్యవరోజు)

శుక్రవారము, ఆగష్టు **21, 2009**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

(గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   (వాయిదా తీర్మానముల గురించి)

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. ప్రభుత్వ బిల్లు

   2009, ఆంధ్రప్రదేశ్ జల వనరుల క్రమబద్ధీకరణ కమీషను బిల్లు

   (ప్రతిపాదించబడినది)

4. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

5. లఘు చర్చ

   రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితితో పాటు విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

   (కొనసాగింపు)

....

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచి ముందుకు వచ్చారు)

("దిగాలులో రైతాంగం, నిద్రలో పాలకపర్గం, తొంబై శాతం సబ్సిడీ ఇవ్వాలి, రైతుకు వెయ్యి రూపాయల పెన్షన్ ఇవ్వాలి, జలంలేక జనం విల విల, కరవుపై మీనమేషం లెక్కిస్తున్న ప్రభుత్వం'' అని రాసి ఉన్న ప్లకార్డులను తెలుగుదేశం సభ్యులు ప్రదర్శించసాగారు)

(''ఓ దళిత రైతు మరణ గాథ, మరణ గోన, ఆత్మహత్యకు పాల్పడిన రైతు హరిజన అనంతయ్య, వైఎస్‌కు పట్టని రైతు మరణ శాసనం" అని ఫోటోలు ముద్రించి ఉన్న ఫ్లెక్సి బోర్డులను తెలుగుదేశం సభ్యులు ప్రదర్శించసాగారు)

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల గురించి

MR. DEPUTY SPEAKER: I will advise the Members. You should not bring such exhibits in the House.

Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Sri B. Satyananda Rao Garu and others regarding the need to bring pressure on Central Government for declaring Minimum Support Price for Paddy is disallowed.

Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding the need for effective implementation of GO. 610 is disallowed.

Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to protect the assets of TTD and to ensure proper utilization of its Funds is disallowed.

Now, let us go to Question Hour.

(ఎండిపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

(రాష్ట్రాన్ని కరవు రాష్ట్రంగా ప్రకటించాలని తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

డా.నాగం జనార్ధనరెడ్డి (నాగర్ కర్నూల్)ః నిన్న ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వకుండా వెళ్లారు. రైతులు, ప్రజలు ఆందోళనలో ఉన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మీరు క్లారిఫికేషన్స్ సమయంలో ప్రభుత్వాన్ని అడగదలచుకున్నవన్నీ అడగవచ్చు. ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకరావచ్చు. కొశ్చన్ అవర్ పూర్తికాగానే క్లారిఫికేషన్స్‌లోకి వెళదాం . కొశ్చన్ అవర్ పూర్తి అయిన తరువాత.....

(అంతరాయం)

డా.నాగం జనార్ధనరెడ్డి : కొశ్చన్ అవర్ పోస్ట్‌పోన్ చేయమనండి.

MR.DEPUTY SPEAKER : That is not proper. Please return those things. గౌరవసభ్యులకు నా మనవి. Please do not display them. అవి రిటర్న్ చేయండి. సభా మర్యాదలను దయచేసి కాపాడండి. The Rule is very clear. You should not bring any exhibit in the House. దయచేసి వాటిని రిటర్న్ చేయండి. I will give you an opportunity. అవి దయచేసి రిటర్న్ చేయండి.

(అంతరాయం)

DR. K. ROSHAIAH: The Rules of Procedure and Conduct of Business are very clear. In Page 20, the Sub Rule (XV) of Rule 316 says, "Whilst the House is sitting, a Member shall not display flags, emblems or any exhibits in the House without the permission of the Speaker." They have not taken any permission. Every day it has become a routine thing.

రోజూ ప్లకార్డులు తీసుకొస్తున్నారు. ఇవాళ ప్లకార్డులతో తృప్తి పడకుండా రంగు రంగుల బ్యానర్‌లు, గడ్డి, కూరగాయలు ఏవేవో తీసుకొచ్చారు. మీరు ఎన్ని చెప్పినా కూడా, మీరు ఎన్నిసార్లు రూల్స్ కోట్ చేసినా వారికి ఇవేమీ పట్టవు. They are bent upon disturbing the House. వారికి ప్రజాసమస్యల పట్ల, చర్చలపట్ల ఆసక్తి లేదు. సభ సజావుగా జరగడంలో ఆసక్తి లేదు. వారికి కావలసినది సభను భగ్నపరచడం, సభ జరగకుండా ఉండడం, రాష్ట్రంలో.....

(అంతరాయం)

మంచిగా ఉండేవారికి ఒక మాట అంటే చురుకుగా ఉంటుంది.

(అంతరాయం)

ఇందుకు తప్ప నేను.....

(అంతరాయం)

I request the Hon'ble Speaker to bring the House in order or permit me to move the Motion.

MR.DEPUTY SPEAKER : Let us go on to the Business. తమరికి క్లారిఫికేషన్ సందర్భంలో రెండు గంటలు కేటాయించడం జరిగింది. అందుకు ఏమాత్రం నింబధన లేదు. ప్రభుత్వం తరపునుంచి ముందుకు వచ్చారు. అందుకోసం రెండు గంటలు క్లారిఫికేషన్స్‌కు పెట్టాం. I will finish Question Hour by 9-30 AM. కొశ్చన్ అవర్ పూర్తి అయిన తరువాత immediately we will go to Clarifications on Drought. దయచేసి మీరు సహకరించండి. First of all, you return those objects. అది కరెక్ట్ కాదు. దయచేసి అవి రిటర్న్ చేయండి. It is not correct. మీరు కూర్చోండి. వాటిని రిటర్న్ చేయండి. It is not correct.

(అంతరాయం)

Please return those things. దయచేసి రిటర్న్ చేయండి.

శ్రీ రేవూరి ప్రకాష్‌రెడ్డి (నర్సంపేట)ః (మైక్ లేకుండా) చంద్రబాబు నాయుడుగారికి మైక్ ఇచ్చినా వైఎస్‌గారు లాక్కున్నారు.

MR.DEPUTY SPEAKER : The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 08.37 AM)

(The House re-assembled at 08.53 AM with the Hon'ble Deputy Speaker in the Chair)

MR. DEPUTY SPEAKER: Let us go into Question Hour.

(At that juncture M/s. Gali Muddukrishnam Naidu and D. Narender Kumar demanded Mike for the Leader of Opposition)

(INTERRUPTIONS)

I can only advise all the Hon'ble Members. దయచేసి మనం ప్రశ్నోత్తరాల సమయం తరువాత immediately will take up the Discussion. I am assuring you. జనార్ధన్‌రెడ్డి గారూ మీరు వినండి. చెప్పేటప్పుడు ఒకసారి వినండి. I can only advise you. We will take up immediately after Question Hour. Please cooperate so that we can finish Question Hour within One Hour. By 09.30 AM Question Hour will be over.

ఎత్తి పోతల ప్రాజెక్టులకు అవసరమైన విద్యుత్తు

21-8-09

184

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
2nd SESSION

L.A.Q.No.456 (St)

Given notice by Sarva Sri
M. Venkateshwara Rao
A. Revanth Reddy
Gali Muddukrishnama Naidu
Devineni Uma Maheshwara Rao
Palle Raghunatha Reddy, MLAs.

Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

QUESTION

a) the number of Lift Irrigation Projects taken up in the State ;

b) the required Quantum of power for the same, project-wise requirement of power in mega watts;

c) the steps taken by the Government in the matter; and

d) whether the required funds have been allocated for the same?

minister for Major and Medium Irrigation (Smt Sriparnala Lakshmaiah):

IRRIGATION&CAD (PW.MAJ.IRR.X) DEPARTMENT

ANSWER

a) 31 Nos.

b) The Quantum of power required is 8682.18MW.
The project wise requirement of power in MW is appended in Statement 1 enclosed.

c) The installed capacity in Andhra Pradesh as on 31-03-2009 is 12427 MW. To meet the power requirements for Lift irrigation schemes and other demands APGENCO has programmed new additions for installing 13,790 MW during the period from 2010 to 2014 (Statement –II enclosed).

d) Yes Sir.

(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION)

for PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The A.P. Legislative Assembly (Qns) Department, Hyderabad (with 200 copies of each English version)
Copy to:
P.S. to Special Secretary to Chief Minister (6 Copies).
P.S. to Minister (M & MI) (2 Copies).
The P.S. to Principal Secretary (P),I&CAD Dept.,
The P.S. to Secretary (AD),I&CAD Dept.,
The P.S. to Secretary (RRM),I&CAD Dept.,
The G.A.(L.C) Department.
The Engineer - in – Chief (Irrigation), Errummanzil, Hyderabad
Irrigation & CAD (PW.General-I) Department.
The Dy. Director of Translations, Secretariat Branch, Secretariat, Hyderabad.
S.F/SC.

IRR.&CAD(MAJ.IRR.X)Dept.U.O.Note No.19278/Maj.Irr.X/09, Dt.20-08-2009.

Statement - I

Lift Irrigation Schemes - Power Requirement

Sl.No.	Name of the Lift Irrigation Scheme	Admn. Sanction (Rs. Crs)	MW	Amount Deposited with Electricity Dept.
1	2	3	4	5
	Andhra Region			
1	Pushkara LIS	608.04	32.62	17.62
2	Tadipudi LIS	467.70	26.98	Nil
3	Venkatanagaram	124.18	10.45	4.76
4	Janjhavathi	120.39	1.46	4.08
5	Chagalnadu LIS	70.77	12.00	Completed
6	Chintalapudi LIS	1701.00	100.00	Nil
7	Uttara Andhra Sujala Sravanthi LIS	7214.10	339.00	Nil
	Rayalaseema, Nellore & Prakasam Region			
8	HNSS	6850.00		360.49
	Phase-I		421.06	
	Phase-II		354.00	
9	Guru Raghavendra LIS	130.42	14.15	4.87
10	Pulikanuma	261.19	13.50	Nil
11	Gandikota - CBR LIS	2059.00	100.17	200.27
12	Gandikota LIS	983.00	39.00	
13	K.C. Canal Lift	120.00	16.70	Nil
14	Siddhapuram LIS	89.72	6.00	Nil
15	Korisapadu LIS	177.00	2.00	Nil

Sl.No.	Name of the Lift Irrigation Scheme	Admn. Sanction (Rs. Crs)	MW	Amount Deposited with Electricity Dept.
	Telangana Region			
16	Alisagar LIS	261.30	25.40	31.34
17	Guthpa LIS	204.00	18.00	22.11
18	Choutapally Hanumantha Reddy	55.50	5.89	4.83
19	Rajiv LIS (Bhima)	2158.40	96.00	Nil
20	Jawahar LIS (Nettempadu)	1428.00	119.00	Nil
21	Mahathma Gandhi LIS (Kalwakurthy)	2990.00	450.00	Nil
22	Koilsagar LIS	359.00	30.00	8.85
23 a)	AMRP - HLC	5159.49	72.00	Nil
b)	AMRP - LLC		12.00	
c)	Udayasamudram		32.00	Nil
24	J.Chokka Rao LIS (GLIS)			
	Phase-I	8789.40	52.00	353.62
	Phase-II		123.30	
	Phase-III		209.00	
25	Sripada Sagar			
	NTPC	3177.74	7.50	106.00
	Stage-II, Phase-I		178.00	
26	Rajiv Dummugudem LIS	1681.00	120.00	Nil
27	Indira Dummugudem LIS	1824.00	229.00	Nil
28	Dummugudem - Nagarjuna Sagar Tail Pond Pumping Scheme	19521.42	1136.00	Nil
29	Pranahita - Chevella Link Project	38500.00	3375.00	Nil
30	Kaleshwaram LIS	632.00	25.00	Nil
31	Kanthanapally Sujala Sravanthi LIS	10409.00	878.00	Nil
	Grand Total	118126.76	8682.18	1118.84

List of Lift Irrigation projects Proposed in the state up to FY2014

Sl.No.	Name of the Lift Irrigation Scheme	No. of Pumping Days	Power Required		
			MW	Millons Units per day	Total Million Units
	FY 2009-10				
1	Pushkara LIS	120	32.62	0.52192	62.6
2	Tadipudi LIS	120	26.98	0.43168	51.8
3	Venkatanagaram	120	10.45	0.1672	20.1
4	Janjhavathi	120	1.46	0.02336	2.8
5	Guru Raghavendra LIS	120	14.15	0.2264	27.2
6	Choutapally Hanumantha Reddy	120	5.89	0.09	11
7	Rajiv LIS (Bhima)	120	96.00	1.54	184
8 a)	AMRP - HLC	120	72.00	1.15	138
b)	AMRP - LLC	120	12.00	0.19	23
9	J.Chokka Rao LIS (GLIS)				
	Phase-I	120	52.00	0.83	100
	Total	1200	323.6	5.2	621.2
	FY 2010-11				
10	HNSS				
	Phase-I	120	421.06	6.73696	808.4352
	Phase-II	120	354.00	5.664	679.68
11	Gandikota - CBR LIS	120	100.17	1.60272	192.3264
12	Gandikota LIS	120	39.00	0.624	74.88
				0	0
13	K.C. Canal Lift	120	16.70	0.2672	32.064
14	Siddhapuram LIS	120	6.00	0.096	11.52
15	Rajiv LIS (Bhima)	120	96.00	1.536	184.32
16	Jawahar LIS (Nettempadu)	120	119.00	1.904	228.48
17	Mahathma Gandhi LIS (Kalwakurthy)	120	450.00	7.2	864
18	Koilsagar LIS	120	30.00	0.48	57.6
19	J.Chokka Rao LIS (GLIS)			0	0
20	Phase-II	120	123.00	1.968	236.16
21	Sripada Sagar				
	NTPC	120	7.50	0.12	14.4
	Stage-II, Phase-I	120	178.00	2.848	341.76
	Total		1940.4	31.0	3725.6
	FY 2012-13				
22	Pulikanuma	120	13.50	0.216	25.92
23	Korisapadu LIS	120	2.00	0.032	3.84
24	Udayasamudram	120	32.00	0.512	61.44
25	Indira Dummugudem LI	120	229.00	3.664	439.68
26	Kaleshwaram LIS	120	25.00	0.4	48

	Total		301.50	4.82	578.88
	FY 2013-14				
27	Uttara Andhra Sujala Sravanthi LIS	120.00	339.00	5.42	650.88
28	Dummugudem - Nagarjuna Sagar Tail Pond Pumping Scheme	80.00	1136.00	18.18	1454.08
29	Pranahita - Chevella Link Project	90.00	3375.00	54.00	4860.00
30	Kanthanapally Sujala Sravanthi LIS	120.00	878.00	14.05	1685.76
	Total		5728.00	91.65	8650.72
	Grand total		8293.48	132.70	13576.44

15

AP State Load Forecast prepared by discom wise trend Approach(9 hrs Agl + Lift Irrigation)

Category	2009(P)	2010	2011	2012	2013	2014	CAGR-FY2009-14
Low Tension							
Domestic	11638	13047	14562	16265	18182	20343	11.8%
Commercial	3031	3410	3830	4302	4831	5427	12.4%
Industry	2627	3071	3311	3299	3550	3839	7.9%
Cottage	50	54	58	62	67	72	7.4%
Agriculture	15282	20591	21561	22627	23755	24915	10.3%
Public Lighting	1485	1644	1812	1996	2205	2440	10.4%
General Purpose	151	164	179	195	213	234	9.1%
Temporary	7	7	8	9	9	10	7.1%
Sub: Total	34271	41990	45320	48755	52811	57279	10.8%
High Tension							
Industry	14115	15990	17981	20170	22679	25546	12.6%
Non-Industry	1828	2070	2346	2664	3028	3441	13.5%
Irrigation	1076	3627	4506	5372	6061	13642	66.2%
Railway Traction	1484	1549	1618	1692	1769	1850	4.5%
Colony Supply	280	292	305	318	333	350	4.6%
RESCOs	835	897	967	1041	1121	1210	7.7%
Sub: Total	19617	24425	27724	31256	34991	46039	18.6%
Total Sales MU	53889	66414	73044	80012	87803	103317	13.9%
Total Losses	18.11%	17.40%	16.90%	16.42%	15.88%	15.35%	-3.2%
Technical	15.1%	14.4%	13.9%	13.4%	12.9%	12.5%	-3.8%
Commercial	3.0%	3.00%	3.00%	3.00%	3.00%	2.90%	-0.7%
Transmission loss	4.20%	4.16%	4.13%	4.10%	4.06%	4.02%	-0.9%
Energy Purchase(MU)	65804	80407	87894	95729	104376	122055	13.2%
Wheeling(including losses)	2534	2637	2752	2873	2997	3127	4.3%
System energy (MU)	**68338**	**83044**	**90646**	**98602**	**107372**	**125182**	12.9%
Purchase LF	71.7%	71.7%	71.8%	72.0%	72.1%	72.5%	
Demand Purchase(MW)	10477	12802	13974	15178	16526	19232	12.9%
Wheeling	403	420	438	456	474	493	4.1%
System Demand(MW)	**10880**	**13222**	**14412**	**15633**	**17000**	**19724**	12.6%

STATEMENT-II

Future Projects year on year additions (Gross Capacity in MW)

Type of projects	2010	2011	2012	2013	2014	Total
APGENCO						
Hydro Plants						
Jurala	117.0					117
Nagarjuna Sagar Tail Pond		50				50
Pochampadu	9					9
Lower Jurala			120	120		240
Pulichintala		60	60			120
Dummugudem				160	160	320
Polavaram				320	320	640
Pumped storage at Kadapa					450	450
Thermal Plants						
Rayalaseema TPP Stage III (1x210 MW)		210				210
Rayalaseema TPP Stage IV Unit 6 (500+20% MW)				600		600
Kakatiya TPP Stage I (1x500 MW)	500					500
Kakatiya TPP Stage II (500+20% MW)				600		600
Vijayawada TPS Stage IV (1x500 MW)	500					500
Kothagudem TPS Stage VI (1x500 MW)		500				500
Krishnapatnam TPP (JVP) (2x800 MW)				1600		1600
Sattupalli (1x600 MW)					600	600
Vodarevu Ultra Mega Project					800	800
Cuddapah Nuclear					1000	1000
IGCC Plant				182		182
Karim Nagar Gas Based Projects				700	700	2100
Private Projects						
GVK Expansion	220					220
EPS Konaseema Oakwel CC	445					445
Gauthami CC	464					464
Krishnapatnam Ultra Mega Power Project					320	320
Non-conventional Projects						
Bio-Mass	10.0	11.0	15			36
Bagasse Co-generation	35.00	60.36	19.36	18.5	18.5	152
Mini Hydel	25	30	35	35	35	160
Industrial Waste	5.75	5.75	[illegible]	4	6	25
Municipal Waste	7	12.5	[illegible]	6.5	11	50
Central Generating Stations						
Simhadri Expansion(AP Share)		336				336
Vellur joint venture plant			75			75
Tuticorin joint venture Plant					250	250
North Chennai Thermal power Station				120		120
Totals	2338	1276	340	5286	3901	
Cumulative Total	2338	3613	3953	9239	13540	13790

PONNALA LAKSHMAIAH
B.E., M.S., (U.S.A.)
Minister for Major & Medium Irrigation
Govt. of Andhra Pradesh
A.P. Secretariat, Hyderabad.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు వివరాలు ఇచ్చారు గానీ దీని యాక్షన్ ప్లాన్‌లో ఏ విధంగా పూర్తి చేస్తారనేది స్పష్టంగా లేదు. కనీసం పవర్ జనరేషన్‌లో కూడా లేదు. అన్నీ ప్రైవేట్‌లో ఉన్నవి, ఊహిస్తున్నవి, లేకపోతే గ్యాస్ ఎలాట్ కానటువంటివి, ప్రాజెక్టులన్నీ దీంట్లో చూపించడం జరిగింది. ఎందుకంటే దాదాపు మీరు చూపించిన లెక్కల్లోనే రు.1,18,126 కోట్లు పెట్టి ఈ ప్రాజెక్టులు కడుతున్నారు. దీనితోపాటు ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్‌కి దీంట్లో పెట్టలేదు. జనరేషన్ కూడా ప్రైవేటు సెక్టార్‌లో కాకుండా గవర్నమెంటు సెక్టార్‌లో ఎంత తీసుకోబోతున్నారు? ఎకరాకి ఎంత ఖర్చుపుతుంది? అలాగే ఎన్ని యూనిట్లు మీరు ఇచ్చారు? గవర్నమెంటులో కొనేది గానీ ప్రైవేట్‌లో కొనేది గానీ యూనిట్‌కి ఎంత అవుతుంది? మెయిన్‌టెనెన్స్ ఛార్జీలకి ఎంత అవుతుంది? ఇంత ప్రాజెక్ట్ మీద ఇంటరెస్ట్‌తోటి ఎంతవుతుంది? అలాగే మీరు ప్రకటించిన దాంట్లో టోటల్‌గా బర్డెన్ అంతా ప్రభుత్వమే పే చేస్తుందనే విధంగా మీరు చెబుతున్నారు. దానికే స్టిక్ ఆన్ అవుతారా? టోటల్‌గా ఎంత ఖర్చుపుతుంది?

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి మంత్రి గారు 8682 మెగావాట్లు అవసరం అవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఉత్పత్తి చేస్తున్నది 12427 మెగావాట్లు. అయితే ఈ ప్రభుత్వం 2004లో అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం 10690 యూనిట్లను ఉత్పత్తి చేసే సామర్థ్యంతో ఉన్నది. కానీ ఈ 6 సంవత్సరాల్లో ఈ ప్రభుత్వం కొత్తగా ఉత్పత్తి చేసింది దాదాపుగా 2000 మెగావాట్లు మాత్రమే. కానీ ప్రభుత్వం చెబుతున్నది 2014 వరకు 5 సంవత్సరాలలో దాదాపుగా 13970 మెగావాట్లను ఉత్పత్తి చేయగలుగుతుందని చెబుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. మంత్రి గారు 31 ప్రాజెక్టులకు సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్‌లకు అవసరమయ్యే విద్యుత్తు వివరాలు ఇచ్చారు. కేటాయించిన నిధులు ఇచ్చారు. నాకు తెలియదు, ఇది కోట్లా, లేక లక్షలా తెలియడం లేదు. కానీ ఓవరాల్‌గా కోట్లు అనుకుంటే రు.1100 కోట్లు, లక్షలుగా లెక్క వేస్తే రు.1100 లక్షలు అవుతుంది. అయితే రు.1000 కోట్లతో మనకు 8600 మెగావాట్లు కావాలంటే ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం దాదాపు రు.42000 కోట్లు అవసరమవుతాయి ఈ విద్యుత్తును ఉత్పత్తి చేయాలంటే. అంటే రు.1000 కోట్లతో విద్యుత్తుని ఉత్పత్తి చేయడానికి కేటాయిస్తే ఈ 4, 5 సంవత్సరాలలో రు.42 వేల కోట్లు ప్రభుత్వం ఏ విధంగా కేటాయిస్తుందో చెప్పాలని అడుగతున్నాను.

రెండవది అసలు ఈ లిఫ్ట్ ఇరిగేషన్లకి సంబంధించి నిధులు కేటాయించటం ఒకటైతే, విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి ఉదాహరణకు శ్రీశైలంలోనో, ఇంకొక చోటో, లేదా రామగుండంలోనో విద్యుత్తును ఉత్పత్తి చేస్తే ప్రాజెక్టులకి ఇవ్వడానికి డెడికేటెడ్ పవర్ లైన్లు వేయాలి. ఎందుకంటే వరద జలాలు వచ్చేది ప్రభుత్వం 120 రోజుల కింద తీసుకుంటే, కొన్ని ప్రాజెక్టులను 90 రోజులకి తీసుకుంటుంది, కొన్నిటిని 60 రోజులకి తీసుకుంటున్నారు. ఈ వరద జలాలను లిఫ్ట్ చేయాలంటే ప్రభుత్వం నిరంతరాయంగా 24 గంటలూ కరెంటు ఇవ్వాలి. నిరంతరాయంగా పవర్ ఇవ్వాలంటే డెడికేటెడ్ పవర్ లైన్లు ఇవ్వాలి. ప్రత్యేకంగా సబ్‌స్టేషన్లు కట్టాలి.

MR.DEPUTY SPEAKER : Only Supplementary Questions please.

శ్రీ ఎ.రేవంత్‌రెడ్డి : ప్రశ్నలే అడుగుతాను అధ్యక్షా. వీటికి సంబంధించిన ల్యాండు ఎక్విజిషన్ గానీ డెడికేటెడ్ పవర్ లైన్లు వేయడానికి గానీ సబ్‌స్టేషన్లు కట్టడానికి గానీ వీటికయ్యే ఖర్చు ప్రభుత్వం ఏమన్నా అంచనాలు వేసిందా? సాగునీటి మంత్రి ప్రాజెక్టులు కడతారు. విద్యుత్‌శాఖా మంత్రి గారు వీటికి పవర్ ప్రాజెక్టులు కట్టాలి. అసలు ఈ రెండు శాఖలకు సంబంధించిన మంత్రులు గత ఐదున్నర సంవత్సరాలుగా

ఎప్పుడైనా రెండు శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష చేసట్టారా చెప్పవలసిందిగా కోరుతున్నాను. లిఫ్ట ఇరిగేషన్ కింద ఎక్కడైనా దానికి పెట్టే ఖర్చుల కింది వాటి కింద ఇచ్చే ఆయకట్టుకి బెనిఫిటెడ్ కాస్ట్ నిష్పత్తి అంచనా వేయాలి. అంటే మనం ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నాం, ఎన్ని లక్షల ఎకరాలకు నీళ్లిస్తున్నాం అనేది బెనిఫిటెడ్ కాస్ట్ ఎస్టిమేట్ చేయవలసిన అవసరం ఉంది. ప్రాజెక్టుల వారీగా ఈ బెనిఫిటెడ్ కాస్ట్ ఈ ప్రభుత్వం వర్కవుట్ చేసిందా? అసలు ఒక ఎకరాకు నీళ్లివ్వడానికి ప్రభుత్వానికి ఎంత ఖర్చవుతుందనేది యావరేజ్‌గా ప్రభుత్వం ఏవన్నా లెక్కలు వేసిందా చెప్పవలసిందిగా అడుగుతున్నాను. ఈ లిఫ్ట ఇరిగేషన్లకి సంబంధించిన విద్యుత్తును ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందా లేకపోతే రైతుల నుంచి వసూలు చేస్తుందా చెప్పవలసిన అవసరం ఉంది. భవిష్యత్తులో 8600 మెగావాట్ల విద్యుత్తుని ఇచ్చేటప్పుడు వీటి నిర్వహణకయ్యే ఖర్చు ఎంత? వాటిని రైతుల నుంచి వసూలు చేస్తారా? లేక ప్రభుత్వమే భరిస్తుందా? చెప్పవలసిన అవసరం ఉంది.
ఉ.9.00

అదేవిధంగా కోటీ ఇరవై లక్షల ఎకరాలలో, 62 లక్షల ఎకరాలు లిఫ్ట ఇరిగేషన్ క్రిందకు వస్తాయని ఈ ప్రభుత్వం చెబుతోంది. ఈ 62 లక్షల ఎకరాలు లిఫ్ట ఇరిగేషన్ క్రిందకు వస్తే, ఈ వ్యవసాయాన్ని మొత్తం డ్రిప్ మరియు స్ప్రింకిల్ ఇరిగేషన్ క్రిందకు తీసుకువస్తున్నామని ఈ ప్రభుత్వం చెబుతోంది. అంటే ఈ 62 లక్షల ఎకరాలకు నీరివ్వాలంటే డ్రిప్ మరియు స్ప్రింకిల్స్‌కి కావాల్సిన విద్యుత్ ఎంత? దానికయ్యే ఖర్చు ఎంత? ప్రభుత్వం ఏమైనా అంచనాలు వేసిందా? అంచనాలు వేస్తే, వాటికి కేటాయించిన నిధులెన్నో చెప్పాల్సిందిగా అడుగుతున్నాను..

MR. DEPUTY SPEAKER : You are posing too many questions - Revanth Reddy Garu. Minister has to keep in mind.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, దీని రిలేటెడే అధ్యక్షా. ప్రభుత్వం చేపడుతున్న మొత్తం అభివృద్ధి కార్యక్రమమిదే. దీని మీద ప్రభుత్వాన్ని మేము సజెస్టివ్‌గానే, క్వశ్చన్స్ అడుగుతున్నాము. ఎక్కడా కూడా డీవియేట్ చేయడం లేదు, ఆరోపణలు కూడా చేయడం లేదు. వీటికి సమాధానం చెప్పాల్సిన అవసరమున్నది, తెలుసుకోవాల్సిన బాధ్యత మాకు కూడా వున్నది కాబట్టే అడుగుతున్నాను. అదేవిధంగా, ఇప్పుడు చిన్న నీటిపారుదల క్రింద కూడా దాదాపు 2,969 మైనర్ లిఫ్ట ఇరిగేషన్‌లు వున్నాయి. వీటిని మెయిన్‌టెయిన్ చేయడానికి దాదాపు పన్నెండు నుంచి పదిహేడు లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇస్తున్నారు. అయితే, వీటి మెయిన్‌టెనెన్స్‌ను ఇప్పుడు సోషల్ ఇంజనీరింగ్ అనే విధానం ద్వారా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం ఇచ్చిన పుస్తకాలలో నేను చూశాను. సోషల్ ఇంజనీరింగ్ అంటే, ఈ పంపులను రిపేరు చేసుకోవడం గాని, మెయిన్‌టెయిన్ చేయడంగాని, వీటిని నడపడానికి, వాటికయ్యే ఖర్చులు.. అన్నింటిని కూడా రైతు సంఘాల ద్వారానే నిర్వహించడానికి ప్రభుత్వం..

MR. SPEAKER : You should have put a separate Question. It is for the Minister to answer.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : లేదు అధ్యక్షా.. ఇది క్వశ్చనే. కాబట్టి ఈరోజు ఈ మేజర్ లిఫ్ట ఇరిగేషన్ క్రింద కట్టే ప్రాజెక్టులు ఏవైతే వున్నాయో వాటిని, ఈ రైతులను కూడా ఏమైనా సంఘాలుగా చేసి వాళ్లకు అప్పజెప్పి మెయిన్‌టెయిన్ చేయాలనుకుంటున్నారా? లేక కంప్లీట్‌గా ప్రభుత్వమే నిర్వహించి మెయింటెనెన్స్ అంతా

ఏర్పాటు చేస్తుందా అని అడుగుతున్నాము. అదేవిధంగా ఈ సోషల్ ఇంజనీరింగ్ మాత్రమే తీసుకుంటున్నారా, ఏ సంగతీ చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లో వున్న లిఫ్ట్ ఇరిగేషన్స్‌కు మీరు ఇస్తామన్న ఏడు గంటల కరెంటు, మూడు గంటలు కూడా రాకుండా, చివరి ఆయకట్టుకు నీరు రాకుండా ఇబ్బంది పెడుతూ వుంది. మరి వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కృష్ణా జిల్లాలో, ఒక పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌కి ఈ రోజుకి కూడా కరెంటు ఇవ్వక క్రింద ప్రాంతాలకు నీళ్లివ్వక రైతాంగం ఇబ్బందిపడుతూ వున్నారు. అదేవిధంగా గత ఐదు సంవత్సరాల్లో 500 మెగావాట్లకి సంబంధించిన బిజిఆర్ అనే పవర్ సంస్థకి, మూడు 500 మెగావాట్ల పవర్ ప్లాంటు, మరి ఆ రోజు పవర్ మంత్రిగా వున్న రోశయ్య గారు, అదేవిధంగా ఆ శాఖ మెయిన్‌టెయిన్ చేస్తున్న ముఖ్యమంత్రి గారికి బాగా తెలుసు. బిహెచ్ఇఎల్ బ్లాక్‌లిస్ట్‌లో పెట్టిన బిజిఆర్ సంస్థకే 500 మెగావాట్లు విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌లో నాలుగవ స్టేజ్ పవర్ ప్లాంట్ ఇవ్వడం వల్ల, ఇవాళ రాష్ట్రంలో భూపాల్‌పల్లి (వరంగల్) లో గాని, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌లో 500 మెగావాట్లు గాని, రాయలసీమలో గాని, ఈ 5 సంవత్సరాల్లో 1500 మెగావాట్లలో ఒక్క యూనిట్ కూడా సరిగ్గా ముందుకు రాని పరిస్థితి వుంది. ఇదంతా కూడా మీరు తీసుకున్న అవినీతి గాని, మీరు చేసిన అవినీతి గాని, దానివల్లే. ఇవాళ పదిహేను వందల మెగావాట్ల పవర్ ప్లాంట్‌లో ఎంత పవర్ వచ్చింది? ఇవాళ వేల కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఈ 5 సంవత్సరాల్లో 1500 మెగావాట్లలో బిజిఆర్ సంస్థ ఎంత ఇచ్చిందో చెప్పమనండి.

(మైకు కట్‌చేయబడింది)

MR. DEPUTY SPEAKER: I think lot of questions have been asked. ఒక్క నిమిషం మినిస్టర్ గారూ.. జయప్రకాశ్ నారాయణ్ గారూ..

శ్రీ ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఇది రాష్ట్ర భవిష్యత్తును వచ్చే ఐదు, పదేళ్లలో పూర్తిగా శాసించే మౌళికమైన అంశము. ఇవేళ మంత్రిగారు ఇచ్చిన సమాధానం ప్రకారమే, రోజుకి 132.7 మిలియన్ యూనిట్లు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకే అదనంగా విద్యుత్‌ను వందా, నూట పది రోజుల పాటు మనం అందజేయాల్సి వుంటుంది. నిన్న ముఖ్యమంత్రి గారు సమాధానంలో చెప్పారు. రాష్ట్రం మొత్తంలో కలిపి చాలా ఎక్కువ విద్యుత్‌ను శక్తికి మించి కొని కూడా ఈవేళ అత్యధికంగా 230 మిలియన్ యూనిట్లు పీక్ డిమాండ్‌ని మీట్ అవుతున్నామని చెప్పారు. ఇది నాకు గుర్తున్నంతవరకూ, రికార్డుల్లో కూడా చూడవచ్చు. దానికి అదనంగా మరొక 133 మిలియన్ యూనిట్లు ప్రతిరోజూ ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల్లో లిఫ్ట్ చేస్తున్న కాలంలో విద్యుత్‌ను మనం వినియోగించాల్సి వుంటుంది. ఇది కేవలం 13,600 మిలియన్ యూనిట్లు సంవత్సరంలో వినియోగం మాత్రమే కాదు, ఈ వంద, నూటపది రోజుల్లో కావాలి. అంటే ఈ పీక్ లోడ్ భయంకరంగా పెరిగిపోతుంది. ఏడు వేల మెగావాట్లు పెరుగుతుంది. మిగతా సమయాలలో అంటే సంవత్సరంలో మిగతా 250 రోజులలో మీకు ఏడు వేల మెగావాట్ల వినియోగానికి అవకాశం లేదు. అంటే నిరుత్పాదకంగా మీరు, ఏడు వేల మిలియన్ యూనిట్లు... కేవలం ఏడు వేల మెగావాట్ల విద్యుత్తు కేవలం దీని కోసమే డెడికేట్ చేయాలి.

నేను పూర్తిగా ఇరిగేషన్‌ను సమర్థించే మనిషిని. ఒక వ్యక్తిగా నాకు జీవితంలో గౌరవం, గుర్తింపు వున్నాయంటే ప్రకాశం జిల్లాలో, లేక గోదావరి జిల్లాల్లో నేను ఇరిగేషన్ కోసం చేసినటువంటి పోరాటం, కృషి. కానీ, ఇరిగేషన్ పేరుతో రైతు పేరు చెప్పి, రైతుకే ప్రయోజనం లేకుండా, ఏడువేల మెగావాట్ల విద్యుత్‌కే మీరు ఇలా వినియోగించేట్లైతే, పార్టీలకు అతీతంగా.. ముఖ్యమంత్రి గారూ ప్రతిష్టలకు పోకండి.. సదుద్దేశంతో మీరు చేసినా

కూడా ఈవేళ మీరు చేసే పనులు, రాష్ట్ర భవిష్యత్తుకు ఉరితాడు కాకూడదు. దయచేసి, ఏడు వేల మెగావాట్లు కేవలం పీక్ డిమాండ్‌ని మీట్ కావడం కోసమే, ఇరిగేషన్ కోసం, దీని కోసం మీరు ఏర్పాటు చేసేట్లైతే, అవి బేస్ లోడ్స్ స్టేషన్స్ కానేరవు. ఈ రాష్ట్ర భవిష్యత్తు ఏమౌతుంది? ఈ 7 వేల మెగావాట్ల కారణంగా ఇప్పటికే ఈ సంవత్సరం రోశయ్య గారూ, నిన్న ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. 6,040 కోట్ల రూపాయలు విద్యుత్ సబ్సిడీ అయితే ఈ సంవత్సరం, గత సంవత్సరం రు.2,300 కోట్ల నుంచి కనీసం రు.17 వేల కోట్లు, ఇవన్నీ పూర్తయ్యేసరికి రు.20 వేల కోట్లు సబ్సిడీయే ప్రతి సంవత్సరం అవసరమౌతుంది. అంటే రాష్ట్ర భవిష్యత్తును, మన బిడ్డల భవిష్యత్తును నాశనం చేస్తున్నాము. ప్రజలకు వాస్తవాలు చెబుదాం, పార్టీలకు అతీతంగా అందరం కలిసి చెబుదాం. మీరు ఈ పథకాలు కొన్ని చేపట్టలేనప్పుడు, రేషనలైజ్ చేస్తే, మిమ్మల్ని ఇబ్బందిపెట్టే ప్రయత్నం ఇక్కడ నుంచి జరగకూడదు. కలిసి పోరాడదాం, ఏది సాధ్యమో అది చేద్దాం, మిగిలినవి నీటిపారుదలను అందించడం కోసం ఇతర పథకాలు చేపడదాం, దయచేసి పునరాలోచించమని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : లాస్ట్ క్వశ్చన్.. రాజేందర్ గారూ..

శ్రీ ఇ. రాజేందర్(హుజూరాబాద్) : ఇది ప్రశ్న రూపంలో వున్నా, వాస్తవానికి ఇది భవిష్యత్తుకు సంబంధించినటువంటి అతి ముఖ్యమైన సమస్య. ప్రభుత్వ ఉద్దేశాలను మేము శంకించడం లేదు. అవగాహన లేదని అంతకంటే కూడా అనడం లేదు. కానీ, మా స్వయం అనుభవంలో నాగార్జున సాగర్ క్రింద లెఫ్ట్ కాలువల మీద పెట్టిన లిఫ్టులను ప్రభుత్వం నిర్వహించకపోతే, స్వయంగా కొట్లాడిన తరువాత గాని అది నిర్వహించలేని పరిస్థితి వచ్చింది. అంటే ఆ లక్ష ఎకరాల కోసం నీళ్లు లిఫ్ట్ చేసేటువంటి ఆ స్కీములే, ప్రభుత్వ పరంగా మేనేజ్ చేయడానికి కష్టమైనప్పుడు, ఇవాళ మీరు చెబుతున్న లక్షల ఎకరాల భూములకు లిఫ్టులతోటి ఇంత పెద్ద ఎత్తున కరెంటు ఇచ్చి నిర్వహించడమనేది అమలులో సాధ్యమౌతుందా అన్న సంశయం మాత్రం మాకున్నది. అందుకనే అధ్యక్షా, మరీ ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో మాత్రమే ఈ లిఫ్టు ఇరిగేషన్‌లు ఎక్కువగా వున్నాయి. ఇవాళ మీరు ఇవన్నీ పెట్టడానికి బ్రహ్మాండంగా పెడతారు కావచ్చు. చివరికి 'మేం పెట్టినాం గాని, మీరు వాడుకోలేకపోతున్నారు, ఉపయోగించుకోలేకపోతున్నారు, మా పని మాత్రం అయిపోయింది' అనే పద్ధతుల్లో గనుక వుంటే, ఇంక శాశ్వతంగా ఎడారిగా మారే ప్రమాదం వుంది కాబట్టి దయచేసి మేం ఒక్కటే కోరుతున్నాం. దీని మీద పూర్తి స్థాయిలో అసలు ఒక శాసనబద్ధత, ఒప్పించగలిగే, మెప్పించగలిగే పద్ధతిని గనుక ప్రభుత్వం ఎడాప్ట్ చేయకపోతే, ఈవిధంగా కేవలం లిఫ్టులను మాకు పెట్టడమంటే, నీళ్లను తెఫ్ట్ చేసుకుపోవడమనే పద్ధతి వచ్చే ఆస్కారముంది. ఇప్పటికే తెలంగాణా ప్రాంత ప్రజానీకమంతా కూడా మాకు గ్రావిటేషన్ మీద...

MR. DEPUTY SPEAKER : What is your Question Rajendar Garu? ఒపీనియన్ చెబితే ఎట్లా మీరు ? You ask your Supplementary.

శ్రీ ఇ. రాజేందర్ : సార్, గ్రావిటేషన్ మీద అవకాశాలున్నప్పటికీ కూడా వాటిని పక్కకు పెట్టి ఇవాళ ఇది చేస్తున్నారు. ఇవి కేవలం లెక్కలకు మాత్రమే పరిమితమౌతాయా? మంత్రిగారూ దీన్ని.. ఎందుకంటే మీరు కాంతాలపల్లి అంటున్నారు, టేల్‌పాండ్ అంటున్నారు. ఇప్పటికే చేపట్టిన అనేక ప్రాజెక్టులున్నాయి. చేవెళ్ల ప్రాజెక్టు చాలా పెద్దది కాబట్టి, వీటి కోసం ఎనిమిది వేల మెగావాట్లు అంటున్నారు కాబట్టి, వీటికే, ఈ వున్న బావులకే ఆరు వేల కోట్ల సబ్సిడీ ఇస్తే, మరి అప్పుడు లక్ష కోట్లకు సబ్సిడీ ఇచ్చే పరిస్థితి వస్తే, మేనేజ్ చేసే సత్తా ఈ ప్రభుత్వానికి వుందా?...

(మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు తాను సిగ్నేటరీ అయినందున మాట్లాడేందుకు అవకాశమివ్వాలని తమ స్థానం వద్ద నిలబడి గౌరవ ఉప సభాపతి గారిని అభ్యర్థించారు)

MR. DEPUTY SPEAKER : Let the Minister give his answer. I will give you. Next opportunity is yours. Yes, Minister Garu..

(అంతరాయం)

డా. పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, నాకు చాలా సంతోషమనిపిస్తుంది. మొదటి ప్రశ్న, ఆ మొదటి ప్రశ్నకు అనుబంధ ప్రశ్నలు ఇన్ని రావడం జలయజ్ఞంలో చేపట్టిన కార్యక్రమాల మీద, అవి బాగా నడవాలని, బాగా వుండాలనే కోరికతో ప్రభుత్వానికి సూచనలు చేసే విధంగా ప్రశ్నలు వేస్తున్నట్లుగా నేను భావిస్తున్నాను తప్ప, వేరే ఉద్దేశం లేదు. అయితే, గౌరవ సభ్యులు ఈ వివరాలు అడిగారు. వివరాల్లో 13,790 మెగావాట్లకు సంబంధించిన విద్యుత్ ఉత్పత్తి ఏ రకంగా చేస్తున్నారని. ఇక్కడ ఫైనాన్షియల్ టైఅప్ అయిన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, తరువాత ప్రతిపాదనలో వున్న కేంద్రాలు అన్నీ కలపి 13, 790 మెగావాట్లు.
ఉ 9.10

ఇందులో జూరాల 117 మెగావాట్స్, ఇది 2010న పూర్తయ్యే అవకాశం వుంది. దీనికి ఫైనాన్షియల్ క్లోజర్ కూడా అయింది. నాగార్జున సాగర్ టేల్ పాండ్ 50 మెగావాట్స్‌ది PFCSBHతో ఫైనాన్షియల్ టై అప్ అయింది. పోచంపాడు 9 మెగావాట్స్ కూడా ఉత్పత్తి వెంటనే చేసే విధంగా ఫైనాన్షియల్ క్లోజర్ అయి వున్నది. లోయర్ జూరాల 120 మెగావాట్స్ 2012లో పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ చేత ఫైనాన్షియల్ క్లోజర్ కాబడింది. పులిచింతల 60 మెగావాట్స్ పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్‌తో 2011-12లో ఫైనాన్షియల్ క్లోజర్ అయింది. పోల వరం ఇంకా ఫైనాన్షియల్ క్లోజర్ కాలేదు.

(అంతరాయం)

పూర్తిగా వివరాలు అడిగితే నేను చెబుతున్నాను.

MR. DEPUTY SPEAKER : It is O.K. Please conclude.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సందేహాలు అడిగేది వాళ్ల వంతు, జవాబులు వినకుండా మధ్యలో అడ్డుకుంటే నన్నేం చేయమంటారు?

MR. DEPUTY SPEAKER : మినిష్టరు గారూ, మీరు చెప్పండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఏదైనా పూర్తి వివరాలు వినకుండా మధ్యలో వుండాలంటే మీరు కేవలం ప్రశ్నలు సంధించి సమాధానాలు వినకుండా రాజకీయం చేయడానికి వస్తే మాత్రం నేనేమీ చెయ్యలేను.

MR. DEPUTY SPEAKER : Continue, continue, please continue.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ స్టేజ్-3, ఇది పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ క్లోజర్ అయింది. 2011లో 210 మెగావాట్స్ ఉత్పత్తి అయ్యే అవకాశాన్ని పరిశీలిస్తున్నాము. రాయలసీమ థర్మల్

పవర్ యూనిట్ 500 మెగావాట్స్, దీనికి కూడా పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్‌తో టై అప్ అయింది. కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ మొదటి దశ 500 మెగావాట్స్ ఫైనాన్షియల్ క్లోజర్ కాకుండా ఉత్పత్తి ప్రారంభించడానికి తయారుగా వుందనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్–2, 600 మెగా వాట్స్ ఫైనాన్షియల్ టై అప్ కూడా అయిపోయింది. విజయవాడ థర్మల్ స్టేషన్, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ఒక్కొక్కటి 500 మెగావాట్స్‌ది పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్‌తో టై అప్ అయింది. కృష్ణపట్నం 2 ఇంటూ 800 మెగావాట్స్‌ది పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్‌తో KFWతో ఫైనాన్షియల్ క్లోజర్ అయి వున్న వాస్తవాన్ని చెబుతున్నాను. సత్తుపల్లి ఓడరేవు, IGC ప్లాంట్, కడప న్యూక్లియర్ ఇది ప్రతిపాదనలోనే వుంది. కరీంనగర్ గ్యాస్ బేస్‌డ్ కూడా ప్రతిపాదనలోనే వుంది. తరువాత ప్రైవేటు ప్రాజెక్ట్స్ GVK Expansion 220, EBS కోనసీమ ఓకవెల్ 445, Gowthami CC 464. Non-conventional projects ఏవైతే వున్నాయో బయోనాసి దాదాపు 36 మెగావాట్స్‌ది మిని హైడల్ దాదాపు 160 మెగావాట్స్‌ది నేచురల్ బేస్‌తో వచ్చేది 25, మునిసిపల్ బేస్‌తో వచ్చేది 50, సింహాద్రి ఎక్స్‌పాన్షన్ 536, figure is not clear, subject to correction it is 336, వెల్లూరు జాయింట్ వెంచర్ ప్లాంట్ 75, ట్యుటికోరన్ జాయింట్ వెంచర్ ప్లాంట్ 250, నార్త్ చెన్నై థర్మల్ పవర్ స్టేషన్ 120. ఈ రకంగా 13,790 2014 నాటికి ప్రోగ్రాం అయి వున్న మాట వాస్తవం. ఇందులో ఫైనాన్షియల్ క్లోజర్ అయ్యి, ప్రాజెక్టులు పూర్తి దశలో వుండేవి, వివిధ దశలలో వుండేవి ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలి. కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ గురించి మిత్రులు ఉమామహేశ్వరరావు గాయ PRG అనే సంస్థ గురించి మాట్లాడుతూ ఎందుకంటే అది వచ్చింది కాబట్టి, ఇది బ్లాక్ లిస్ట్‌లు చేయవలసిన ఈ మూడు ప్లాంట్‌లు వాళ్లకు ఇవ్వడం వల్ల ఆలస్యం అవు తున్న విషయాన్ని చెబుతున్నారు. ఈ బ్లాక్ లిస్ట్‌లు .....

(అంతరాయం)

నన్ను పూర్తిగా చెప్పనివ్వండి. బ్లాక్ లిస్ట్ చేసే విషయం గురించి నా దగ్గర సమాచారం లేదు గానీ నా దగ్గర వున్న సమాచారం ఏమంటే కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్–1లో ఆ సంస్థ పూర్తి స్థాయిలో నిర్మాణం కొనసాగించి కేవలం నీటిసరఫరా కోసం ప్రారంభ దశలో వున్న వాస్తవాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఒకవేళ మీరు ఆపాదించిన కారణం కనుక అయితే తప్పనిసరిగా ప్రభుత్వపరంగా విద్యుత్ శాఖ ఏ రకమైన చర్యలు తీసు కుంటుందో మీకు తప్పనిసరిగా సభ ద్వారా గానీ, లేఖపూర్వకంగా గానీ తెలియజేస్తున్నాను. మిత్రులు వెంకటే శ్వర రావు గారు యూనిట్ కాస్ట్ గురించి అడిగారు. మొత్తం ఈ ఎత్తిపోతల పథకాల్లో భాగంగా 4,082 మిలి యన్ యూనిట్స్ అవసరమవుతాయని, వీటన్నింటికీ సంవత్సరానికి ఎలక్ట్రికల్ ఛార్జెస్ దాదాపు 21,484 మిలి యన్ యూనిట్‌లు, దానికి 4,082 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని, ఒక్కొక్క ఎకరాకు సుమారుగా రూ.3,829 లు సగటు పవర్ ఛార్జెస్ అవుతాయని, ఈ పవర్ రూ.2.36 పైసల చొప్పున ప్రభుత్వం దీనికి వెచ్చి స్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా మెయింటెనెన్స్ కాస్ట్ గురించి అడి గారు. దీని గురించి ఇద్దరు, ముగ్గురు సభ్యులు కూడా అడిగారు. ప్రత్యేకంగా ఈ మెయింటెనెన్స్ కాస్ట్ నిర్మాణ సంస్థలు ఒప్పందాలలో భాగంగా మొదటి రెండు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు వివిధ ఎత్తిపోత లలో భాగంగా ఏర్పరచిన ఒప్పందాల మేరకు మెయింటెనెన్స్ వుంటుంది. తరువాత ప్రభుత్వమే ఈ మెయింటె నెన్స్ కాస్ట్‌ను భరిస్తుందనే విషయాన్ని చాలా స్పష్టంగా గతంలో కూడా చెప్పాను. తరువాత మిత్రులు రేవంత్‌రెడ్డి గారు 2004లో 10,690, 2009లో కేవలం 12,000 ఎకరాలు, 2014 వరకు 13,000 మెగావాట్స్ పైచిలుకు ఎట్లా తీసుకువస్తారని అన్నారు. ఫైనాన్షియల్ క్లోజర్ అయిన పథకాలు, ఫైనాన్షియల్ క్లోజర్ చేవట్టే పథకాలు కూడా నేను పూర్తి వివరాలతో ఇచ్చాను. మీకు అనుమానమే అక్కరలేదు. ఎందుకంటే అసలే పద్దు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికే ఈ కార్యక్రమం రూపొందించిందనే విషయం పలుసార్లు

అనేక సందేహాలను వెలిబుచ్చిన మిత్రులకు మా పనితనమే, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమమే ఉదాహరణగా, నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఉదాహరణకు ఉచిత విద్యుత్ అసలే ఇవ్వలేమని చెప్పినటువంటి సందర్భాలు .....

(అంతరాయం)

అయ్యా, మీరు జలయజ్ఞం మొదలుపెట్టిన తరువాత ఏనాడైనా, ఎప్పుడైనా ఇది అవుతుందా, చేస్తారు కదా అనే మాట ఎప్పుడైనా మీ నోటి వెంట వచ్చిందా? మీ సందేహాలను నేను నివృత్తి చేస్తున్నాను. నాకు తెలుసు, ఈ రాజకీయ సందేహాలు వుంటాయని. ఈ సభ రాజకీయ వేదిక కాకూడదని నేను అంటాను. మేము మాత్రం ఖచ్చితంగా ఈ పథకాలను అమలుచేసి, రైతులకు నీరు అందించే విషయంలో ఈ ప్రభుత్వం, ఈ సభా నాయకుడు ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఏనాడు కూడా వెనుకకు పోయేది లేదని, ఈ కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగిస్తామని, ఫలప్రదం చేస్తామని, పట్టుదలతో పనిచేస్తామని చెబుతూనే పనిచేస్తున్నాము. ఇందులో మీకు అనుమానం అక్కరలేదు. ఇక రెండవ అంశం ఏమంటే మిత్రుడు రేవంత్ రెడ్డి గారికి కేటాయించిన డబ్బు గురించి ధర్మసందేహం వచ్చింది. ఫరవాలేదు, ఇది అర్థం చేసుకోడానికి ఒక అవసరమైన వేదికగా .....

(అంతరాయం)

శ్రీ యం. నర్సింహులు : జనగాంలో మొత్తం నీళ్లు వచ్చాయి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీకు ఓపిక వుంటే నేను అది కూడా చెబుతాను.

MR. DEPUTY SPEAKER : You are inviting unnecessary discussion on this again. Please cooperate. Let us go into the Question Hour. ఎందుకు మీరు ఇట్లా మాట్లాడతారు? రిప్లయ్ వినండి. స్టేట్‌మెంట్ వుందండీ. Let him complete. It is very lengthy answer. గౌరవ సభ్యులు చాలా మంది ప్రశ్నలు అడిగారు కాబట్టి its taking time.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ డబ్బు దీనిలో 1184.84 ఏమిటని అడిగారు. ఇది కోట్లా, లక్షలా? ఇది కోట్లు అయితే ఈ మొత్తంతోటే కరెంటు సరఫరా జరుగుతుందా అన్న సందేహాన్ని వ్యక్తపరచారు. ఇది కేవలం ఇరిగేషన్ శాఖ తనకు కావలసిన విద్యుత్ అవసరాల కోసం విద్యుత్ సంస్థకు సబ్ స్టేషన్‌ల రూపంలో within the supply area తీసుకోవలసిన టవర్ల నిర్మాణం గానీ లేకపోతే ట్రాన్స్‌ఫార్మర్లు గానీ, సబ్ స్టేషన్‌లు గానీ దీనికి .....

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Yes, this is unfair.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, మేము ప్రపంచములో ఎక్కడా లేని విధంగా 47 ప్రాజెక్టులు, 47 చర్చలు పెట్టాము. అందులో ఎక్కడా ఏమీ సాధించలేదు, ఇక్కడకు వచ్చి రాజకీయాలు చేస్తున్నారు. నేను సమాధానం చెప్పడానికి సిద్ధముగా వున్నాను, ఈ సమయం సరిపోకపోతే బయటకు రండి, తప్పనిసరిగా సందేహాలను నివృత్తి చేస్తాను.

ఈ 1118.84 కోట్ల రూపాయలు కేవలం సరఫరాకు కావలసిన సబ్ స్టేషన్‌లు, టవర్ల నిర్మాణం, ట్రాన్స్ ఫార్మర్ల కోసం డిపాజిట్ చేసిన డబ్బు కాబట్టి దీనితో మీరు అడిగిన సందేహాలు నివృత్తి చేసే విధంగా సమాధానం వుంది.

ఉ. 9.20

అదే విధంగా డెడికేటెడ్ పవర్ లైన్స్ గురించి సభ్యులు చాలా చక్కగా అడిగారు. రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ క్రింద తీసుకోబడిన ప్రాజెక్టులలో దాదాపు .....

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి నవ్వులు)

నవ్వండి, నవ్విన వాళ్లే నవ్వుల పాలవుతారు. ఎందుకంటే రైతుల గురించి గాని, రైతుల అవసరాల గురించి గాని, రాష్ట్రం గురించి గాని మాట్లాడలేని వాళ్లు, చర్యలు తీసుకోలేని వాళ్లు ఈ సభలో నవ్వుతుంటే అందుకే మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు నవ్వులపాలు చేశారనే సంగతి ఇప్పటికి కూడా గుర్తించకపోతే నేనేం చేస్తాను. అంటే ప్రాధాన్యత గల అంశాల మీద ప్రతిపక్ష సభ్యులకు ఎంత పట్టుదల ఉన్నదనేది ఒక్కసారి గుర్తించమని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను. మరొకసారి టెలివిజన్‌ల ద్వారా ప్రతిపక్ష సభ్యుల హావ భావాలను గమనించమని, తిరిగి మరొకసారి వారిని నవ్వులపాలు చేయమని రాష్ట్ర ప్రజలను నేను కోరుకుంటున్నాను.

ప్రతి పక్ష సభ్యులు ప్రశ్న అడిగారు. నేను సమాధానం చెబుతున్నాను. మీకు ధైర్యం, స్థోమత, ఓపిక ఉంటే వినండి.

ప్రతిపక్ష సభ్యుల ఇంకొక ధర్మ సందేహమేమిటంటే ఇవన్నీ పాపం 13 వేల మెగావాట్లు కదా మరి పాపం అవుతుందో కాదో, దీనికి ప్రణాళిక ఉన్నదో లేదో, దీని గురించి ఇద్దరు మంత్రులు ఎప్పుడైనా సమీక్షించారా అని అడిగారు. ముఖ్యమంత్రి గారు ప్రతి నెలా అన్ని రకాల కీలకాంశాల మీద సమీక్షలు జరుపుతున్న వాస్తవాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా నేను మంత్రిగా, విద్యుత్ శాఖ అధికారులతో విద్యుత్ సరఫరా విషయంలో, ఎత్తిపోతలకు సంబంధించిన అంశాలలో పలుమార్లు సమీక్షించి నిర్ణయాలు తీసుకొని అడ్డంకులను తొలగించే విధంగా చేస్తున్నామనే సంగతి కూడా తెలియజేస్తున్నాను.

అదే విధంగా, కాస్ట్ బెనిఫిట్ చేశారా లేదా అనే విషయం ఒకరిద్దరు సభ్యులు అడిగారు. ఏ ప్రాజెక్టులోనైనా అది మొదలుపెట్టక ముందే, అనుమతులు లభించక ముందే, ఫైనాన్షియల్ టై-అప్ కాకముందే cost benefit ratio is a must అనే విషయాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. Cost Benefit ratio లు ఎత్తిపోతల పథకంలో భాగంగానే కాకుండా మామూలుగా చేపట్టే అన్ని నీటి పారుదల ప్రాజెక్టులలో కూడా cost benefit ratio is one of the considerations for the Central Government, CWC, Financial Institutions to give sanctions అనే విషయాన్ని గుర్తుంచుకోమని కోరుతున్నాను.

అదే విధంగా ఎక్స్‌పెన్సెస్ విషయంలో మెయింటెనెన్స్‌కి సంబంధించి రైతుల నుంచి డబ్బును వసూలు చేస్తారా అనే మాట సభ్యులు రేవంత్ రెడ్డి గారు అడిగారు. ఎట్టి పరిస్థితులలోనూ ఉచిత కరెంట్ మాదిరిగానే

ఉచితంగా ఇస్తూ మెయింటెనెన్స్ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుందని గతంలో ముఖ్యమంత్రి గారు ఒకసారి స్పష్టం చేశారు కాబట్టి, ఈ విషయంలో రైతులలో ఎలాంటి అపోహలు, అనుమానాలు లేకుండా ఈ వేదిక ద్వారా మరొక్కసారి ప్రభుత్వ పరంగా తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ ఎక్స్‌పెన్సెస్ మరియు దాని వాడకం గురించి, కావలసిన కరెంటు గురించి సభ్యులు అడిగారు. ఇప్పుడు చెప్పిన దాంట్లో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ గురించి పవర్ కాంపోనెంట్ తీసుకోలేదు. ఇప్పటికే మేం అంచనా వేసిన విధంగా 21 వేల పైచిలుకు మిలియన్ యూనిట్ల కరెంటు ఎత్తిపోతలకు ఎట్లా అవసరమున్నదో, అదే విధంగా వెయ్యి మిలియన్ యూనిట్లు డ్రిప్ ఇరిగేషన్‌కి, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కి అవసరమవుతుందని అంచనా వేశాం.

డ్రిప్ ఇరిగేషన్ గురించి ఏ మాత్రం సందేహం ఉండాల్సిన పని లేదు. ఇది ప్రత్యేకంగా 12,500 కోట్ల రూపాయలతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నాం. దీనికి 2,500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే విషయాన్ని పరిగణలోనికి తీసుకుంటున్నాం. దాదాపు 10 వేల కోట్ల రూపాయల వరకు జైకా జపనీస్ బ్యాంకు నుంచి తీసుకునే రుణం కేవలం 1%, 1.3% వడ్డీకే వచ్చే అవకాశం ఉన్నది. దీనికి త్వరలో అనగా ఒక వారం రోజులలో ప్రతిపాదనలు తీసుకుంటాం, ఎందుకంటే దీని గురించి ప్రాథమిక చర్చలు జరిగాయి. జపనీస్ ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ బ్యాంకుకు వారం రోజులలో ప్రతిపాదనలు పంపిస్తున్నాం. ఈ పథకం కూడా నిర్విఘ్నంగా కొనసాగుతుందని తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా, మైనర్ ఇరిగేషన్, వాటర్ యూజర్స్ అసోషియేషన్స్ గురించి కూడా ప్రస్తావించారు. స్ప్రింక్లర్ ఇరిగేషన్ సిస్టమ్‌లో రైతులకు అవగాహనను పెంచేందుకు గాను వాటర్ యూజర్స్ అసోషియేషన్‌కు ఎన్నికలు కూడా జరుపబడతాయి. ఇది ప్రాంతాల వారీగా, ప్రాజెక్టుల వారీగా అవగాహన పెంచి భాగస్వాములను చేసి నీటిని ఆదా చేసుకోవడంతో పాటు ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా చేసే కార్యక్రమంలో రైతులను భాగస్వాములను చేస్తామనే మాట మీకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఉమా మహేశ్వర రావు గారు అడిగిన రెండు ప్రశ్నలలో ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పాను. రెండవ ప్రశ్న వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగారు. వేదాద్రి లిఫ్ట్ ఇరిగేషన్ గురించి గత వారంలోనే వారు పంపించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాను. అయినప్పటికీ ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌కు కరెంటు ఇవ్వడం లేదనే వాదన చేస్తున్నారు. ఇది కోర్టు కేసుల ద్వారా ఆలస్యమైన సంగతి ప్రక్కన పెట్టి ఈ విధంగా అనడం వాస్తవం కాదని తెలియజేస్తున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యులు జయప్రకాష్ నారాయణ్ గారు State future depends on this అంటున్నారు. రోజుకు ఇంత అవుతుందంటున్నారు. రైతుకు ప్రయోజనం లేకుండా వాస్తవాలకు అతీతంగా మాట్లాడుతున్నారంటున్నారు. దయచేసి ఇది రైతులకు ఉపయోగపడే విధంగా, రైతులకు ఉరి తాళ్లు పడకుండా ఉండే విధంగా, రైతులు ధైర్యంగా వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడటానికి, ఎగువ ప్రాంతాలకు, మెట్ట ప్రాంతాలకు, వర్షపాతం తక్కువ ఉన్న ప్రాంతానికి, ఇంత కాలం నుంచి నీటిని చూడలేని దయనీయ స్థితిలో ఉన్న కరవు ప్రాంతాల రైతాంగాన్ని ఆదుకోవడానికి, దేశ జనాభాలో సుమారు 65% దీని మీద ఆధారపడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు ఈ జీవిత కాలంలో అందజేయడం కష్టసాధ్యం కాబట్టి ప్రస్తుతమున్న నీటి

వనరులను సద్వినియోగం చేయడానికి ఎత్తిపోతల ద్వారా ఈ కార్యక్రమం చేపడుతున్నామనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI MANDAVA VENKATESHWARA RAO:- Sir, he is misleading the House. ఇది అన్యాయం.

శ్రీ పయ్యావుల కేశవ్(ఉరవకొండ)ః - అధ్యక్షా, మినిస్టర్ గారిని వాస్తవాలను తెలియజేయమనండి. This is the most important question and the answer is very important.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుః - అధ్యక్షా, మంత్రిగారు 13 వేల మెగావాట్ల గురించి గాలి కబుర్లు చెబితే మేం మాట్లాడకుండా కూర్చోవాలా ?

శ్రీ మండవ వెంకటేశ్వరరావుః - అధ్యక్షా, మమ్మల్ని సభ నుంచి సస్పెండ్ చేయండి.

MR.DEPUTY SPEAKER:- See, we have already spent almost 40 minutes on this question. We have discussed in detail. The Minister also has taken long time in replying. That is not fair. Please sit down. Now Question No. 182.

తెలుగు గంగ ప్రాజెక్టును పూర్తిచేయుట

ప్రశ్న నెం. 182 (552)

Sri D.L.Ravindra Reddy(Maidukur), Sri R.Damodar Reddy (Suryapet) - Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state :

a. Whether it is a fact that Telugu Ganga Project under Jalayagnam is yet to be completed; ;and
b. If so, the steps taken by the Government to complete the said project?

MINISTER FOR MAJOR IRRIGATION AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH) :

a. Yes Sir. But it is nearing completion.
b. Land acquisition, Forest clearance, National Highway, Railway crossings and all other issues are being resolved effectively to complete the balance works by next year.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డిః - అధ్యక్షా, 1983 సంవత్సరంలో అప్పటి తెలుగుగంగ ప్రాజెక్టుకు కీర్తిశేషులు ఎన్.టి.రామారావు గారు, ఎం.జి. రాంచంద్రన్ గారు పునాది రాయి వేశారు. అప్పటి నుంచి 2004 వరకు అంటే 21 సంవత్సరాలు ప్రభుత్వాలు పట్టించుకోకుండా ఉంటే రాజశేఖర్ రెడ్డి గారు దూరదృష్టితో జలయజ్ఞం ద్వారా తెలుగు గంగ ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించారు. తెలుగు గంగ ప్రాజెక్టు ఒక మిథ్య అందులో నుంచి నీళ్లు రావనుకున్నటువంటి తరుణంలో రాజశేఖర్ రెడ్డి గారు జలయజ్ఞం ద్వారా నీళ్లు ఇచ్చారు. అయితే చిన్న చిన్న కారణాల వల్ల పూర్తి కాలేదు. కడప జిల్లాలో లక్షా డెబ్భై అయిదు వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలి. అందులో లక్షా యాభై వేల ఎకరాలు బ్రహ్మం సాగర్ క్రిందనే ఉన్నది. అయితే ఇందులో 38, 39 బ్లాకులకు సంబంధించి టెండర్లు పిలిచారు కాని .....

(టి.డి.పి సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ఃఃః

MR.DEPUTY SPEAKER: I really think, we need to sit down and discuss how to run this House. This is not the way to behave in the House. What is this?

SRI PAYYAVULA KESHAV: He has not agreed. Let him say.

MR.DEPUTY SPEAKER: కూర్చోండి మీరు, ఏమిటిది? You can't force him like that. I have already advised him. Mr. Keshav that is not the way you speak to the Chair. మీరు కూర్చోండి. I have already advised the Minister to call for the Hon'ble Members and have a discussion with them. He will do that.

SRI PAYYAVULA KESHAV: He is not willing to do that Sir.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మిస్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి గారు,

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి: సార్, అసలు జలయజ్ఞాన్ని గురించి మాట్లాడే హక్కు తెలుగుదేశం పార్టీ సభ్యులకు లేదు.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER:Minister garu, please call for a meeting.

SRI PONNALA LAXMAIAH: Yes, Sir.

డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి: జలయజ్ఞం గురించి పనులు మొదలుపెట్టినప్పుడు, వాళ్లు నీళ్లు లేవన్నారు, నిధులు లేవన్నారు కానీ ఈరోజున నీళ్లు ఉన్నాయి, నిధులు వున్నాయని చెప్పి, గౌరవ ముఖ్యమంత్రిగారు వాటిని ప్రూవ్ చేసి, ఇరవై సంవత్సరాల క్రితం పనులను మొదలుపెట్టబడిన తెలుగుగంగ ప్రాజెక్టుకు నీళ్లు ఇచ్చారు. అది గుర్తుపెట్టుకోకుండా ఎందుకు జలయజ్ఞాన్ని గురించి మాట్లాడుతారండి మీరు?

(అంతరాయం)

దయచేసి, అలా మాట్లాడొద్దు. అధ్యక్షా, తెలుగుగంగ ప్రాజెక్టు దాదాపు పూర్తయ్యే దశకు చేరుకుంది. అయితే ఇందులో ఒకటి, రెండు, చిన్న ఇష్యూస్ వున్నాయి. ఒకటవది ఏమిటంటే, 38, 39 బ్లాకులు అనేవి వున్నాయి.ఆ బ్లాకులను గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని, అది ఎక్కడో తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్న కాలంలో గుర్తించబడలేదని గుర్తించి, ఆయకట్టు పది వేల ఎకరాలను ఐడెంటిఫై చేసి, వాటి పనులకు గాను టెండర్లను పిలవమన్నారు. వాటికి టెండర్లు పిలిచారు, తరువాత ఆ విషయం ఏమైంది తెలియడం లేదు. దయచేసి, ఆ 38, 39 బ్లాకులకు సంబంధించి పనులు ఏ మేరకు జరుగుతున్నాయో, ప్రస్తుతం ఏ దశలో వున్నాయో తెలియజేయవలసిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. రెండవది, ఏప్రిల్ మాసం 18వ తేది, 2008న గౌరవ ముఖ్యమంత్రిగారు బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు కుడి,ఎడమ కాలవలకు సంబంధించిన పనులకుగానూ లైనింగ్ చేయాలని రూ.220.00 కోట్లతో ఖర్చుతో ఫౌండేషన్ వేశారు. ఆ పనులకు నిధులు వున్నాయి. కానీ, ఆ పనులను నేటివరకు ప్రారంభించలేదు. దయచేసి రెండు పనులకు సంబంధించి గౌరవ మంత్రి గారు సమాధానం చెప్పాలని మీద్వారా వారిని కోరుతూ, ప్రతిపక్షానికి ఒక టి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజున జలయజ్ఞం వల్ల రాష్ట్రంలో ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. దయచేసి, దాన్ని గుర్తించి, జలయజ్ఞాన్ని రాజకీయం చేయవద్దని నేను కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారు,

శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): సార్, తెలుగుగంగ ప్రాజెక్టు క్రింద కర్నూలు జిల్లాలో దాదాపుగా 1,14,500 ఎకరాల ఆయకట్టు భూమి సాగులో వుంది. తెలుగుగంగ పథకం గురించి ఒకసారి ఆలోచిస్తే, ఇది 1983వ సంవత్సరంలో రూ.630.00 కోట్ల ఎస్టిమేషన్స్‌తో తయారుఅయిన పథకం. అది ఈరోజున దాదాపుగా రూ. 5,200.00 కోట్ల అంచనా వ్యయానికి పెరిగింది. ఆ పథకాన్ని మొదలుపెట్టి దాదాపు ఇరవై ఆరు సంవత్సరాలు దాటినప్పటికి, నేటివరకు ఆ పథకాన్ని పూర్తిచేసుకోలేనటువంటి పరిస్థితుల్లో మనం వున్నామంటే, దానివల్ల ప్రజాధనం ఎంత వృదా అవుతుందనే విషయాన్ని ఒకసారి మనం ఆలోచన చేసుకోవాల్సినటువంటి అవసరం వుంది. ఇదేదో ఒక ఫలానా ప్రభుత్వం యొక్క తప్పిదం అని చెప్పడం లేదు. గత ప్రభుత్వం కానివ్వండి, ఈ ప్రభుత్వం కానివ్వండి, తెలుగు గంగ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాల్సినటువంటి ఆవశ్యకత, అవసరం వుంది. ప్రాజెక్టు పూర్తికానందువల్ల చాలా ప్రజాధనం వృదా అవుతుంది. అందులో భాగంగానే, ముఖ్యంగా మా నియోజకవర్గమైన కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించిన 17వ బ్లాక్ నుంచి 37వ బ్లాక్ వరకు ఇంకా పనులు పూర్తికాలేదు. చిన్న చిన్న ల్యాండ్ అక్విజిషన్ లాంటి పనులు పెండింగ్‌లో వుండి, దాదాపుగా కొన్ని బ్లాక్‌లకైతే 2004వ సంవత్సరంలో టెండర్లను ప్రభుత్వం పిలిచింది. పద్దెనిమిది నెలల కాలవ్యవధిలో వాటిని పూర్తిచేయాలనే నిధంగా టెండర్లు పిలిచినప్పటికి, నేటి వరకు అంటే 2009వ సంవత్సరం వచ్చినప్పటికి ఇంకా పనులు పూర్తికాలేదు. అదే విధంగా చాలా కాలువలకు ఫీల్డ్ ఛానల్స్ కూడా లేవు. ఫీల్డ్ ఛానల్స్‌ను రైతులే స్వంత ఖర్చులతో చేసుకోవాలని ప్రభుత్వం చెప్పిందని ప్రభుత్వాధికారులు చెబుతున్నారు. ఫీల్డ్ ఛానల్స్‌ను రైతులే స్వంత ఖర్చులతో చేసుకునేటటువంటి పరిస్థితుల్లో వాళ్లు లేరు. వాటర్ యూజర్స్ అసోసియేషన్, తరువాత ఫీల్డ్ ఛానల్స్‌ను రైతులతోటే చేయిస్తామని చెబుతున్నారు. ప్రభుత్వం ఈరోజున జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చాలా పనులను రాష్ట్రంలో చేపడుతోంది. ఈ ఫీల్డ్ ఛానల్స్‌ను కూడా ఆ పథకం క్రింద వుంచి, పెండింగ్‌లో వున్న కాలువలన్నింటినీ కూడా రైతులు గాకుండా ప్రభుత్వమే వాటిని పూర్తిచేసేవిధంగా, గౌరవ మంత్రిగారికి మీద్వారా సూచనచేయాలని చెబుతూ నేను మిమ్మల్ని కోరుతున్నాను. అదే విధంగా ఈరోజున ప్రభుత్వం చేపట్టిన జలయజ్ఞానికి రాష్ట్ర బడ్జెట్‌లో ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించారు, దానికి ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. కానీ, ఈ నిధుల కేటాయింపులో ఏదైతే కొంత డబ్బులు ఖర్చుచేస్తే త్వరగా ప్రాజెక్టులు పూర్తవుతాయో, వాటిని ప్రియారిటీలోకి తీసుకుని, అందులో భాగంగానే, తెలుగుగంగ ప్రాజెక్టులాంటి పథకాన్ని పరిగణనలోకి తీసుకుని త్వరగా వెంటనే పూర్తిచేయాలని చెబుతూ, మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు, డా. డి.ఎల్.రవీంద్రారెడ్డి గారు మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రిగారు 18.04.2008వ తేదీన బ్రహ్మం ప్రాజెక్టుకు ఫౌండేషన్ వేసిన కుడి, ఎడమ కాలవలకు సంబంధించిన లైనింగ్ పనులగురించి అడిగారు. ఈ లైనింగ్ పనులకు రిపైజ్డ్ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్‌ను లేటెస్ట్ యస్.యస్.ఆర్.తో ప్రభుత్వం ఇచ్చింది. తదుపరి ఒక వారం రోజుల లోపల టెండర్లను పిలిచే కార్యక్రమం మొదలవుతుంది. అదే విధంగా వారు, తెలుగుగంగప్రాజెక్టు యొక్క 38, 39 బ్లాకులకు సంబంధించి దాదాపు పది వేల ఎకరాల ఆయకట్టును క్రొత్తగా ఐడెంటిఫై చేసిన విషయాన్ని గురించి కూడా ప్రస్తావించారు.

ఇందులో 6,600 ఎకరాల ఆయకట్టుకు తప్పనిసరిగా టెండర్లు పిలిచే కార్యక్రమం జరుగుతుంది. దీనికి కూడా త్వరలోనే టెండర్లను పిలిచి పనులను ప్రారంభించడం జరుగుతుందనే విషయాన్ని వారికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా గౌరవ సభ్యురాలైన, శ్రీమతి భూమా శోభానాగిరెడ్డి గారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా దాదాపుగా 1,14,500 ఎకరాల ఆయకట్టు భూమికి నీళ్లు వచ్చే అంశాన్ని ప్రస్తావించడమే గాకుండా, ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి దాదాపు 26 సంవత్సరాల కాలం పట్టిందని, ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.630.00 కోట్ల నుండి రూ. 5,000 కోట్ల పైచిలుకు అంచనా వ్యయానికి పెరిగిందని, దాని వల్ల ప్రజాధనం దుర్వినియోగం జరుగుతుందనే విషయాల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అందుకే త్వరితగతిన ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తిచేయాలనేటటువంటి లక్ష్యంతో, ఉద్దేశంతో, అదేవిధంగా పెండింగ్ ప్రాజెక్టులతో పాటుగా క్రొత్తగా చేపట్టడానికి తలపెట్టిన ప్రాజెక్టులను సైతం పూర్తిచేయడానికి క్రొత్త విధానాలను అవలంభించి, వాటిని త్వరితగతిన పూర్తిచేసేదానిలో కొన్ని అడ్డంకులు, అవాంతరాలు, చట్టపరమైన, న్యాయపరమైన మరియు రాజకీయపరమైన అడ్డంకులను ప్రభుత్వం తొలగించుకుంటూ ముందుకు సాగుతోంది. ఈ సందర్భంలో తెలుగుగంగకు సంబంధించి దాదాపు తొంభై శాతం పనులు పూర్తి అయినాయి. మిగితా పనులను కూడా ఈ సంవత్సరంలో పూర్తిచేసి, ఆ పథకంద్వారా పూర్తిస్థాయిలో ఆయకట్టు భూమికి నీళ్లు ఇచ్చే అవకాశాలను మేము పరిశీలిస్తున్నాం. అదే విధంగా కర్నూలు జిల్లా, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించిన 17వ బ్లాక్ నుండి 37వ బ్లాక్ వరకు గల ఫీల్డ్ ఛానల్స్ పనుల విషయాన్ని జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద చేర్చినట్లైతే పనులు త్వరితగతిన పూర్తపుతాయనే విషయాన్ని కూడా గౌరవ సభ్యురాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఆ అంశాన్ని, ఆ వివాదాన్ని తప్పనిసరిగా అధికారులతో చర్చించి, చర్యలు తీసుకుంటాం. అదే విధంగా, గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ, జలయజ్ఞానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులను కేటాయించినందుకు అభినంధనలు తెలుపుతూనే, త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులకు నిధులను ఎక్కువగా కేటాయించి త్వరగా వాటిని పూర్తిచేయాలనేటటువంటి సలహాను, ఇచ్చారు. ప్రభుత్వం ఆ లక్ష్యంతోటే, ఆ దృష్టితోటే నిధులను కేటాయించింది. ఒకవేళ ఏదైనా ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయడానికి కేటాయించిన నిధులు సరిపోవని, నిధలు సరిపోకపోతే, ప్రభుత్వం ఆ విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించి, తప్పనిసరిగా రీ అప్రాప్రియేట్ చేసి, పనులు అంటే డబ్బు కొరతలేకుండా పనులు నిలుపుదల చేయకుండా, పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని నేను మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Question Nos. 628 (183) and 663 (184) have been postponed at the request of the Members. Now, we will go to Question No. 185, Minister for Rural Water Supply.

ఉలవపాడు సి.సి.డబ్ల్యు.యస్.పథకం

ప్రశ్న నెం. 185 (600)

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి(కందుకూరు)– గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఉలవపాడు సి.పి.డబ్ల్యు.ఎస్. పథకం, రెండు సంవత్సరాల క్రితమే మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ప్రస్తుత దశ, అంచనా వ్యయం ఎంత;

ఇ) ఎప్పటిలోగా దానిని పూర్తి చేయడమవుతుంది; పూర్తిచేయడానికి అవసరమయిన వెరశి మొత్తం ఎంత;

ఈ) ఈ పథకం క్రింద లబ్ధిపొందబోయే గ్రామాలు ఎన్ని?

గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూప్):

అ) అవునండి.

ఆ) 24.12.2008 తేదీ నాడు పనిని అప్పగించడమయింది. పని అమలు జరుగుతున్నది. మంజూరైన వ్యయం రూ. 100.00 కోట్లు.

ఇ) 31.12.2009 తేదీ నాటికి పని పూర్తి చేయడమవుతుంది. పని పూర్తి చేయడానికి రూ.12.50 కోట్లు అవసరమవుతుంది.

ఈ) ఈ పథకం ప్రకారం 42 జనావాసాలు లబ్ధిపొందుతాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మహీధర్ రెడ్డి గారు,

ఉ.9.40

శ్రీ ఎం .మహీధర్ రెడ్డి: అధ్యక్షా, ఈ అంచనాలు తయారు చేసేటప్పుడు దీనికి సంబంధించిన ట్రాన్సుకో వాళ్ల దగ్గర ఈ పవర్ అంచనాలు మీరు తీసుకుని, దీంట్లో ఈ అంచనా వ్యయంలో కల్పినారా? లేదా? సోర్సు ఫైనలైజ్ చేసేటప్పుడు మీరు వాటర్ ఈల్డు ఎంత వుందని చెప్పి మీ యొక్క రిపోర్టులో వుంది? ఈ స్కీమ్ ద్వారా పర్‌హెడ్ రోజుకి ఎన్ని లీటర్లు నీటిని అందించగలరు? ఏ సంవత్సరం వరకు జనాభా దృష్టిలో పెట్టుకొని ఈ పథకాన్ని తయారు చేయడం జరిగింది. మీరు 20,25 సంవత్సరాల వరకు ఈ స్కీమ్ ఉండేటట్లు అంచనాలు తయారు చేశారా? తయారు చేస్తే ఆ రోజుకి ఎన్ని లీటర్సు నీరు పర్‌హెడ్ ఇవ్వగల్గుతారు ఈ విషయాలు మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పి.విశ్వరూపు: అధ్యక్షా, కందుకూరు నియోజకవర్గంలో నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న గ్రామాలు ఉలవపాడు మండలంలో కాని మున్నేరు నది నుంచి వాటర్ సోర్సు తీసుకొని సి.ఎ .డబ్ల్యు ఎస్. స్కీమ్ 10 కోట్ల రూపాయల అంచనతో ఎఆర్‌డబ్ల్యుఎస్ క్రింద 18-7-2008 మంజూరు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ఉలవపాడు మండలంలో 33 గ్రామాలు, కందుకూరు మండలంలో 18 గ్రామాలకు నీటి సౌకర్యం కల్గించే విధంగా డిజైన్ చేయబడింది. 48,924 మందికి సరిపడే విధంగా ఈ ప్రాజెక్టుని డిజైన్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు 24-12-2008 నాడు టెండర్ల ద్వారా చేపట్టడమైనది. మున్నేరు నదిలో రెండు పూట బావుల ద్వారా నీటిని శుద్ధి చేసి ఈ గ్రామాలకు నీరు ఇవ్వబడుతుంది. 70 కిలోమీటర్లు పైపులైన్ వేయవలసి వుండగా 42 కిలోమీటర్లు పైపు లైను ఆల్‌రెడి పూర్తి అయినది. 26 ఓవర్‌హెడ్ ట్యాంక్సుకు కాను 9 ట్యాంకుల పని పూర్తి అయినది మిగిలిన ట్యాంకుల పని జరుగుతోంది. ఈ పనులు మొత్తం 31-12-2009 నాటికి పూర్తి అవుతుంది. ప్రస్తుతం మంజూరు అయిన నిధులు 10 కోట్ల రూపాయలు 42 జనావాసాలకు మాత్రమే త్రాగు

నీటి సౌకర్యం కల్పించబడుతుంది. ఉలపపాడు మండలంలో 33గ్రామాలకు, కందుకూరు మండలంలో 9 గ్రామాలకు, ఈ మండలంలో మిగిలిన 9 గ్రామాలకు 20.45 కిలో మీటర్ల పైపు లైను ఓవర్‌హెడ్ ట్యాంకులు కావాలి. ఈ పనులు చేపట్టడానికి ఇంకా 2.5 కోట్ల రూపాయాలు కావలసి వుంది. ఈ 10 కోట్ల రూపాయలు పనులు పూర్తి అయిన వెంటనే మిగిలిన 2.5 కోట్ల రూపాయలు కూడా శాంక్షన్ చేసి తప్పనిసరిగా చేపడతాము. తప్పనిసరిగా అన్ని అనుమతులు తీసుకోవడం జరిగింది.దానికి ఏ విధమైన ఇబ్బందులు లేవని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

పొన్నాడ సమీపాన వంశధార నదిపై వంతెన

ప్రశ్న నెం.186 (636)

సర్వశ్రీ ధర్మాన కృష్ణదాస్(నర్సన్నపేట), జె.జగన్నాయకులు(పలాస), ఎం .నీలకంఠం(ఎచ్చర్ల) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) శ్రీకాకుళం జిల్లా పొన్నాడ వద్ద వంశధార నదిపై వంతెనను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా;

ఆ) అయితే,దానిని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి):

అ) అవునండీ.

ఆ) సవరించిన పరిపాలక మంజూరు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. సవరించిన పరిపాలక మంజూరు పొందిన తరువాత రెండు సంవత్సరాలలోగా ఈ వంతెనను పూర్తి చేయడమవుతుంది.

శ్రీ ఎం.నీలకంఠం : అధ్యక్షా, మొదటి దఫా మాట్లాడడానికి అవకాశం కల్గించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా నేను గెలవడానికి ముఖ్యమంత్రిగారు పెద్దలు రాజశేఖరరెడ్డిగారి దయతో ఇక్కడకు రావడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఈ పొన్నాడ బ్రిడ్జి మా శ్రీకాకుళం జిల్లా హెడ్ క్వార్టర్సుకి చాలా దగ్గరగా వున్న బ్రిడ్జి. ఈ బ్రిడ్జి నిర్మించడంవల్ల సముద్ర తీర ప్రాంతాలలో వున్న ఫిషర్‌మెన్ వాళ్లు అందరికి కూడా వారి రవాణా సౌకర్యం, వారి పిల్లలు చదువుకోడానికి, వారి ఆరోగ్య రీత్యా చాలా దగ్గరైన బ్రిడ్జి. ఇది నా నియోజకవర్గంలో వుంది. అందుచేత వాళ్లు మంచి అభివృది చెందడానికి అవకాశం వుంది. వాళ్ల గురించి మీ ద్వారా అడుగుతున్నాను. ఎప్పటిలోగా అవుతుంది? దీనికి ఏమైనా ప్రతిపాదనలు వున్నాయా? లేవా? శాంక్షన్ అయినదా లేదా అన్నది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి: అధ్యక్షా, ఈ బ్రిడ్జి వంశధార నది పైన కాదు. శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చర్ల మండలంలో పొన్నాడ గ్రామం వద్ద నాగావళి నదిపైన ప్రతిపాదించబడింది. ప్రభుత్వం మొదటగా

రాజిన్‌పల్లెబాట పథకంలో ఫుట్ బ్రిడ్జి నిర్మాణం కోసం 6 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి31-1-2008 నాడు పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేసింది. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞాపన మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు ఈ ఫుట్ బ్రిడ్జి నిర్మాణం పనులు సమీక్షిస్తూ దీని స్థానంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, అప్రోచ్ రోడ్డు శ్రీకాకుళంవైపు మరియు శ్రీపొట్టిశ్రీరాములు జంక్షన్, ఇంటర్ స్టేట్ హైవే కళింగపట్టణం, శ్రీకాకుళం, పార్వతీపురం, 27వ కిలోమీటరు వరకు పొడించవలసిందిగా ఆదేశించారు. దీనికి అనుగుణంగా నాగవళీ నదీపై హైలెవెల్ బ్రిడ్జిని పొన్నాడ, శ్రీకాకుళం రోడ్డులో 2 కిలోమీటర్ల నుండి ఎచ్చర్ల, పొన్నాడ, ఆర్ అండ్ బి రోడ్డును శ్రీకాకుళం పరిధిలోని కళింగ పట్టణం , శ్రీకాకుళం, పార్వతిపురం రోడ్డును కలుపుతూ నిర్మించడానికి ఇంజనీర్ ఇన్ చీఫ్ నుండి 27 కోట్ల రూపాయలు రివైజ్డు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కోసం పంపించిన ప్రతిపాదనలు 11.8.2009 తేదీన ప్రభుత్వానికి అందింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు ప్రతిపాదించిన నిర్మాణంను ముఖ్యమంత్రిగారి, వారి లేఖను 16.7.2009 తేదీన రహదారులు, భవనాల శాఖకు పంపి తగు చర్య తీసుకోవలసిందిగా కోరినారు. ఆ లేఖపై చర్య తీసుకోవలసిన విషయం సమీక్షిస్తాము.

ఇంటర్మీడియట్, సెకండరీ విద్యా శాఖల విలీనం

ప్రశ్న నెం .112 (187)

సర్వశ్రీ బండారు సత్యానందరావు(కొత్తపేట), కాటసాని రామిరెడ్డి(బనగానపల్లె), ఈటల రాజేందర్(హుజూరాబాద్), జి. అరవిందరెడ్డి(మంచిర్యాల), తానీరు హరీష్‌రావు(సిద్దిపేట), కె. ఈశ్వర్(ధర్మపురి), ఇ.రవీందర్‌రెడ్డి(ఎల్లారెడ్డి), కె .తారక రామారావు(సిరిసిల్ల), ఎన్.ఓదేలు(చెన్నూరు), కె. విద్యాసాగర్‌రావు(కోరట్ల), ఎన్.శేషారెడ్డి(అనపర్తి), జె.రంగారెడ్డి(మిర్యాలగూడ), గాలి ముద్దు కృష్ణమ నాయుడు(నగరి) – గౌరవనీయులైన సెకండరీ,విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఇంటర్మీడియట్, సెకండరీ విద్యా శాఖలను విలీనం చేయడానికి ప్రభుత్వం ఒక విధాన నిర్ణయాన్ని తీసుకున్న విషయం వస్తవమేనా;

ఆ) పాఠశాలలో మధ్యలో మానివేసేవారి సంఖ్యను తగ్గించడానికి ఈ విధానాన్ని ఉద్దేశించడమయిందనే విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ డి.ఎం .వరప్రసాదరావు):

అ) అవునండీ.

ఆ,ఇ) పాఠశాల విద్యాశాఖను ప్రాథమిక విద్య, సెకండరీ విద్యా శాఖలుగా రెండుగా విభజించాలని నిర్ణయించడమయింది. ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక విద్యా శాఖ క్రిందకు, ప్రస్తుతం 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు, ఆ తరువాత 12వ తరగతి వరకు సెకండరీ విద్యా శాఖ క్రిందకు వర్తిస్తాయి ప్రస్తుతం ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలో వున్నట్టి ఇంటర్మీడియట్ విద్య సెకండరీ విద్యా శాఖ క్రిందకు వస్తుంది.

శ్రీ బి.సత్యానందరావు: అధ్యక్షా, ఇంటర్‌మీడియట్‌లో సెకండరీ విద్యా శాఖను విలీనం చేసినందువల్ల అధ్యాపకుల సంఘాలు, విద్యార్థి సంఘాలు , కాలేజి లెక్చరర్స్, అధ్యాపకేతర సంఘాలు అందోళన చేస్తున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే వారికి అవగాహన కల్పించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? ఏ విధంగా ఈ విధానం మెరుగైన విధ్యను అందించి మంచి ఫలితాలు సాధిస్తుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 10వ తరగతి వరకు కంపల్సరీ ఎడ్యుకేషన్ చేయాలని చట్టం తెచ్చింది. దీనిని బట్టి ఇంటర్‌మీడియట్ వరకు కూడా కంపల్సరీ ఎడ్యుకేషన్ చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది? ఈ శాఖలు విలీనం చేయడం ద్వారా ఉద్యోగుల సర్వీస్ నిబంధనలు పదోన్నతులు విషయంలో కూడా ప్రభుత్వ విధానాలు ఏమిటనేది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ఈ యొక్క విలీనం అనేటటువంటిది ఎందు కోసం జరిగింది? దీనివల్ల జరిగేటటువంటి లాభాలు ఏమిటి? దీనివల్ల వచ్చే ఇబ్బందులను ప్రభుత్వం ఆలోచించిందా అని చెప్పి నేను అడుగుతున్నాను.6వ తరగతి నుంచి సెకండరీ విద్యగా విభజించడంవల్ల డ్రాపౌట్సు సంఖ్య విపరీతంగా పెరిగే అవకాశం వుంది. ఇప్పటికే మనం చూస్తూవుంటే ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యకు 6వ తరగతికి వెళ్లే దగ్గర కూడా రాష్ట్రంలో అత్యధికంగా డ్రాపౌట్సు వున్నాయి. ఇప్పుడు ప్రాథమిక విద్యను సెకండరీ విద్యను రెండింటిని డివైడ్ చేయడం వల్ల మరింత డ్రాపౌట్సు పెరిగే అవకాశం వుందా? లేదా? మరి దానిని ఏవిధంగా అరికడతారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. మన రాష్ట్రంలో ఇంటర్‌మీడియట్ వ్యవస్థ ఉండడం ద్వారా ఈ రోజు ఐఐటి, త్రిబుల్ ఇ, జెఇఇడబ్ల్యుఇ, ఎయిమ్స్, లలో అత్యధిక ర్యాంక్సు వస్తున్నాయి. దేశ వ్యాప్తంగా జరిగేటటువంటి కామన్ ఎంట్రన్సు టెస్టులో మన ఇంటర్‌మీడియట్ వ్యవస్థలో చదువుకున్న పిల్లలు చాల ఎక్కువ ర్యాంక్సు తెచ్చుకుంటున్నారు. మనం ఒక విషయం గమనించాలి ఇంగ్లీష్ మీడియంలో సెంట్రల్ సిలబస్ చదివే పిల్లలు ఈ మధ్య కాలంలో 10వ తరగతి తరువాత ఇంటర్‌మీడియట్ స్టేట్ సిలబస్‌కు వస్తున్నారు. మీరు వారు స్టేట్ సిలబస్‌కు వస్తావుంటే గవర్నమెంటు స్కూల్సులో చదివే పిల్లలు అందరిని సిబిఎస్‌సి వైపుకు తీసుకుపోవడం ద్వారా మన రాష్ట్రానికి నష్టం జరిగే అవకాశం వుందా లేదా అని అడుగుతున్నాను. 11th, 12th standardకు పోయినప్పుడు శారీరకంగా,మానసికంగా ఆ పిల్లలకు కొంత ఎదుగుదల కొన్ని మార్పులు ఆ వయస్సులో వస్తూవుంటాయి. ఆ వయస్సులో వచ్చేటటువంటి మార్పులు వున్న పిల్లల్ని, ఈ ప్రైమరీ స్కూలు పిల్లల్ని సెకండరీలో కల్పడంవల్ల ఉత్పన్నం అయ్యే పరిస్థితులను ప్రభుత్వం ఆలోచించిందా? ఆ రకమైన పరిస్థితుల్లో వయస్సులో వచ్చే తేడాలు ఈ చిన్న పిల్లలకు, వాళ్ల మనసత్వానికి కుదరక ఎన్నో రకాల సమస్యలు వస్తాయి, దాని మీద ప్రభుత్వం ఏదైనా ఆలోచించిందా అని చెప్పి అడుగుతున్నాను.

ఉ. 9.50

ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని నేను కోరేది ఈ విద్యా శాఖను ఈ విధంగా డివైడ్ చేయడం వల్ల మనకు నష్టం జరుగుతుంది. నేను మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను, ఇప్పటికే మన విద్యావ్యవస్థ విభిన్న యాజమాన్యాలుగా విడిపోయింది. ఇటు గవర్నమెంట్ స్కూల్స్, ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్, పంచాయితీ రాజ్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ అని అంటున్నాము. ఇట్లా నాలుగు, అయిదు విభాగాలుగా విద్యాశాఖ విడిపోయింది. దీన్ని అంతా కూడా ఒకే గొడుగు క్రిందకు తీసుకొనివచ్చి గతంలో కొఠారీ కమిషన్ సూచించిన దాని ప్రకారం ప్రజాస్వామ్యంలో పేదలు, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ సమాన విద్యావకాశాలు కల్పించడానికి ఒక కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ జె. రంగా రెడ్డిః అధ్యక్షా, విద్యలో మార్పు తీసుకొని వస్తున్నప్పుడు అది మరింత ఉపయోగపడే విధంగా వుండాలి. కాని విద్యార్థులలో కన్‌ఫ్యూజన్ వున్నది. ఈ రకంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను కలుపడం వల్ల, ఒక ఫీలింగ్ కూడా విద్యార్థులలో బయలుదేరుతున్నది. కనుక, దీని వల్ల మంచి ఫలితాలు రాకపోగా, నష్టం జరిగే పరిస్థితి వుంది కాబట్టి, దీని విషయంలో పునఃపరిశీలించి విద్యలో ఏమైనా మార్పులు తీసుకొని వచ్చేటప్పుడు మంచి ఫలితాలు వచ్చే పద్ధతులను అవలంబించాలి. తప్ప, మరింత ఇబ్బందులు పెట్టే పద్ధతులు అవలంబించడం వల్ల, ఆ రకమైన విధానాలను తీసుకొని రావడం వల్ల దాని వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. చాలా మంది విద్యావేత్తలు కూడా దీని వల్ల ఫలితాలు రావని చెప్పడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వం ఎందుకు పరిశీలించడం లేదు? కాబట్టి అనేకమైన మంది విద్యావేత్తలు చెప్పినటువంటి సూచనల మేరకు ఈ విద్యలో మార్పులు తీసుకొని రావాలి తప్ప, బలవంతంగా ఇటువంటి మార్పులు తీసుకొని రావడం వల్ల ఫలితాలు రావని భావిస్తున్నాం. అందుకనే ఈ విషయంలో మీరు మరల పునరాలోచిస్తున్నారా, లేదా అని నేను మంత్రి గారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎన్. శేషారెడ్డిః అధ్యక్షా, ఈ నిర్ణయం పునరాలోచించాలి. ఎందుకంటే తప్పనిసరిగా స్కూల్ స్టేజ్ విద్యార్థుల ఆలోచన, ప్రవృత్తి డిఫరెంట్‌గా వుంటుంది. ఇంటర్మీడియట్ కు వచ్చేటప్పుడు టీనేజ్ వస్తుంది. ఆ టీనేజ్‌లో ఆలోచించే పరిస్థితులు గాని, పద్ధతులు గాని డిఫరెంట్‌గా వుంటాయి. స్కూల్ ఎడ్యుకేషన్‌కు, ఇంటర్మీడియట్ విద్యకు స్టాండర్డ్ డిఫరెంట్‌గా వుంటుంది. ఒక విధంగా మనం ఈ దేశంలో విద్యలో ముందు వున్నామంటే అది తప్పనిసరిగా ఇంటర్మీడియట్ వ్యవస్థ పెట్టడం వల్లనే ముందుకు వచ్చింది. సోదరుడు హరీష్ రావు గారు చెప్పినట్లుగా ఐఐటి లో గాని, త్రిబుల్ ఐఐటి లో గాని ఏ నేషన్ వైడ్ ఎగ్జామినేషన్‌లో అయినా ముందుకు పోవడానికి కారణం ఇంటర్మీడియట్ వ్యవస్థే అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. తప్పనిసరిగా మరొకసారి ఆలోచించి ఎందుకంటే ఈ పోటీ మన రాష్ట్రానికి సంబంధించిన పోటీ కాదు. ఇది దేశ వ్యాప్తమైన పోటీ కాబట్టి, ఈ పోటీలో మనం ముందుండాలి. ఉదాహరణకు ఒకసారి మీరు ఆలోచించండి, ఈవాళ ఐటి రంగంలో ఆంధ్ర రాష్ట్రం ముందు వుండడానికి కారణం ఇది తప్పనిసరిగా ఇంటర్మీడియట్ వ్యవస్థలో జరుగుతుంది. అంతేకాదు పదవ తరగతిలో వుండే టీచర్స్ యొక్క వే ఆఫ్ టీచింగ్ కానివ్వండి, వారి విద్యాప్రమాణాలు కానివ్వండి, వారి నాలెడ్జ్ కానివ్వండి కొంచెం తక్కువగా వుంటుంది. ఇంటర్మీడియట్‌కు వచ్చేటప్పటికి అధికమైన నాలెడ్జ్ వుండే పరిస్థితి వుంది కాబట్టి, మరొకసారి ప్రభుత్వం ఆలోచించాలి. అంతేకాదు మనకు శాసన మండలిలో చాలా మంది ఈ టీచర్స్ నుంచి వచ్చిన వారు వున్నారు. వారితో మరొక ప్రత్యేక కమిటీ వేసి ప్రజల అభిప్రాయం, తల్లిదండ్రుల అభిప్రాయం తీసుకొని తప్పనిసరిగా దీనిని పునరాలోచించాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః అధ్యక్షా, 10+2 సిస్టమ్‌ను సెంట్రల్ గవర్నమెంట్ వారు ప్రవేశపెట్టినప్పుడే మన రాష్ట్రంలో ఈ చర్చ వచ్చింది. చాలా పర్యాయాలు ముఖ్యమంత్రి గారి స్థాయిలోనే దీనిని రివ్యూ చేశారు. దీనిని స్కూల్ లెవెల్‌లో కలుపాలా లేక 10+2 సిస్టాన్ని ఆల్ ఇండియా లెవల్‌లో పెట్టడంలో మనం కంటిన్యూ చేసుకోవాలా వద్దా అనేది ఆలోచించడం జరిగింది. చాలా ప్రభుత్వాలు మనకు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీ ఎడ్యుకేషన్‌లోనే వుండడం మంచిదనే ఉద్ధేశ్యంతో దీనిని ఎవరూ కూడా స్కూల్ ఎడ్యుకేషన్‌లో మెర్జ్ చేయడానికి అంగీకరించ లేదు. ఇటువంటి ముఖ్యాంశం మీద ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకున్నప్పుడు విద్యార్థుల సంఘాలతో గాని, టీచర్స్ అసోసియేషన్స్ తో గాని, రాజకీయ పార్టీల వారితో గాని, తల్లిదండ్రులతో గాని చర్చించి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. కాని, ఏకపక్షంగా వారు ఏదో ఎక్స్‌పెక్టేషన్ చేశారు కాబట్టి, ఇంటర్మీడియట్‌ను అట్లానే పెడుతామని అంటున్నారు. క్రమేణా ఇందులో ప్రభుత్వ ఉద్దేశ్యమేటిటంటే ఆల్ ఇండియా ప్యాట్రన్‌కు పోదాం, మనకు కేంద్రప్రభుత్వం నుంచి స్కూల్ ఎడ్యుకేషన్‌కు నిధులు ఎక్కువ వస్తాయని అంటున్నారు, అది పెద్దగా నిధులు ఏమి రావు. కాని, విద్యకు మనమే ఎక్కువ ఖర్చు పెట్టాలి. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ద్వారా ఇతర రాష్ట్రాలలోని ప్రిస్టేజియాన్ ఇన్‌స్టిట్యూట్స్‌లో మన ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎక్కువ సీట్లు తెచ్చుకునే ఆస్కారం వుంది. ఈ విధానం కాలేజ్ ఎడ్యుకేషన్‌లోనే పెట్టి దీనిని స్కూల్ ఎడ్యుకేషన్‌లో మెర్జ్ చేసే విధానాన్ని దాదాపు 20 సంవత్సరాలు అయిపోయింది ఇది వచ్చి. 20 సంవత్సరాలుగా ఇదే విధానం కొనసాగుతుంటే ఇప్పుడు మనం వెనుకకుపోవడం సమంజసం కాదు. ఈ భారత దేశంలో 10+2 ను కాలేజ్ ఎడ్యుకేషన్‌లో పెట్టుకున్న ఒకే ఒక స్టేట్ ఆంధ్రప్రదేశ్. దీని వల్ల మనకు అడ్వాన్సెస్ వున్నాయని తెలిసే, దీనిని ఏ ప్రభుత్వాలు కూడా మెర్జ్ చేయలేదు. దయచేసి దీనిని అట్లానే వుంచమని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావుః అధ్యక్షా, బండారు సత్యానంద రావు గారు మాట్లాడుతూ, ఈ డిపార్టుమెంట్‌లో సెకండరీ ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్ మెర్జ్ చేయడం వల్ల లెక్చరర్స్ ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వాళ్ల ప్రమోషన్స్ వాటి విషయంలో ఎఫెక్ట్ అవుతున్నారు, బాధపడుతున్నారనే ఒక అంశాన్ని వారు లేవదీశారు. ఈ సభ ద్వారా నేను తెలియజేస్తున్నాను వారి ఉద్యోగాలకు సంబంధించి, ప్రమోషన్స్‌కు సంబంధించి గాని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో పని చేస్తున్న లెక్చరర్స్‌కు సంబంధించి ఏలాంటి ఇబ్బందులు వుండవు. ప్రస్తుతం వారు ఎలాంటి సౌకర్యాలు పొందుతున్నారో, మరింత మెరుగైన సౌకర్యాలు పొంది, మరింత టీచింగ్ ఎఫెక్ట్‌గా చేసే విధంగా వుంటాయి గాని, ఇంకొక రకంగా వుండవని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఈ రోజు యుపిఏ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్‌ను తప్పనిసరిగా up to 8th class వరకు తీసుకొని రావడం జరిగింది. దాని వల్ల దేశంలో మంచి ఫలితాలు వస్తాయి. ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ఉజ్వలమైన భవిష్యత్తు వుంటుంది. ఆ విధంగా మనం ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను స్ట్రెంగ్తెన్ చేసుకొనడం ద్వారా కాలేజ్ ఎడ్యుకేషన్‌కు కూడా మరింత మెరుగైన సౌకర్యాలు పెంచుకోవడానికి అవకాశం వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా హరీష్ రావు గారు డ్రాప్ ఆవుట్స్‌ను అరికట్టే దాని మీద ఒక ప్రశ్న లేవదీశారు. తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటు కాలేజీల సంఖ్య పెంచుతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు అనేక జూనియర్ కాలేజీలను కొత్తగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆన్‌ఎయిడెడ్ కాలేజీలు కూడా చాలా ఎక్కువ వస్తున్నాయి. మన రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మంచి క్వాలిటీ విద్య వుంది. మరొక డౌట్ కూడా ఎక్స్‌ప్రెస్ చేస్తువున్నారు రంగా రెడ్డి గారు, శేషారెడ్డి గారు, ముద్దుకృష్ణమనాయుడు గారు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వుంటుందా, లేదా అని అడిగారు. తప్పకుండా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనేది ఆంధ్రప్రదేశ్ లెజిస్లేషన్ ఒక

చట్టం ద్వారా పాస్ చేసినా ఒక చట్టం ద్వారా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ క్రియేట్ అయింది. ఆ చట్టాన్ని రద్దు చేయడమనేది ప్రభుత్వ స్థాయిలో లేదు. గౌరవసభ్యులందరూ కూడా పాస్ చేసినటువంటి చట్టం అది. ఈ చట్టాన్ని రద్దు చేయడమనేది ప్రభుత్వ స్థాయిలో లేదు. తప్పకుండా రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కొనసాగుతుంది. ఆ స్టాండర్డ్ కొనసాగుతుంది. నేషనల్ స్థాయిలో జరిగే ఎంట్రన్స్‌లో మన విద్యార్థులు వస్తాపున్నారు. ఇంకా మంచి భవిష్యత్తు మన విద్యార్థులకు వుంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రైమరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ చేయడములో ఆయన విద్యా శాఖ పట్ల, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రానున్న కాలంలో జలయజ్ఞానికి ఎలాంటి ప్రాధాన్యత ఇచ్చారో, విద్యను కూడా ఒక యజ్ఞంగా విద్యా యజ్ఞంగా చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారు తలంచుతున్నారు. అందుకే ఆ బైఫర్‌కేషన్ చేసి, అడ్మినిస్ట్రేషన్ గా ఆ రిఫార్మ్స్ తెచ్చారని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER : Question no. 188(665) is postponed at the request of the Member.

రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ఎత్తిపోతల సాగునీటి పథకాలు

ప్రశ్న నెం.189 (321)

Sarvasri K.Sambasiva Rao(Kothagudem), G.Mallesh(Bellampalli), V.Yadagiri Rao (Munugode) and Kum. B.Chandravathi (Wyra)- Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) the quantum of funds allocated for Rajiv Sagar Lift Irrigation Scheme on River Godavari in Khammam District, the expenditure incurred for execution of the Lift Irrigation works, if so, the time by which the works will be completed;
b) whether there is any proposal to increase the quantum of compensation as assured by Chief Minister to land losers under Polavaram Project, and
c) the status of Dummugudem Sagar Tail Pond proposal, whether there is any proposal for construction of project and canals and details of information for drawl of river water?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):

a) The Rajiv Sagar Dummugudem Lift irrigation Scheme and Indira Sagar Rudramakota Lift Irrigation Schemes were accorded, administrative sanction for Rs. 1681 crores and Rs. 1824 crores respectively. The expenditure incurred so far on these two Projects is Rs. 332 crores and Rs.724 crores respectively. The Rajiv Sagar Lift Irrigation Scheme is scheduled for completion in 2012-2013 and Indira Sagar Lift Irrigation Scheme in 2011-2012.

b) The land acquisition is being done through consent award.
c) The Dummugudem Nagarjuna Sagar Project Tail Pond Link Canal has been accorded administrative sanction for Rs. 19521.42 crores. The project consists of a barrage and 244 kms. Length of network of gravity canal including 36.325 Kms. Twin tunnel, two feeder channels and 6 nos of pump houses. Further, 165 TMC of water will be drawn at a rate of 24,000 cusecs (680 cumecs) during flood season from river Godavari.

ఉ.10.00

శ్రీ కె. సాంబశివరావు : అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో రు. 20,000 కోట్ల ఎస్టిమేటెడ్ కాస్ట్‌తో, 24,000 క్యూసెక్కుల కెపాసిటీతో, 200 కి.మీ విస్తీర్ణంలో ప్లాన్ చేయబడిన దుమ్ముగూడెం టెయిల్ పాండ్‌కు

సంబంధించి, ఖమ్మం జిల్లా ప్రజల్లో తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం కేవలం 8,71,277 ఎకరాలు కాగా, జలయజ్ఞం పేరుతో చేపట్టిన పోలవరం ప్రాజక్టు వల్ల, దుమ్ముగూడెం టెయిల్ పాండ్ వల్ల, ఇంకా ఇతర ప్రాజక్టుల నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాలో, దాదాపు 2 లక్షల ఎకరాల సాగు భూమి కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఈ అంశాన్ని మంత్రిగారు పరిగణనలోకి తీసుకున్నారో లేదో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలోని 8 లక్షల ఎకరాల సాగుభూమిలో, 2 లక్షల ఎకరాల సాగు భూమిని కోల్పోతే, ఆ జిల్లా ప్రజల భవిష్యత్తును వారు దృష్టిలో పెట్టుకున్నారా లేదా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఖమ్మం జిల్లాలో టెయిల్ పాండ్ ప్రాజక్టును టేకప్ చేయడం వల్ల, ఆ జిల్లా ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉంటుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఖమ్మం జిల్లాలో 240 కి.మీ పైగా గోదావరి ప్రవహిస్తోంది. కాని, మా జిల్లాకు నీటి వసతి కల్పించకుండానే, మా జిల్లాను ముంచే విధంగా దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ నిర్మాణంలో అనుసరించిన విధి విధానాలు ఏమిటని తమరి ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను. ఏ ప్రాజక్టును చేపట్టాలన్నా కొన్ని విధి విధానాలు ఉంటాయి. ప్రాజక్టు నిర్మాణ పరిధిలో ఉన్న ప్రజలతో గ్రామసభలు జరపాలి. కాని, వారు గ్రామసభలు జరపలేదు. అదే విధంగా పర్యావరణ శాఖ అనుమతి తీసుకోవాలి. కాని వారు పర్యావరణ శాఖ అనుమతి కూడా తీసుకోలేదు. ప్రాజక్టు నిర్మాణాన్ని తలపెట్టినప్పుడు శంఖుస్థాపన చేసి తదుపరి కార్యక్రమాలు జరపాలి. కాని గత సంవత్సరం అక్కడి ప్రజలకు ఏమీ తెలపకుండా, కనీసం శంఖుస్థాపన కూడా చేయకుండా, 2008-09 ఆర్థిక సంవత్సరంలో రు. 1.20 కోట్లను ఏ విధంగా ఖర్చు చేశారని, మా ఖమ్మం జిల్లా ప్రజల్లో తీవ్ర అనుమానాలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో అమాయకులైన గిరిజనులు ఉన్నారు కాబట్టి, గిరిజనులను మోసం చేసే రీతిలో ప్రభుత్వం ప్రవర్తిస్తోందని అక్కడి గిరిజనులకు అనుమానం ఉంది. అక్కడి గిరిజనులకు అన్యాయం జరుగుతోందా లేదా అనే అంశానికి కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలి. పోలవరం ప్రాజక్టు నిర్మాణం వల్ల, పోలవరంలోని నివాసులు దాదాపు లక్ష ఎకరాల భూమిని కోల్పోవడం జరిగింది. పోలవరం ప్రాజక్టు నిర్మాణం వల్ల దాదాపు 206 గ్రామాలు, 7 మండలాలు కనుమరుగవుతున్నాయి. లక్ష మంది ప్రజలు నిర్వాసితులవుతున్నారు. నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చిన ఆర్.ఆర్. ప్యాకేజిలో ఎకరాకు అతి తక్కువ నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. డ్రై ల్యాండ్‌కు ఒక ఎకరానికి రు. 1.15 లక్షలు, వెట్ ల్యాండుకు ఒక ఎకరానికి రు. 1.30 లక్షలు ఇస్తున్నారు. పోలవరం మండలంలో ఎకరానికి రు. 2.70 లక్షల నుండి రు.3 లక్షల వరకూ ఇస్తున్నారు. ఈ విషయమై గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిశాము. అక్కడ జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుతామని వారు చెప్పారు. కాని, అది ఎందుకు చేయలేకపోయారని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, సభలో ఇప్పుడు ప్రశ్నా సమయం జరుగుతోంది కనుక ఎక్కువ సమయం కేటాయించలేము కాబట్టి, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పలేకపోతున్నాం. కాని, వారడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు నా దగ్గర ఉన్నాయి. వారు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెపుతాను. అందులో ఎటువంటి సందేహం లేదు. వారు మాట్లాడుతూ, 8 లక్షల ఎకరాల సాగుభూమి ఉందని, అందులో రెండు లక్షల ఎకరాల సాగుభూమి వ్యవసాయ యోగ్యమై ఉండి కూడా నీటి అవసరాలు తీర్చడం లేదనే ప్రస్తావన తీసుకువచ్చారు. గోదావరి నది నుంచి, ఇందిరాసాగర్ ఎత్తిపోతలు, నాగార్జున సాగర్ ఎత్తిపోతల ద్వారా సుమారు 4 లక్షల ఎకరాల భూమికి నీటి సరఫరా చేసే కార్యక్రమం చేపడుతున్నాం. దానితోబాటు శ్రీరామ్ సాగర్ ప్రాజక్టు రెండవ దశ కార్యక్రమం, మధ్య తరహా నీటి ప్రాజక్టులు కూడా చేపడుతున్నాం. వీటన్నింటి వల్ల ఖమ్మం జిల్లాకు మేలు జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులతో ప్రత్యేకంగా కూర్చొని మాట్లాడి, నీటిసరఫరా కావలసిన ప్రాంతాల గురించి , నీటి సరఫరా

చేయలేని పరిస్థితిలో ఉన్న ప్రాంతాలకు నీటి సరఫరా కొరకు తీసుకోవలసిన ప్రత్యామ్నాయ పథకాల గురించి కూడా నేను ఆలోచిస్తాను. ఈ అంశాలన్నింటి గురించి వారితో నేను తీరికగా చర్చిస్తాను. వారు మాట్లాడుతూ, ప్రాజక్టుల నిర్మాణం వల్ల ఖమ్మం జిల్లాకు ప్రయోజనం లేదని, జిల్లా ప్రజలకు ప్రాజక్టుల నిర్మాణంలో అభ్యంతరాలున్నాయని చెప్పడం కొంత బాధాకరమైన విషయం. కాని, ఒక ప్రాజక్టు నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలు, ఒకే జిల్లాకు పరిమితం కాదనే విషయాన్ని కూడా వారు గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాను. వారు మాట్లాడుతూ, నిర్మాణం చేపడుతున్న ప్రాజక్టులకు విధి విధానాలున్నాయా అనే ప్రస్తావన కూడా తీసుకువచ్చారు. సముద్రంలో ప్రతి సంవత్సరం దాదాపు 3,000 టిఎమ్‌సిల నీరు వృధాగా పోతున్న నేపథ్యంలో, వరద జలాలు, నికర జలాలను కూడా వాడుకోలేని పరిస్థితిలో ఉన్న ఈ రాష్ట్రాన్ని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగులు జలాలను వాడుకొనే విధంగా, నదుల అనుసంధానంతో మిగులు జలాలను ఉపయోగించుకొనే విధంగా చేయడంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవడంతో పాటు, నాగార్జున సాగర్ ఆయకట్టుకు కూడా పూర్తిగా నీరు వచ్చేట్లు చేస్తోంది. ఇందులో మోసం అసలే లేదు. పోలవరం ప్రాజక్టు నిర్మాణం వల్ల లక్ష మంది నిర్వాసితులవుతున్నారని, ఆర్‌ఆర్ ప్యాకేజిలో భూముల చెల్లింపుల గురించి వారు మాట్లాడారు.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ కె.సాంబశివరావు తనకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా గౌరవ ఉప సభాపతిని కోరసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సాంబశివరావుగారూ, మీరు దయచేసి కూర్చోండి. నేను మీకు మైక్ ఇవ్వలేను. మినిస్టర్ గారి సమాధానం పూర్తి అవ్వనివ్వండి. మీరు ఒక్క నిముషం కూర్చోండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన అన్ని వివరాలు నా దగ్గర ఉన్నాయి. గౌరవ సభ్యులతో నేను ప్రత్యేకంగా కూర్చొని వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్‌గారూ, ముంపు నీటి ప్రాంతాల గురించి, డి.ఆర్.సి సమావేశంలో సభ్యులను పిలుస్తారా లేదా అని మీరు చెపితే, మనం తర్వాత ప్రశ్నలోకి వెళ్లవచ్చు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, భూసేకరణ మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో .....

(అంతరాయం)

అధ్యక్షా, నేను సమాధానం చెప్పక ముందే గౌరవ సభ్యులు ఆందోళన చెందితే, ఇలాంటి ఆందోళనలు రాజకీయ పరమైనవే కాని, వాస్తవం కాదని నేను అనవలసి ఉంటుంది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సాంబశివరావుగారూ, మీరు కూర్చోండి. ఇది సింగిల్ సప్లిమెంటరీ సమయం. దయచేసి మీరు తెలుసుకోండి.

శ్రీ కె. సాంబశివరావు : అధ్యక్షా, మేము ప్రాజక్టులు టేకప్ చేయవద్దని కాని, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా చేయవద్దని కాని మేము కోరటం లేదు. కాని, మా జిల్లా ప్రజల తరపున నేను మీ దృష్టికి తీసుకువచ్చేదేమిటంటే, మాకు ఉన్న 8 లక్షల ఎకరాల భూమిలో, 2 లక్షల ఎకరాల భూమిని ముంపుకు ఎలా గురిచేస్తారని అడుగుతున్నాను. జిల్లా ప్రజల అభీష్టాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, ఆ జిల్లా ప్రజలకు అన్యాయం ఎలా చేస్తారని మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

ఉ.10.10

రెండవది, నష్టపరిహారం విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెడితే, ఇస్తామని, ఇతర ప్రాంతా లతో సమానంగా ఇస్తామని చెప్పి, లక్షా పదిహేను వేలో, లక్షా ముప్ఫయి వేలో ఇస్తున్నారు. ఈ రెండు అంశాల మీద నిర్దిష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, లక్ష ఎకరాలు ముంపుకు గురి అవుతున్న సందర్భంలో రెండు లక్షల ఎక రాలకు నీళ్లిచ్చే వ్యవస్థను మీరు ఏర్పాటు చేయలేకపోతున్నారు ఇది న్యాయమా అంటున్నారు. దీనికి ప్రజల కన్సెంట్ లేదు అనేది సభ దృష్టికి తెస్తున్నారు. ఇందులో వాస్తవం లేదు. పోలవరంలో ముంపుకు గురి అవు తున్న ప్రాంతాలను, గ్రామాలను వాటి గురించి పబ్లిక్ హియరింగ్ జరిగిన మాట వాస్తవం. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజల అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకుని చివరగా దీనికి అనుమతించిన వాస్తవాన్ని గుర్తించమని కోరడం ఒకటి; ఇప్పటికే 6 లక్షల 41 వేల ఎకరాలకు ఖమ్మం జిల్లా లో నీటి వసతి కల్పించడానికి మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్‌లో జరుగుతున్న వాస్తవాలను గుర్తించమని కోరు తున్నాను. ఇంకా మిగిలిన ప్రాంతం ఏదైనా వ్యవసాయ యోగ్యమై వుండి, నీటి వసతి లేకపోతే ఖచ్చితంగా పరిశీ లించి సర్వే చేయించి ప్రత్యామ్నాయ పథకాల గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవి చేస్తున్నాను. ఇక చివరి అంశం, ఖమ్మం జిల్లాలో ఎకరానికి తక్కువ ఇస్తున్నారని, వెస్ట్ గోదావరిలో ఎక్కువ ఇస్తున్నారని ప్రస్తావించారు. దయచేసి ప్రాంతాలవారీగా పోల్చకూడదని, ఆ ప్రాంతంలో ఉన్న భూమిని కోల్పోయే వాళ్లు, భూమి ఇచ్చే వాళ్ల కన్సెంట్ తోనే ఈ వ్యవహారం నడుస్తోందని; 3 అంచెల విధానం అవలంభించి, ఎల్ఎఓ దగ్గర, జిల్లా పరిధి లోపల, రాష్ట్ర పరిధిలోపల అపీల్ చేసుకునే అవకాశం కల్పించినందున, ఇప్పటి వరకూ ఇంత పెద్ద ఎత్తున భూసేక రణ జరుగుతున్న నేపధ్యంలో ఎక్కడా గాని పత్తిడి గాని, బలవంతం గాని లేనేలేదని వారి దృష్టికి తెస్తున్నాను. ఎక్కడైనా అక్కడక్కడ కొన్ని ప్రాంతాలలో భూమి విలువలు ఎక్కువ వుంటే, మా దృష్టికి వస్తే, అపీల్ చేసుకుంటే తప్పనిసరిగా మూడంచెల విధానంలో తీసుకువస్తాము.

ఒకటే సభ దృష్టికి తెస్తున్నాను అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చాక 2004వ సంవత్సరం వరకూ ఈ రాష్ట్రంలో 1 లక్షా 30 వేల ఎకరాలు మాత్రమే ప్రాజెక్టుల కోసం సేకరిస్తే, ఈ ప్రభుత్వం వచ్చేక ఎక్కడా పత్తిడి లేకుండా, బలవంతం లేకుండా, న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం లేకుండా, ప్రజల ఒప్పందంతో ఈ కార్యక్రమంలో 4 లక్షల ఎకరాల పైచిలుకు భూసేకరణ జరిగిన విషయాన్ని వారి దృష్టికి తెస్తున్నాను. Actually, we have concern for farmers. Our commitment is driven by the consent. We will try to bring consensus among the farmers through counseling ఆ తర్వాతనే కన్సెంట్ తీసుకుంటున్నాం. ఆ తర్వాతనే పేమెంటు ఇస్తున్నాం. ఎవరికీ బాధ కలిగించకుండా మానవతా దృక్పధంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్న విషయాన్ని సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను.

MR. DY.SPEAKER : They have requested for a meeting.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : జలయజ్ఞంలో సమావేశాలకు, చర్చలకు ఏనాడూ కొదవ లేదు. పారదర్శకంగా వుండటానికి చేసే ప్రయత్నంలో వారితో కూడా కూర్చుని మాట్లాడతాము.

ఎల్.బి.నగర్ నియోజక వర్గంలో అనధికారిక పాఠశాలలు

ప్రశ్న నెం.190(226)

శ్రీ డి. సుధీర్ రెడ్డి (లాల్ బహదూర్ నగర్)– గౌరవనీయులైన సెకండరీ విద్యాశాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు లేదా కార్పొరేటు పాఠశాలలు ఎన్ని వున్నాయి;

ఆ. అయితే, అట్టి పాఠశాల యాజమాన్యాలపై తీసుకున్న చర్య ఏమిటి?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు) :

అ. 18 పాఠశాలలు వున్నాయి.

ఆ. 1. అనధికార పాఠశాలల యాజమాన్యానికి పాఠశాలలను మూసివేయాలని రంగారెడ్డి జిల్లా, జిల్లా విద్యాధికారి ఇదివరకే నోటీసులను జారీ చేశారు.

2. ఈ పాఠశాలలలో పిల్లలను చేర్చరాదని తల్లిదండ్రులకు సలహా ఇస్తూ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే వార్తా పత్రికలలో అనధికార పాఠశాలల జాబితాను ప్రచురించడమయింది.

శ్రీ డి. సుధీర్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఎల్బి నగర్‌లో, రంగారెడ్డి జిల్లాలో అనేక పాఠశాలలు సరైన వసతులు, పర్మిషన్లు లేకుండా పని చేస్తున్నాయన్నది వాస్తవమా అని అడిగితే మంత్రి గారిచ్చిన సమాధానంలో 18 పాఠశాలలు పర్మిషన్ లేకుండా నడుస్తున్నాయని చెప్పడం జరిగింది. దానికి విద్యాధికారి ఆల్‌రెడీ నోటీసులు ఇచ్చారని, పత్రికాముఖంగా ప్రకటనలు ఇచ్చారని, కాబట్టి విద్యార్థులు అందులో చెరబోరని మంత్రి గారు చెప్పారు. కాని అధ్యక్షా, ఇక్కడ జరుగుతున్నది ఏమిటంటే, జిల్లా విద్యాధికారి ప్రకటన ఇచ్చినప్పటికీ మొత్తం స్కూల్సు రన్ అవుతున్నాయి. ఆ స్కూలు బిల్డింగ్సులో భయంకరమైన పరిస్థితులున్నాయి. విద్యాశాఖ నియమనిబంధనల ప్రకారం సెల్లార్లలో క్లాసులు పెట్టకూడదు. కాని గాలి, వెలుతురు లేని చోట్ల క్లాసులు పెట్టి విద్యార్థులను, చిన్న చిన్న పిల్లలను పౌల్ట్రీఫాంలోని కోళ్లల్లాగా చదివిస్తున్నారు. పరిస్థితి చాలా దయనీయంగా వుంది. వాటి మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

రెండవది, ఒక స్కూలు పెట్టాలంటే ఏమి నియమ నిబంధనలు కావాలి? ఎన్ని చదరపు అడుగులు ఉండాలి? ఎన్ని అంతస్థుల బిల్డింగు ఉండాలి? వాటికి ల్యాబ్ గాని, లైబ్రరీ గాని, టీచర్సు రూము గాని, టాయిలెట్సు గాని ఏ విధంగా వుండాలనేది చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఒకవేళ పర్మిషన్ ఆల్‌రెడీ ఇచ్చిన స్కూల్సులో ఈ విధమైన వసతులు లేకపోతే ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది వారి మీద? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినది, విద్యాశాఖ జారీ చేసిన జీవో నెం.1 ప్రకారం పర్మిషన్లు ఇవ్వడం జరుగుతుంది. ఆ పర్మిషను కొరకు ఏ ఏ కండిషన్లు ఫుల్‌ఫిల్ చేయాలో, ఏమేమి కంప్లై చేయాలో పూర్తి వివరాలు దానిలో వుంటాయి. వాటిని కంప్లై చేస్తేనే వారికి పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. లేని పక్షంలో పర్మిషను ఇవ్వబడదు. ఒకవేళ అటువంటి పర్మిషన్ తీసుకోకుండా రన్ చేసినట్లయితే సెక్షన్ 22S ఎపి ఎడ్యుకేషన్ యాక్ట్ కింద వారికి పెనాల్టీ విధించడం జరుగుతుంది. పనిష్మెంట్ ఇవ్వడం జరుగుతుంది. గౌరవ సభ్యులకు తెలియజేసేది, సరూర్‌నగర్‌లో గాని, ఎల్‌బి నగర్‌లో గాని ఎక్కడైనా ఫలానా స్కూలు విద్యాశాఖ నిబంధనలకు వ్యతిరేకంగా రన్ చేస్తున్నారని, నిబంధనలను వయొలేట్ చేస్తున్నారని స్పెసిఫిక్‌గా కంప్లయింట్ చేస్తే, తప్పకుండా వారి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

ప్రభుత్వ బిల్లు

2009, ఆంధ్రప్రదేశ్ జల వనరుల క్రమబద్ధీకరణ కమీషను బిల్లు

(ప్రతిపాదించబడినది)

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH)

Sir, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Water Resources Regulatory Commission Bill. 2009"

MR. DEPUTY SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to Introduce the Andhra Pradesh Water Resources Regulatory Commission Bill. 2009"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

సభా సమక్షము నందు ఉంచబడిన పత్రము

MR. DEPUTY SPEAKER: All Papers included in the agenda deemed to have been placed on the Table of the House.

1) A copy in each of the 28th and 29th Report and Accounts of the Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the years 2000-2001 and 2001-2002,

as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay.

SRI T HARISH RAO : Sir, Private Members' Business is there.

MR. DEPUTY SPEAKER: We will come back later.Now, the House is adjourned for Tea-break for 10 minutes.

(The House then adjourned at 10-18 AM for Tea-break for 10 minutes)

(టీ విరామానంతరుం సభ 10.45ని.లకు తిరిగి సమావేశమైంది. మిస్టర్ గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

(శ్రీ టి. హరీష్ రావు మరియు జి. మల్లేష్ లు నాన్ అఫీషయల్ రిజొల్యూషన్ మూవ్ చేయుటకు అనుమతించాల్సిందిగా కోరారు)

MR. DY.SPEAKER: We have enough time. We will do it. This is the Round of Clarifications.

డా. నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, సభలో ముఖ్యమంత్రి గారు, రిలీఫ్ మినిస్టర్ గారు లేరు. దయచేసి వారు సభలో ఉంటే బాగుంటుంది.

MR. DY.SPEAKER : You are aware that the Council is also in Session. Whenever possible they will also come.

డా. నాగం జనార్ధనరెడ్డి : వారు కౌన్సిల్ లో ఉన్నారని అంటే ఎట్లా?

లఘు చర్చ
రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితితో బాటుగా విద్యుచ్ఛక్తి సరఫరా గురించి

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్. వారిని డ్రాట్‌పై మాట్లాడమనండి. మంత్రి గారు ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. వారు మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్స్ ఇవ్వడానికి వస్తారు. మీరు మాట్లడకుండానే వారు లేరు, వీరు లేరని చెప్పడం మంచిది కాదు. అదిగో ముఖ్యమంత్రి గారు సభలోకి వస్తున్నారు. ఈ ఇస్యూపై డిస్కస్ చేయాలని ముఖ్యమంత్రి గార్కి అందరి కంటే ఎక్కువ చిత్తశుద్ధి ఉందని చెప్పడానికి ఇదే నిదర్శనం అని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, వారం రోజుల నుండి కరువుపై చర్చిస్తున్నాము. నిన్న చర్చ మధ్యలో ఆగిపోయింది. ఆగిపోయిన తరువాత ప్రభుత్వం ఆఫీసర్స్‌తో మీటింగ్ నిర్వహించుకొంది. కరువుకి సంబంధించిన చర్చ శాసనసభలో జరుగుతోంది. ఈ శాసనసభ గౌరవాన్ని, ప్రాధాన్యతను తగ్గించి, సభలో చర్చిస్తున్న అంశం మధ్యలో ఉండాగా, ముఖ్యమంత్రి కార్యలయంలో అధికారులతో మీటింగ్‌ని అదే అంశంపై ఎట్లా నిర్వహిస్తారు? శాసనసభకు సంబంధించిన అంశాన్ని ఏ రకంగా ప్రకటిస్తారు. ఇది శాసనసభ గౌరవాన్ని ఇనుమడింపజేస్తుందా?

డా. నాగం జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్): అధ్యక్షా, కరువుపై 8 రోజులపాటు సుదీర్ఘంగా చర్చించాము. చర్చ యొక్క ఫలితం రాష్ట్ర ప్రజలకు అందిందా అంటే లేదు. ఇంత సీరియస్ అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు, అధికారులతో చర్చ కోసం, ఈ శాసన సభ అభిప్రాయాలు తెలుసుకోకుండా, ఈ శాసనసభ సభ్యుల గౌరవానికి భంగకరంగా, సభా గౌరవానికి భంగం కల్గించే విధంగా, అధికారులతో మాట్లాడారు. సామాన్యంగా మనం ఇక్కడ చర్చించి, అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఉంటాం. కానీ దీనికి భిన్నంగా అధికారులతో మాట్లాడిన తరువాత ఆ విషయాలు సభకు నేను చెపుతాననే విధంగా ముఖ్యమంత్రి గారు మాట్లాడడం మాకు అందరికీ బాధ కలిగించింది. మా నిరసనను మేము తెలియజేస్తున్నాము.

ఉ. 10.50

సార్ , ఇది 1981 సంవత్సరంలో వచ్చింది. తెలుగు దేశం పార్టీ కూడా యింకా పుట్టలేదు. 1995 లో అమెండ్ అయింది సార్. రెవిన్యూ రిలీఫ్ డిపార్ట్‌మెంటుకు సంబంధించిన డ్రౌట్ మాన్యూవల్ సార్ యిది. ఇందులో చాలా క్లియర్‌గా చాప్టర్ 1 లో 1.4.3. " According to the Central Research Institute for dry land agriculture, dry spell can be termed if the rainfall received is less than 50% for a considerable period of more than 20 days in a month during the season and if the deficiency continues from 21 to 28 days it should be considered as mild drought, for 29 to 42 days it is moderate drought and if it is more than 40 days it is severe drought. " During South West monsoon from 1-6-2006 to 19-8-2009 50 పర్సెంట్ మోర్‌దెన్ 42 డేస్ ఎక్కువగా వుందనిచెప్పి ప్రభుత్వం యిచ్చింది సార్. సార్, యిక్కడ ఒక్కొక్క జిల్లా తీసుకుంటే, ఈ రోజు ఎక్సెప్ట్ శ్రీకాకుళం, విజయనగరం మిగిలిన అన్ని జిల్లాలు కూడా మోర్ దెన్ 50 పర్సెంట్ వున్నాయి. మీరు డ్రౌట్ డిక్లేర్ చేయాలి. ఉత్తర ప్రదేశ్ తర్వాత అధికంగా సీరియస్ డ్రౌట్ వుందని ముఖ్యమంత్రి గారే ఒప్పుకున్నారు. తర్వాత యిప్పుడు క్లియర్‌గా డ్రౌట్ డిక్లరేషన్ కావలసి వుంది. 1000 ఎమ్ఎమ్ కంటే ఎక్కువ వుండే డిస్ట్రిక్ట్స్‌లో నార్మల్ రెయిన్ ఫాల్ 25 పర్సెంట్ కంటే లెస్ వుంటే డ్రౌట్‌గా డిక్లేర్ చేయాలి. తర్వాత 75 టు 99 వరకూ వుంటే 20 పర్సెంట్ డిక్లేర్ చేయాలి. 15 పర్సెంట్ బిలో 750 వుంటే చేయాలి. మరి ఎందుకు ఇంతవరకూ డ్రౌట్ డిక్లేర్ చేయలేదు? తర్వాత ముఖ్యమంత్రి గారు ఏదో మాట్లాడుతున్నారు, ఏదో అగ్రికల్చర్ లోన్సు రావనిచెప్పి. సార్, క్లియర్‌గా ఈ డ్రౌట్ మాన్యూవల్ లోనే చాలా క్లియర్‌గా అగ్రికల్చర్ లోన్సు రబీలో గానీ, యింకోటి ఎప్పటికీ కంటిన్యూ చేయాలని వుంది. ఎప్పటికీ ప్రయారిటీ యివ్వాలని వుంది. తర్వాత మేం బ్యాంకు మేనేజర్సుతో చెబితే వారు ఎక్కడ పంట వుంటే అక్కడ యివ్వడానికి మాకేమీ అభ్యంతరం లేదని అన్నారు. ఆ విధంగా బ్యాంకు వాళ్లు చెబుతున్నప్పుడు ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తున్నారు? ఎందుకు నామోషీ పోతున్నారు? ఆఖరుకు ప్రధాన మంత్రి కూడా చీఫ్ సెక్రటరీని మీరు ఈ డ్రౌట్ డిక్లరేషన్‌కొరకు ప్రతిపాదన పంపించలేదని అడగడం జరిగింది. ఎందుకీ తాత్సారం,ఎందుకీ నామోషీ అని ప్రజలు కూడా అంటున్నారు. డ్రౌట్ డిక్లరేషన్‌కు కావలసిన అన్ని పరిస్థితులు ఈ రోజు మన రాష్ట్రంలో వున్నాయి సార్.

రెండవది సార్, రిడక్షన్ ఆఫ్ ది క్రాప్డ్ ఏరియా దాదాపు 50 శాతం వుంది. మొక్క జొన్న చేలు, మొక్క జొన్న ఈల్డు వచ్చే వీలే లేదు. కొన్ని పంటలు వచ్చే వీలే లేదు. ప్రత్తి చేను 10 శాతం కూడా వచ్చే వీలు లేని పరిస్థితి రాష్ట్రంలో వుంది. రైస్‌కు సంబంధించి మీకు తెలియంది కాదు. లాంగ్ డ్యూరేషన్ రైస్ వర్సెస్ వున్నాయి. నేనడిగేది ఒకటే, ఎందుకు మీరు డ్రౌట్ డిక్లేర్ చేయడానికి తాత్సారం చేస్తున్నారు? ఎందుకు నామోషీ పోతున్నారు? ఈ రాష్ట్రంలో యింత సివియర్ డ్రౌట్ వున్నా కేంద్రానికి పంపించడం లేదు. కేంద్రం ద్వారా 10 రాష్ట్రాలలో ఈ రోజు natural calamities కింద 240 జిల్లాలు కరువు జిల్లాలుగా ప్రకటించబడితే మరి మీరు ఎందుకు కేంద్రాన్ని ఈ natural calamities కింద కరువు ప్రాంతంగా ప్రకటించమని ప్రపోజల్సు పంపించడం లేదని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను.

రెండవ విషయం ఫాడర్. నిన్న ముఖ్యమంత్రి గారు ఏదో చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఫాడర్ బ్యాంక్స్ లేవు. చీఫ్ మినిష్టరు గారి వివరణ గాని, మంత్రి గారి వివరణ గాని లేదు. మేం మొన్న ఈ విషయమై అడిగాము. మహబూబ్ నగర్ జిల్లాలో ఈ ఫాడర్ క్యాంప్స్ మీరు ఎప్ప టిలోగా ఏర్పాటు చేస్తారు? ఫాడర్ బ్యాంకే లేనపుడు మీరు క్యాటిల్ క్యాంప్స్ ఎలా ఏర్పాటు చేస్తారు?

(గౌ. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వట్టి వసంతకుమార్ నుండి అభ్యంతరం)సార్, ఈ మంత్రులను రన్నింగ్ కామెంటరీ మంచిది కాదని చెప్పండి సార్.

MR. DY.SPEAKER : Specifically if you are asking any clarification on a particular ministry you ask on that.

డా. నాగం జనార్దన రెడ్డి : సార్, ఎక్కడైనా ఈ ఫాడర్‌ను గుర్తించారా సార్? ఎక్కడైనా మీరు ఐడింటిఫై చేశారా? ఎంత ఫాడర్‌ను ప్రొక్యూరు చేశారు? గతంలో ఫారెస్టులో వుండే గడ్డిని కూడా కోసి దానిని కూడా మనం స్టోర్ చేసుకునే వాళ్లం . ఆ కార్యక్రమాన్ని ఏమైనా మీరు చేశారా అని దానిని గురించి కూడా చెప్పవలసిందిగా నేను అడుగుతున్నాను సార్.

MR. DY.SPEAKER : Lot of Members from your party want to speak.

డా. నాగం జనార్దన రెడ్డి : సార్, నేను సబ్జెక్ట్ డీవియేట్ కాలేదు. మొన్న రఘువీరా రెడ్డి గారు ఏమన్నారండీ? 2 ఎకరాలు వుంటే 2 వేల కోట్లు ఎక్కడ నుండి వస్తాయన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దాని గురించి టైం వృథా చేసుకోవద్దు. మీకిచ్చిన సమయాన్ని చక్కగా ఉపయోగించుకోండి. రఘువీరా రెడ్డి గారి మాట అవీ మాట్లాడవద్దు.

డా. నాగం జనార్దన రెడ్డి : సార్, మన ముఖ్యమంత్రి గారి ఆస్తులెంత సార్? ఈవాళ ఎట్ల కెళ్లి వచ్చాయి యివన్నీ? ఈ రోజు లక్షల వేల కోట్ల రూపాయలకు సంబంధించిన ఆస్తులు వచ్చాయి? ఇలా మాట్లాడితే ఎలాగండీ? (అధికార పక్షం నుంచి అంతరాయం)వాళ్లు మాట్లాడితే మీరు ఏమీ అనరు.

గత సంవత్సరం మహబూబ్ నగర్ జిల్లాలో 31 మండలాలలో తీవ్రమైన కరువు వచ్చింది. 31 మండలాలలో తీవ్రమైన కరువు వస్తే, కలెక్టరు గారి ప్రతిపాదనలు వచ్చిన తర్వాత కూడా మీరు వాటిని ఎందుకు కరువు మండలాలుగా ప్రకటించలేదు. ఈ రోజు రైతులు తీసుకున్న లోన్సుకు కూడా ఇన్స్యూరెన్సు రాకపోవడంతో, మహబూబ్ నగర్ జిల్లా రైతులు కోట్లాది రూపా

యలు నష్టపోతున్నారు. దానికి గాను ప్రభుత్వం రైతులకు కాంపెన్‌సేట్ చేసి, గత సంవత్సరం రైతులు నష్టపోయిన దానికి నష్ట పరిహారం చెల్లిస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, ఈ రోజు చర్చ జరిగేది డ్రాట్ మీద. డ్రాట్ మీద నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, అందరూ కూడా సీరియస్‌గా వుండాలి, ఈ రాష్ట్రంలో ప్రజ లకు వున్నటువంటి ప్రధాన సమస్య మీద చర్చించుకునేప్పుడు సీరియస్‌గా వుండాలని చెప్పడం జరిగింది. అయితే, నిన్న రఘువీరా రెడ్డి చెప్పిన మాట కూడా, వారు ఏమి చెప్పారంటే, ' మీరు 2 ఎకరాల భూమి ఉండి యింత పైకి వచ్చారు. దానికి స్ట్రాటజీ ఏది? ఏ రకంగా రాగలిగారని ' చెప్పారు. అంతే తప్ప, ఇంత తక్కువ సమయంలో ఎలా రాగలిగారు? అదే అందరికీ అదే పాలసీ ఎడాప్ట్ చేస్తే బాగుంటుందని అన్నారు.

రెండవది గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారి గురించి మీకు కాదు, వారి గురించి ఈ రాష్ట్రమంతటికీ తెలుసు. వారికి ఎన్ని ఎకరాల భూమి వుంది? వారు చేసే దానధర్మాలేమిటి? వారి ఫాదర్ గాని, మదర్ గాని చేసినటువంటి సోషల్ సర్వీసు ఏమిటి అన్నది అందరికీ తెలుసు (తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం) మీరు కాదు చెప్పేది. ఈ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి గారి గురించి తెలుసు. వారు కాదండీ చెప్పేది . ఈ రోజు రాష్ట్ర ప్రజలు చెబుతున్నారు. వాళ్ల మదర్ చేసినటువంటి సర్వీసెస్ సార్, ఎన్నో హాస్పిటల్స్ ఓపెన్ చేసి , ఫ్రీ మెడికల్ సర్వీస్ యిచ్చారు. (గౌ. డా. జనార్దన రెడ్డి గారిని ఉద్దేశించి) మీరు చేశారా డాక్టరుగా చెప్పండి? మీరు డాక్టరుగా మీ హాస్పిటల్‌లో, మీ నర్సింగ్ హోంలో ఏ రోజైనా ఫ్రీ సర్వీసు చేశారా చెప్పవలసిందిగా తమరి ద్వారా వారిని అడుగుతున్నా. ఈ రోజు వ్యక్తగత విమర్శలు ముఖ్యం కాదు. ఈ రోజు ఈ డ్రాట్ మీద నిర్మాణాత్మకమైన సజెషన్సు చేయండి. డెఫి నెట్‌గా ఈ ప్రభుత్వం రియాక్టు అవుతుందని తెలియజేస్తున్నాను.

డా. నాగం జనార్దన రెడ్డి : సార్, నేను ఒక్కటే సార్ అనేది. రఘువీరా రెడ్డి గారు ఏమి మాట్లాడారు సార్? కరువు గురించి రిప్లై యిస్తూ రఘువీరా రెడ్డి గారు మాట్లాడారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : పిఆర్‌పి నుంచి ఎవరు మాట్లాడతారండీ?

ఉ.11.00

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు: వారు మాట్లాడేప్పుడు మైక్ ఎందుకు కట్ చేయలేదు? స్పీకర్‌గా ఉండి ఇదేమి పద్ధతి?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా, మా సభ్యుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

SRI VATTI VASANT KUMAR: Sir, I am on Point of Order.

MR. DEPUTY SPEAKER: Please sit down.

డా. ఎన్. జనార్దనరెడ్డి: సర్, వారికి ఒక న్యాయం, మాకు ఒక న్యాయం పెట్టవద్దు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: అందరికీ ఒకటే న్యాయం.

డా. ఎన్. జనార్దనరెడ్డి: చాలా దారుణం, వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడవచ్చు. నా హాస్పటల్‌లో ఫ్రీ సర్వీస్ చేసింది ఉందా, లేదా అనేది నా కాన్‌స్టిట్యుయెన్సీ ప్రజలను అడిగితే చెబుతారు. ఈ మంత్రికి ఏమి తెలుస్తుంది?

మిస్టర్ డెప్యూటి స్పీకర్: దానిగురించి ఇంకో సందర్భంలో చర్చ పెట్టుకోవచ్చు. Please go on to the Drought.

డా. ఎన్. జనార్దనరెడ్డి: ఇద్దరి ఆస్తులపైనా విచారణ చేయించండి, దమ్ముంటే చేయించండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మీరు కూర్చోండి, మీరు అట్లా మాట్లాడుకుంటూ పోతుంటే ఎట్లా? That is not correct. పి.ఆర్.పి. తరపున ఎవరు మాట్లాడతారో మాట్లాడండి.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, మాట్లాడనీయండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: అట్లా మాట్లాడితే ఎట్లా? I am not going to allow you like this? That is not correct. I am giving opportunity to all the Members.

డా. ఎన్. జనార్దనరెడ్డి: మేము ప్రధాన ప్రతిపక్షం. ఈరోజు 92 మంది శాసనసభ్యులము ఉన్నాము. మా నోరు నొక్కే ప్రయత్నం చేయవద్దు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: జనార్దనరెడ్డిగారూ, సభ్యుల గౌరవం ఎట్లా కాపాడాలో నాకు బాగా తెలుసు. నేను ప్రత్యేకంగా చాలాసార్లు మనవిచేశాను, అయినాగాని మీరు వినటం లేదు. I am

not yielding on this point. దయచేసి కూర్చోండి. If you want to confine to the subject and want to conclude, I will give you the mike.

డా. ఎన్. జనార్దనరెడ్డి: సర్, ఈ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్ట్‌లో క్లియర్‌గా సోషల్ ఆడిట్‌గురించి మెన్షన్ చేశారు. యాక్ట్‌లో మెన్షన్ చేసిన సోషల్ ఆడిట్‌గురించి ఈనాడు చదివి వినిపిస్తాను, "The Gram Sabha shall conduct regular social audits of all the projects under the scheme taken up within the Gram Panchayat. The Gram Panchayat shall make available all relevant documents including muster rolls, bills, vouchers, measurement books, copies of sanction orders and other connected books of accounts and papers to the Gram Sabha for the purpose of conducting social audit." రాష్ట్రంలో ఎక్కడైనా, ఏ గ్రామ పంచాయితీలోనైనా రికార్డ్స్ ఉన్నాయా? ఈనాడు ఈ రాష్ట్రంలో ఈ పథకం పూర్తిగా అవినీతిమయం అయిపోయింది, ఈ ఉపాధి హామీ పథకం పూర్తిగా అవినీతిమయం అయిపోయింది. మా నియోజకవర్గంలో ఏవిధంగా లక్షల రూపాయలు భోంచేశారో మీద్వారా ప్రభుత్వానికి క్లియర్‌గా పంపించాను. ఈరోజు ప్రభుత్వ అధికారులు తప్పులు చేస్తున్నారని అంటున్నారు. కాదు, దాని వెనుక లీడర్స్ ఉన్నారు. వారిని పట్టుకోవాలి, వారిని శిక్షించాలి. అధికారులమీదకు నెట్టవద్దు. పేద ప్రజలకోసం, కూలీలకోసం ఉద్దేశించబడిన ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యంచేసి డబ్బు కాజేస్తున్నారు. దీనిని ఎదుర్కోవటానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలియచేయాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

డ్రింకింగ్ వాటర్ సమస్యగురించి మీకు తెలియంది ఏముంది? వాటర్ టేబుల్ క్రిందికి పడిపోయింది. వాటర్ టేబుల్ పడిపోయినప్పుడు డ్రింకింగ్ వాటర్‌లో ఐరెన్, ఫ్లోరైడ్ కంటెంట్ పెరుగుతాయి. ఈ రాష్ట్రంలో ఎన్ని డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ డిఫంక్ట్ అయ్యాయో ముఖ్యమంత్రిగారు మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు, ఎన్ని బోర్లు ఎండిపోతున్నాయో ఇవ్వలేదు. రైతులు వారి పంటను విడిచిపెట్టుకుని, ఏదో ట్రాన్స్‌పోర్టేషన్ చేస్తామని అంటున్నారు, అది కరెక్ట్ కాదు. అవసరమైన చోట్ల బోర్‌వెల్స్ వేయాలి. ట్రైబల్ ఏరియాస్‌లో ఇబ్బందులు ఉన్నాయి. దానిపైన దృష్టి పెట్టాలి.

అగ్రికల్చర్ మంత్రిగారు అగ్రికల్చర్ సబ్జక్ట్‌ను పదిలి మొత్తం మాట్లాడారు. ఆయన మాట్లాడవలసినది Contingency Agriculture Production Plan. అధ్యక్షా, ఛాప్టర్–5 ఒక్కసారి పరిశీలించండి. ఎంత ఎక్స్‌టెంట్ ఎండిపోయింది, ఎంత పంటకు నష్టం జరిగింది, ఎన్ని ఎకరాలలో పంట వేశారు, ఈ రాష్ట్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులు ఏమిటి? అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే అప్పుచేసి పిల్లలకు పెళ్లిళ్లు చేసి కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటున్నారు. ముఖ్యమంత్రిగారూ, బిడ్డలకు పెళ్లి చేయకుండా ఎవరూ ఇంటిలోనే ఉంచుకోరు, పెళ్లి చేస్తారు. పంట పండినతరువాత

అప్పు తీరుద్దామనే ఉద్దేశ్యంతో అప్పు తీసుకుంటారు. పంట పండక, ఆ అప్పు తీర్చలేని పరిస్థితి వచ్చి ఆత్మహత్య చేసుకుంటున్నారు. మీ అధికారులు తప్పు చేస్తున్నారు. చదువులకోసం అప్పు చేస్తున్నారని చెబుతున్నారు. చదివించకుండా ఇంట్లో కూర్చోపెట్టుకుంటారా? అప్పులు తీర్చేది పంట పండిన తరువాతే కదా? ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ ఆత్మహత్యలు ఏవైతే ఉన్నాయో అవి పంట ఎండిపోయినందుకు తప్ప వేరే అప్పులవల్ల కాదనే విషయం మనవిచేస్తున్నాను. అదేవిధంగా, "Arranging seed for short duration varieties on 50% subsidy. అధ్యక్షా, దానిగురించి మాట్లాడారా? Arranging plant protection chemicals on 50% subsidy. దానిగురించి మాట్లాడారా? నేను మాన్యువల్‌నుండి మాట్లాడుతున్నాను. Arranging fertilizers on 50% subsidy. దానిగురించి మాట్లాడారా? అధ్యక్షా, అగ్రికల్చర్‌గురించి మంత్రిగారు ఒక్క విషయం మాట్లాడారా? మమ్మల్ని, మా నాయకుడిని నిందించటానికే ఆ మైక్‌ను ఉపయోగించుకున్నారు తప్ప ఆయన చేసింది ఏముంది? అగ్రికల్చర్ మంత్రి నిన్న ఊరికిపోయి పొలం చూసుకుని వచ్చారు. అగ్రికల్చర్ మంత్రిగా చేసింది రాష్ట్రానికిగాని, నీ ఇంటికోసం చేయలేదనే విషయాన్ని మంత్రిగారు గుర్తుంచుకోవాలని మనవిచేస్తున్నాను.

ఎసెన్షియల్ కమోడిటీస్ విషయానికి వస్తే కరువులో ఎసెన్షియల్ కమోడిటీస్ ఏముంటాయి సర్? నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఏదో బటన్ త్రొక్కవద్దని అన్నారు, అది ఏ బటనో నాకు అర్థంకాలేదు. పానిక్ బటన్ అంటున్నారు. చెక్కర ధర ఇంకా పెరుగుతుందని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఏదైనా ఉంటే మీరు యాక్షన్ తీసుకోవాలి, మీరే పెరుగుతాయని చెప్పిన తరువాత బ్లాక్‌మార్కెటర్స్ మరింత హోర్డింగ్‌చేసి ఈ ప్రజలను దోపిడీ చేయరా? 14 లక్షల 54 వేల టన్నుల కందిపప్పు ఈరోజు పండినప్పటికీ అది ఎక్కడకుపోయిందో ఎవరికీ తెలియదు. అంతా బ్లాక్ మార్కెట్‌కు పోయింది. 142 లక్షల మెట్రిక్ టన్నుల రైస్ పండినా బ్లాక్‌మార్కెట్‌కు పోయింది. ఇష్టం వచ్చినట్లు ధరలు పెరుగుతున్నాయి. ఈరోజు చెక్కర ధర పెరుగుతోంది. ఈ రోజు ప్రతిదాని ధరలు పెరుగుతున్నాయి. ఈ పానిక్ బటన్ నొక్కే పని మానండి. 2003, 2004లో పాదయాత్ర చేసినప్పుడు మనం ఎన్ని బటన్‌లు నొక్కుకుంటూ పోయాము సర్. వీరు సరిపోక సోనియాగాంధీగారిని తీసుకువచ్చి బటన్ నొక్కించారు.

హెల్త్ మినిస్టర్‌గారు ఏమీ చెప్పలేదు. నా ప్రాక్టీస్‌గురించి మాట్లాడుతున్నారు. Health is also one of the important subjects in this document. పాపం అది మరచిపోయారు. మాల్‌న్యూట్రిషన్ ఉన్నది. దానికోసం స్పెషల్ క్యాంప్స్ ఆర్గనైజ్ చేయాలి. రాష్ట్రంలో స్వైన్‌ఫ్లూ వచ్చింది. రకరకాల క్రొత్త రోగాలు ఈ ప్రభుత్వ హయాంలో వస్తున్నాయి. చికెన్‌గున్యా, డెంగ్యూ, ఇప్పుడు స్వైన్‌ఫ్లూ వచ్చింది. పాత మలేరియా, గిలేరియావంటివన్నీ లేచి కూర్చున్నాయి. ఈరోజు ఈ వ్యాధులన్నీ రాష్ట్రంలో విలయతాండవం చేస్తున్నాయి. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కాస్తా అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మారే పరిస్థితి వచ్చింది. కరువుతో మరిన్ని దుష్పరిణామాలు వస్తాయి. పేదప్రజల

పిల్లలు మాల్‌న్యూట్రిషన్‌తో చనిపోతారు. మా జిల్లాలో పశువులకు మేత లేదు. రూ.3,000 ఉండే ట్రాక్టర్ మేత ఈరోజు రూ.16,000 అయినది. ఆరోజే ఈ విషయం జిల్లాపరిషత్ డి.డి.ఆర్.పి. మీటింగ్‌లో చెప్పాను. ఈరోజువరకు ప్రభుత్వం మేలుకోలేదంటే కారణం ఏమిటి? ప్రభుత్వానికి ఫాడర్‌కూడా ప్రొక్యూర్ చేయలేని దుస్థితి దాపురించినది. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ.11.10

సార్, పశువులను అమ్ముకుంటున్నారు. తమ ప్రాణాలతో సమానంగా చూసుకుంటున్న పశువులను అమ్ముకుంటున్న దుస్థితి వచ్చింది. ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం వల్ల రైతులు ఈ రాష్ట్రంలో చాలా విధాలుగా బాధలు పడుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు మొన్న వెళ్లినప్పుడు రైతులు తమ పిల్లలను కూడా అమ్ముకుంటున్న దుస్థితి కనపడిందని చెప్పారు. నేను చాలా బాధతో చెబుతున్నాను తప్ప వేరే విధంగా అనుకోకండి. కరువును ఏ విధంగా కంట్రోల్ చేస్తారో, ఏ విధంగా రైతులను ఆదుకుంటారో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక చెప్పలేదు సార్.....

(అధికార పక్షం వైపు నుంచి కొన్ని వ్యాఖ్యానాలు వినిపించాయి)

బాగున్నాయా సార్ ఇవి? మా దయాకర్ రావ్ గారినైతే సస్పెండ్ చేశారు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: కంప్లీట్ చేయండి.....

డాక్టర్ నాగం జనార్థన రెడ్డి: సార్, మీరు దయచేసి మంత్రులు ఏదంటే అది అనకుండా చూడండి. ఈ మంత్రులు తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడి సభా సమయం తినేస్తున్నారు. మేమేమైనా ముఖ్యమంత్రి గారికి స్టీలు ఫ్యాక్టరీలు ఎలా వచ్చాయి? సిమెంట్ ఫ్యాక్టరీలు ఎలా వచ్చాయి? హైడల్ జనరేటెడ్ ప్లాంట్లు ఎలా వచ్చాయని అన్నామా?

MR. DY. SPEAKER : Janardhan Reddy garu, do you want clarification or not?

డా.నాగం జనార్థన రెడ్డి : ఇవ్వాళ లక్షల కోట్ల రూపాయల ఆస్తులు ముఖ్యమంత్రి గారు పెంచుకుంటే మేము వాటిని గురించి అడిగామా? ఎట్లా సార్ వీళ్లు మాట్లాడేది? పోయిన సంవత్సరం మా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి 31 మండలాలలో కరవుందని ప్రతిపాదనలు పంపించినా వాటిని మూలన పడేశారు. దానికి కూడా సమాధానం చెప్పాలని నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, కరవు మీద చర్చ ఆఖరుకి ఈ రోజుకైనా పూర్తవుతుందన్న ఆశాభావంతో నిన్నటి నుంచి ఎదురుచూస్తున్నాను. కాని రేపటికి పోస్ట్‌పోన్ అవుతుందేమో అనుకున్నప్పటికీ ఈ రోజే పూర్తవుతున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. నాలాంటి వాళ్లకు ఎలా అనిపిస్తుందంటే కరవు మీద చర్చ కరవు ఉన్నన్నాళ్లూ కొనసాగుతుందని, ఆ కరవు తీరిపోయినప్పుడే ఇక్కడ కూడా కరవు మీద చర్చ పూర్తి చేసి అప్పుడు కాని వేరే సబ్జెక్ట్‌కి వెళ్లరని నేను భయపడుతూ ఉన్నాను. కాని ఇవ్వాళ ఇది ఫినిష్ అయ్యేందుకు మార్గం సుగమం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు. ఈ పరిస్థితుల్లో నా మనోభావాలు చెప్పాలంటే ..... ఇక్కడ చర్చల సరళి పరిశీలిస్తుంటే, ఆకలితో నకనకలాడుతూ అన్నం పెట్టమని ఎదురు

చూస్తున్న వారికి ఏ ఫైవ్ స్టార్ హోటల్ నుంచి తెచ్చి పెడదామా అని ఆలోచిస్తున్నామని ఒకరు అంటుంటే ఫైవ్ స్టార్ హోటల్ నుంచి కాదు వారికి ఏ విధమైన ఫుడ్ ఐటమ్స్ తెచ్చిపెడితే వారి ఆకలి తీరుతుందో ఆలోచిస్తున్నామని మరొకరు అంటున్నారు. ఇవన్నీ కాదు. వారికి పేగులు మాడాలి, శోష వచ్చి పడాలి. అప్పుడు కాని వాళ్ల ఆకలి తీర్చడానికి కుదరదని టెక్నికల్‌గా కష్టమని చెప్పి అధికార పక్షం వారు టోటల్‌గా చూస్తూండిపోయారు. అయితే మలమలమాడుతూ ఎవరికి చెప్పుకోవాలో తెలియని వాళ్ల పరిస్థితిని చూస్తుంటే హృదయవిదారకంగా ఉంది. నేను 11వ తేదీన కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలం దేవకిపల్లె దగ్గర ఆగాను. అక్కడ కొంతమంది మహిళా రైతులు, కౌలుదారులు, ఇతర రైతులు కలవడం, వారితో పర్సనల్‌గా మాట్లాడటం జరిగింది. ఏమిటిది? మేమేం పాపం చేసుకున్నాము? మాకెవరూ సహాయం చేసే వారు లేరా అని వారెంతో బాధపడ్డారు. హృదయవిదారకంగా ఉంది వాళ్ల పరిస్థితి. వాళ్ల గురించి కొంచెం అనునయంగా మాట్లాడేవాళ్లు కనపడితే చాలు కాళ్లమీద పడిపోయి తమ బాధలను వెళ్లగక్కుతున్నారు. వరి పంటకు ఎకరానికి ఐదారు వేల రూపాయల వరకు, పత్తి పంటకు రు. పది వేల వరకు, మధ్యస్తంగా జొన్న పంట వేయాలంటే రు. మూడు నుంచి ఐదు వేల వరకు ఖర్చవుతుందని, దాని కోసం తమ భార్యల పుస్తెలు అమ్ముకొని, ఇళ్లు, పొలాలు తాకట్టుపెట్టుకొని రుణాలు తెచ్చి భూమి మీద పాతిపెడితే చాలా దారుణంగా తయారైంది మా పరిస్థితి అని వాళ్లు వాపోయారు. మాకే కాదు మా పశువులు తాగడానికి కూడా నీరు లేదని వాపోతున్నారు. ఎంత హృదయవిదారకంగా వాళ్ల పరిస్థితి ఉందంటే సత్వరంగా ఏదైనా చర్యలు తీసుకోకుండా ఎందుకండీ ఈ చర్చలు అనిపిస్తుంది నాకు. జనరల్ ఎలక్షన్స్ జరిగే పరిస్థితులున్నప్పుడు కూడా అధికార పక్షం వారు జరిపే చర్చలు కాని, సహాయక చర్యలు కాని ఇంత నత్తనడకన ఉంటాయా? మొన్న జరిగిన ఎన్నికల్లో అధికార పక్షం వారు అవసరముందా లేదా, అది అతవ్యవసరమైనదా కాదా అని ఆలోచించకుండా కేవలం ప్రచారం కోసం రు. పది వేల కోట్ల ప్యాకేజీని ప్రకటించారు.

(ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు శ్రీ పి. విశ్వరూప్ జోక్యం చేసుకొని క్లారిఫికేషన్స్ అడుగుతున్నారా లేక చర్చ చేస్తున్నారా అని వ్యాఖ్యానించారు.)

నేను చెప్పేదేమంటే అలా ప్రకటించడమనేది అత్యవసరమైన వాటికి ప్రకటించి వుంటే చాలా అనందంగా ఉండేది. ఇప్పుడు అట్లాగే ఎందుకు ప్రకటించలేదు? కరువు బాధితులకు అవసరమైన చర్యలన్నీ సత్వరంగా తీసుకోవాలి. దీనికి టెక్నికల్ సమస్యలంటూ ఎందుకు ఎదురు చూస్తున్నారు? మిగతా రాష్ట్రాల వారు తమ రాష్ట్రాలను కరువు రాష్ట్రాలుగా ప్రకటించుకున్నాయని, మీ రాష్ట్రం సంగతి ఏమిటని కేంద్రం మనల్ని అడిగే వరకు మనం సమాధానం పంపడానికి, కేంద్రం నుంచి సహాయక చర్యలను తీసుకురావడానికి మనం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో నాలాంటి వారికి డౌట్ కలుగుతుంది. ఎంత బాధగా అనిపిస్తుందంటే పశువులు తినడానికి మేత ఏమీ లేక వాటికోసం తమ పొలాల్లో ఉన్న అరకొర ఎండిపోయినని కోసి పెడుతున్నారు. జొన్న కంకులు పశువులకు వేయకూడదు. అది ప్రమాదం. కాని మహబూబ్‌నగర్ జిల్లాలో లేతగా ఉన్న జొన్న పంట(నాము) పశువులకు మేతగా వేయడం వల్ల విషపూరితమై రెండు ఎద్దులు చచ్చిపోయాయి. అది చూసి ఏమీ చేయలేని పరిస్థితిలో రైతు అక్కడే ఉరేసుకుని చచ్చిపోయాడు. ఇది తెలిసిన అతని భార్య ఇంట్లో పురుగుల మందు తాగి చనిపోయింది. కొన్ని గంటలలో జరిగిన ఈ సంఘటన చూసిన ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. అలాంటి వారికి సహాయం చేయడానికి ఎందుకు మనలో కదలిక రావడంలేదు? దిక్కు తోచని అయోమయ పరిస్థితుల్లో రైతాంగం అనేక బాధలు పడుతుంటే చనిపోయినవారికి సహాయం చేయాలా, లేదా అనే మీమాంసతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. రైతులు అప్పులుచేసి పంటలు వేసుకొని, ఆ పంటలు చేతికి రాక, అప్పులు తీర్చలేక అగమ్యగోచరమై గందరగోళ పరిస్థితుల్లో ఉన్నవారికి ఏరకంగా

సమాధానపరచగలం? ఏ విధంగా అనునయపరచగలం? ఏ విధంగా ఆర్థిక సహాయం చేసి వారి ఆర్థిక భారాన్ని తగ్గించగలం? మానవీయ కోణంలో మనం కొన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. మనకు అనగా సభకు శని, ఆదివారాలు సెలవులే కాబట్టి కనీసం ఇక్కడున్న మంత్రులు ఆయా ప్రాంతాలకు వెళ్లి వారికొక భరోసా, ధైర్యం, ఆత్మస్థైర్యం కల్పించే ప్రయత్నం చేయాల్సిన అవసరముంది. అలా చేయడానికి ఎలాంటి డబ్బు అవసరం లేదు. ఎలాంటి ప్యాకేజి అక్కరలేదు. ఏరకమైన పర్మిషన్ కూడా అక్కరలేదు. హృదయం ఉంటే చాలు ప్రభుత్వం తమకు సహాయం అందిస్తుందని ముందుగా వెళ్లి వారికి చిన్న భరోసా ఇస్తే చాలు. వారిలో భయందోళనలు తగ్గి కొంత భరోసా కలగడానికి అవకాశముంటుంది. అది ఇవ్వడానికి ఎందుకు సంశయిస్తున్నారు? మీరు ధైర్యం చేసి ఎందుకు వెళ్లలేకపోతున్నారు? ఇక్కడ ప్రధానమైన నా అభ్యర్థన ఏమిటంటే ఇప్పటికైనా త్వరగా వెళ్లాలి, వెళ్లి మేం ఆదుకోవడానికి ముందుంటామని చెప్పాలి. అలా వెళ్లేందుకు మేము(ప్రతిపక్ష పార్టీలు) మీకు అవకాశం ఇవ్వాలి. అలా వెళితే సమస్యలు ఒక కొలిక్కి వస్తాయి. దానిని త్వరగా తెమిలిస్తే, ఇవన్నీ ఒక కొలిక్కి వస్తే మనం ఇవన్నీ సాధించగలిగితే వారిలోఉన్న భయాందోళనలు తగ్గి మమ్మల్ని ఆదుకుంటారన్న నమ్మకం వారికి కలుగుతుంది. అలాగని చెప్పి నత్త నడకలా ఉండకూడదు. ఎదుటివారు ఏమి చెప్పినా, చెవిటివారి ముందు శంఖం ఊదినట్లుగా ఉండకూడదు. నేను చాలా సుదీర్ఘంగా మాట్లాడవచ్చు. కాని గౌరవసభ్యులు చాలా మంది మాట్లాడారు. గత యాభై సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా కరవు వచ్చిందని ముఖ్యమంత్రిగారే ఒప్పుకున్నారు.

ఉ.11.20

అలాగే వారే ఒక మాట అన్నారు. 75 లక్షల హెక్టార్లలో పంట వేయడం పరిపాటి, ఇప్పుడు ఈ వాతావరణం సహకరించకపోవడంతో 38 లక్షల హెక్టార్లలో మాత్రమే పంటలు వేశారు, అందులో 25 లక్షల ఎకరాలలో పంటలు ఎండిపోయాయి, ఇదే పరిస్థితి గనుక కొనసాగితే మిగతా పంటలు కూడా లేకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అంటే టోటల్‌గా దారుణమైన కరవు వుంది. దీని మూలంగా పశువులకు గ్రాసం లేకుండా పోతోంది. పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. పశువులను పోషించలేక వాటిని కబేళాలకు పంపించవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. పశువులను మనం పశువులని అంటాం గానీ ఆ పశువులతో ఎటాచ్‌మెంట్ ఏర్పడి వాటినే తమ బిడ్డలుగా చూసుకుంటున్న ఫ్యామిలీలు రాష్ట్రంలో ఎన్నో వున్నాయి. అటువంటి తమ బిడ్డలను కబేళాలకు పంపించవలసిన పరిస్థితి ఏర్పడిందని వారందరూ బాధ పడుతున్నారు. వారిని ఎలా ఆదులోవాలో ఆలోచించాలి. ఎంతమంది చనిపోయారనే విషయంపై రకరకాల భిన్నాభిప్రాయాలున్నాయి. వాళ్లు మాట్లాడుతూ 70 మంది దాకా చనిపోయినట్లుగా చెప్పారు. కాదు, మా లెక్కల ప్రకారం 48 మంది చనిపోయారు, అందులో 28 మంది రైతులు మాత్రమే ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వం వారు అంటున్నారు. అంటే ఎంతమంది చనిపోతే మనలో కదలిక వస్తుంది? ఒక ప్రాణమైనా, రెండు ప్రాణాలైనా అవి ప్రాణాలే కదా ! ఏ స్థాయిలో మరణాలు సంభవిస్తే మనం రంగంలోకి దిగడానికి దోహదపడుతుంది? ఇంకా ఎంతమంది చనిపోవాలి? ఇంకా ఏమేరకు నష్టం వాటిల్లాలి, ఎంత నిర్వీర్యం అయిపోవాలి? మీనమేషాలు లెక్కపెట్టకుండా ప్రభుత్వం ఏదో ఒక విధంగా ముందుకెళ్లి రాష్ట్రంలో కరవు బారిన పడిన వారందరినీ రక్షించాలని మా కోరిక .

అధ్యక్షా, ఏది మాట్లాడినా సరే తిరిగి అందరు మాట్లాడిందే మాట్లాడవలసి వస్తోంది. నేను ప్రత్యేకించి కొత్తగా మాట్లాడేదేమీ వుండదు. పత్రికల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, మిగతా గౌరవ సభ్యులు మాట్లాడినా అందరికీ విషయం సుస్పష్టంగా తెలుసు . మేము ఎస్వరమూ మాట్లాడకపోయినా సరే, ప్రభుత్వానికి ఈ విషయాలన్నీ తెలుసు . అందుకని మేము పెట్టే డిమాండ్స్ ఏమంటే – రాష్ట్రాన్ని తక్షణమే కరవు రాష్ట్రంగా ప్రక

టించాలి. రాష్ట్రంలో కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి తక్షణమే కేంద్రం నుంచి ఒక ప్యాకేజీ తీసుకరావాలి, అది కనీసం రూ.10వేల కోట్లయితే సబబుగా ఉంటుందని చాలా మంది నిపుణులు చెబుతున్నారు. పంట నష్ట పోయిన రైతులకు, అలాగే కౌలుదారులకు కూడా నష్టపరిహారం అందజేయాలి. ఎకరానికి రూ.10 వేల చొప్పున ఇవ్వవలసిన అవసరం వుంది. అలాగే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులకు ఉచితంగా అందజే యాలి. ఈ సీజనులో రుణాలు పొందిన వారికి రుణ మాఫీ చెయ్యాలి. తిరిగి వారికి కొత్త రుణాలు అందజే యాలి. తక్షణమే ఉచితంగా పశుగ్రాసం సరఫరా చేయాలి. పనిలేని రైతు కూలీలందరికీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పనులు కల్పించే వెసులుబాటు చూడాలి. కరవు ప్రాంతంలో అదనంగా పెన్షన్లు ఇవ్వాలి. ఆ పెన్షన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలకు పెంచాలి. మద్దతు ధర ఈరోజు ఒక వంద రూపాయలు పెంచా మని చెబుతున్నారు. రూ.850 నుంచి రూ.950 లు అనుకుంటే అందులో ఒక చిన్న మతలబు వుంది. బోనస్ రూ.50 లు వుంది, ఆ బోనస్‌ను ఇప్పుడు తీసేశారు. అంటే కేవలం రూ.50 లు మాత్రమే పెంచడం వల్ల రైతులకు ఒరిగేదేమీ లేదు, రైతులు లాభపడేదేమీ లేదు. కాబట్టి ఆ బోనస్ కూడా ఉంచాలి. యం.యస్. స్వామినాథన్ గారి సిఫారసుల ప్రకారం రాబోయే భవిష్యత్తులో వెయ్యి రూపాయలకు తగ్గకుండా ఇవ్వాలి. గతంలో రెండేళ్ల క్రితం సియం గారు కూడా ప్రామిస్ చేశారు, ఏదేమైనా సరే వెయ్యి రూపాయలు వచ్చేలా చూస్తామని. దాన్ని వారు చిత్తశుద్ధితో అమలు చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను. త్వరితగతిన ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవా దాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈటెల రాజేందర్ (మాజూరాబాద్): అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు నిన్న ఒక గొప్ప మాట వినిపించడం జరిగింది, మూలిగే నక్క మీద తాటిపండు పడినట్లుందని. 50 సంవత్సరాల చరిత్రలో ఇంత భయంకరమైన కరవు ఎప్పుడు చూడలేదని, ఆ కరవులో విలవిలలాడుతున్న ప్రజానీకానికి ఈ సభ అండగా నిలబడాల్సిన సందర్భం, గంభీరంగా పార్టీలకు అతీతంగా అందరమూ కలిసికట్టుగా దీన్ని ఎదుర్కోవాలని చెప్పిన మాటలు విన్న తర్వాత, చాలా పాజిటివ్‌గా ముఖ్యమంత్రిగారు స్పందించినట్లుగా మేము భావించాం . అధ్యక్షా, విషయాలు తెలియవని నేను భావించడం లేదు. ఇక్కడ వున్న సభ్యులందరమూ కూడా అనుని త్యమూ ప్రజలలో వున్న వారమే. కాబట్టి తెలిసిన దాన్ని నిజాయితీగా ఒప్పుకుని పరిష్కరించే ప్రయత్నం చేయ కపోతే నేరం అవుతుంది. నా బాధేమంటే, ఈరోజు ఇన్ని సమస్యలు చర్చించిన తర్వాత ... ఆకలితో మలమల మాడుతున్న రైతాంగం కోసం ఒక పూటైనా టైము వెచ్చించి వారి కోసం తీర్మానాలు చేసి – మేము మీకు అండగా వుంటామనే మెస్సేజ్ పంపితే చాలా గొప్పగా వుంటుంది . కానీ ఇన్ని మాటలు చెప్పిన తర్వాత నిన్న స్వయంగా ముఖ్యమంత్రిగారు – మాకు అధికారులతో మీటింగు వుందని చెప్పి, ఇన్ని సంవత్సరాల అనుభవం వున్న వారే ఈ సభకు ఇవ్వవలసినటువంటి గౌరవం ఇవ్వలేదనే భావన నేను వ్యక్తం చేస్తున్నాను. ఎవరు అధికా రంలో వున్నా ఈ సభ, మర్యాదలు, విలువలు, డ్యూటీలు ఇవన్నీ శాశ్వతమైనవి కాబట్టి వాటిని మాత్రం కించప రచద్దని మనవి చేస్తున్నాను.

వారు చెప్పినట్లుగా ఇప్పటికే భయంకరమైన రెసిషన్ వుంది. ఆర్థికమాంద్యంతో విలవిల లాడుతున్న సందర్భం . మూతపడుతున్న కంపెనీలు, గల్ఫ్ దేశాల నుంచి వెనక్కి వస్తున్న కూలీలు కావచ్చు, పట్టణాలలో ఇప్పటికే రెసిషన్ ప్రభావంతో కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్ లేక వలస కూలీలకు అన్నం దొరకని పరిస్థితులు కొనసాగు తున్న ఈ సందర్భంలో, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి తప్ప బయటకు పోయే ఆస్కారం లేకుండా పోతున్న

ఈ సందర్భంలో, బాధ్యతాయుతంగా మనం వ్యవహరించవలసిన సందర్భం మాత్రం ఆసన్నమైందని ఈ సంద ర్భంగా మనవి చేస్తున్నాను.

తాగునీటి కోసం జిల్లాకు ఒక కోటి రూపాయలు ఇస్తామని నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. 2004 లో మేము వున్నాం, స్వయంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలుసు, ఒక్క కరీంనగర్ జిల్లాకే రూ. 56 కోట్లు ఇచ్చి ఆదుకున్న పరిస్థితి వుంది. Sky is limit, మీరు భయపడకండి, కరవును ఎదుర్కొనే ప్రయత్నం చేయాలి. తాగునీటి కోసం కటకటలాడవద్దు అని వారే స్వయంగా చెప్పి రూ. 56 కోట్లు ఒక్క జిల్లాకే ఇచ్చిన సందర్భం వుంది కాబట్టి నేను మనవి చేస్తున్నాను. మా మొదటి డిమాండ్ ఏమంటే – మీరు ఇచ్చే ఒక కోటి రూపాయలు ఒక మండలానికి కూడా సరిపోదు కనుక జిల్లాకు కనీసం రూ. 500కోట్లు తాగునీటి కోసం కేటా యించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. రెండు – పశుగ్రాసం కోసం క్యాటిల్ క్యాంపులు పెడుతున్నా మని చెప్పారు. జిల్లాల వారిగా మంత్రులు, కలెక్టర్ల ఆధ్వర్యంలో అందరితో మీటింగులు పెట్టి ఎక్కడికక్కడ పశు వులు కబేళాలకు తరలిపోకుండా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలి. మూడు – ఈ కరవు వల్ల ఒక్క సంపత్స రానికే భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. వాల్టా చట్టం వుంది. దీని ప్రకారం కొత్తగా బావులు తవ్వడానికి ఆస్కారం లేదు. కొత్తగా బోర్లు వేయడానికి ఆస్కారం లేదు. కొత్తగా కొట్లాటలు అవుతున్నాయి. ఇది చాలా సీరియస్ విషయం . ఎవరైనా బావులు డీపెనింగ్ చేయడానికి ప్రయత్నిస్తే, తక్కువ లోతున్న బావి రైతు చేత కాక, డీపెనింగ్ చేయవద్దని అడ్డువడుతూ ఈరోజు పోలీసు స్టేషన్లలో కేసులు పెడుతున్న పరిస్థితి వుంది. ఈ వాల్టా చట్టం ఉండకూడదని నేను చెప్పడం లేదు. బావులు, బోర్లల్లో నీళ్లు తగ్గిపోయినపుడు డీపెనింగ్ చేసుకోవ డానికి ఈ చట్టం వల్ల సాధ్యపడదు కాబట్టి దాన్ని ఏవిధంగా ముందుకు కొసాగించాలో ఆలోచన చేయాలి. ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీము క్రింద ఈ బావులు, బోర్ల డీపెనింగ్‌ను ఎలా చేయాలని తమరిద్వారా ప్రభు త్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ఈ కరవు మూలంగా పశుగ్రాసం ధరలు పెరిగే ప్రమాదం వుంది, దానిపై కూడా దృష్టి సారించవలసిన అవసరం వుంది. నిన్న హాస్టల్స్ గురించి చర్చించుకున్నాం . విద్యార్థులు ముక్కిన బువ్వ, నీళ్ల చారు తింటున్నారు కాబట్టి, ఈ కరవులో ధరలు పెరిగిపోయే ప్రమాదం వుంది గనుక, మెస్ ఛార్జీలను కనీసం ఈ కరవు సమయంలోనైనా పెంచి ఆ విద్యార్థులను ఆదుకోవాలని తమరి ద్వారా ప్రభు త్వాన్ని కోరుతున్నాను. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ గురించి మీకు తెలుసు, రాష్ట్రంలో 24 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ వుంటే, అందులో 16 లక్షల నుంచి 17లక్షల కనెక్షన్స్ వరకు ఒక్క తెలంగాణా ప్రాంతంలోనే వున్నాయి. ముఖ్యమంత్రిగారు నిన్న చెప్పారు, 230 మిలియన్ యూనిట్లని చెప్పారు. ఈరోజు మొత్తం ఎక్క డికక్కడ కుప్పకూలిపోతున్నాయి. మోటర్లన్నీ కాలిపోతున్నాయి . ఎక్స్‌ట్రా సబ్‌స్టేషన్స్ గానీ, ఎక్స్‌ట్రా ట్రాన్స్‌ఫా ర్మర్స్ ఇచ్చి దయచేసి ఆ మోటర్లు కాలిపోకుండా చూడవలసిన బాధ్యత వుందని తమరి ద్వారా మనవి చేస్తు న్నాను.

ఉ.11.30

అదేవిధంగా ఏడు గంటలు ఇచ్చే కరంటు ఇంటరప్షన్సుతో ఇవ్వడం వల్ల చాలా కష్టం అవుతుంది. ఇంటరప్షన్సు లేకుండా ఇవ్వాలని, ఆ విధంగా పరిష్కరించాలని కోరుతున్నాను. పొలాల పనులు ఉంటాయి. ఉపాధిహామీ పథకం చేసుకుంటారు. పెద్ద పెద్ద గ్రామ మున్సిపాలిటీలలో కార్డులున్న వారికి కూడా పనులు కల్పించడం లేదు. ఇదెంత చట్టమైనప్పటికీ కోర్టులకు వెళ్లే పని కల్పించే పరిస్థితి తీసుకోవడం లేదు. చిన్న చిన్న పట్టణాలలో ఉన్న కూలీలకు పని కల్పించడం కోసం ఏ రకమైన చర్యలు చేపడతారు? ప్రత్యామ్నాయ పంటల కోసం ఈ రోజు రాయలసీమలో వేరుశెనగ కోసం ప్రత్యేక రీసెర్చ్ చేసి నాలుగు నెలల్లో పండే పంట పంద

రోజుల పరకు తగ్గించడం జరుగుతుంది. ఎప్పుడు కరువు వచ్చినా ప్రత్యామ్నాయ పంటల కోసం జొన్న, మొక్కజొన్న లాంటి పంటల మీద రీసెర్చ్ చేయాలని కోరుతున్నాను. కరువు మూడు, నాలుగు సంవత్సరాలు రాలేదు. రెండు నెలలు వర్షాలు పడకపోతే భూగర్భ జలాలు అడుగంటిపోయిన పరిస్థితి ఉంది. పంటలు పండని పరిస్థితి ఏర్పడింది. ఊర్లకు వెళ్లితే తాటి చెట్లు ఎండిపోతున్నాయి బిడ్డా బోర్లు వేయించమని అడుగుతున్నారు. ఈ భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండడం కోసం చెరువులను, కుంటలను బాగు చేయకపోతే అది సాధ్యం కాదు. పూడిక తీయించాలి. ఒక వర్షం పడితే అవన్నీ నిండిపోతున్నాయి. ఒకసారి కరువు వస్తే ఎండిపోతున్నాయి. ఈ భూగర్భ జలాలు పెరగాలంటే మైనర్ ఇరిగేషన్ ద్వారా యుద్ధ ప్రాతిపదికన స్లూయిస్, కట్టలు, మత్తల్లో పూడిక తీసి ఆదుకోవాలని కోరుతున్నాను. ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీము ద్వారా సాధ్యం కావడం లేదు. కాబట్టి పూర్తి స్థాయిలో అవడం లేదు. భూగర్భ జలాలు పెరిగితే దోబీఘాట్‌లు పెట్టనక్కరలేదు, పశువుల దొడ్లు నిర్మాణం చేయనక్కర లేదు, ఎక్స్‌ట్రా బోర్సు వేయనక్కర లేదు. బావులు డీఫంక్ట్ చేయవలసిన అవసరం లేదు. ఆ విధంగా చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. దయచేసి చిన్న నీటి రంగం కోసం ఎన్ని వేల కోట్ల రూపాయలైనా కేటాయించి చెరువులు, కుంటల మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నాను. అన్ని జిల్లాలను కరువు జిల్లాలుగా ప్రకటించి ఇంతకుముందు ప్రతిపాదించినట్టుగా బడ్జెట్‌లో ఐదు శాతం, పది శాతం సెపరేట్‌గా కేటాయించి పూర్తి స్థాయిలో ఆదుకోవాలని కోరుతున్నాను. దేశం మొత్తం కరువు వచ్చింది కాబట్టి అంతకంటే పెద్ద సమస్య ఏదీ లేదు. కాబట్టి కేంద్రం నుండి రు.10 వేల కోట్లు ప్యాకేజి అడగాలని, ఆ విధంగా ఒక తీర్మానం చేయాలని కోరుతున్నాను.

శ్రీవై.శ్రీనివాసరావు(గుర

జాల)ఃఅధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నాయో చర్చించుకుంటున్నాము. మనకు మంచినీరు ఎంత అవసరమో తెలుసు. మన రాష్ట్ర బడ్జెట్ లక్ష కోట్ల బడ్జెట్. పెద్దలు చెప్పినట్లుగా, పేరు గొప్ప ఊరు దిబ్బగా ఉంది. జిల్లాలో తీవ్రమైన మంచినీటి సమస్య వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు జిల్లాకు కోటి రూపాయలు ప్రకటించినట్లుగా పత్రికలలో చూశాము. అసెంబ్లీలో చేసిన ప్రకటనలో రు.10 కోట్లు అదనంగా డ్రింకింగ్ వాటర్ ఇస్తామన్నారు. మే, జూన్, జూలై మూడు నెలలు వర్షాలు రాలేదు. ఆగస్టు నెలలో ఉన్నాము. మే నెల నుండి ఈ రాష్ట్రంలో తీవ్ర నీటి ఎద్దడి ఉంది. జిల్లాల్లో ఎక్కడ చూసినా బోర్లు ఎండిపోతున్నాయి. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్సు ఎండిపోతున్నాయి. ఈ విషయమై ప్రభుత్వాన్ని చాలాసార్లు అడిగాము. జిల్లాల్లో డిఆర్‌సి మీటింగులలో ప్రభుత్వాన్ని అడిగాము. నిధులు కేటాయించాలని అడిగాము. మొన్న పద్నాలుగవ తేదిన గుంటూరు డిఆర్‌సి మీటింగులో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారితో పాటు, నలుగురు మంత్రులున్నారు. ఆ సమావేశంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. 16వ తేదిన నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా నీరు వదలి జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుతామని అన్నారు. 16 వ తేది అయిపోయింది. ఈ రోజు 21వ తేది వచ్చింది. అంటే ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకొని ప్రకటన చేసిన తరువాత దానిని దాటవేసిన పరిస్థితి ఉంది. జిల్లాలో బోర్లు ఎండిపోతే ఎక్కడా ఒక్క రూపాయి డబ్బులు కూడా కేటాయించలేదు. ప్రజలు వాటర్ ట్యాంక్సు, మంచినీరు అడుగుతుంటే రు.150లు వాటర్ ట్యాంక్సు పెట్టుకోండని అధికారులు ఇస్తుంటే ఎలా? రు.150లు ఇస్తే వాటర్ ఎలా పెట్టుకుంటారు? గ్రామాలలో 30 కి.మీ. దూరం వెళ్లి కృష్ణా నది నుండి మంచినీరు తెచ్చుకుంటున్నారు. పైప్‌లైన్సు వేయలేదు, మోటార్సు వేయలేదు, నీటి సమస్య ఎక్కడా పరిష్కారం కాలేదు. ఇంత తీవ్రమైన నీటి ఎద్దడి ఉంటే డబ్బులు కేటాయించకుండా ఈ సమస్యను ఎలా పరిష్కారం చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఎడమ కాలువ ద్వారా

కూడ నీళ్లు వదులుతామని అన్నారు. నల్గొండ ఖమ్మం జిల్లాల్లో నీటి ఎద్దడి ఉంది. ప్రకాశం జిల్లా, గుంటూరు జిల్లాలో నీటి ఎద్దడి పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం ఎలా చేస్తారు? జిల్లాకు కోటి రూపాయలు ఎలా సరిపోతాయి? కోటి రూపాయలతో మోటర్లు ఎలా ఇస్తారు? పైపు లైన్లు ఎలా ఇస్తారు? ట్రాన్స్‌పోర్టేషన్ ఎలా ఇస్తారు? సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్ ఎలా నింపుతారో చెప్పాలని కోరుతున్నాను. వినుకొండ, చిలకలూరిపేటలో ప్రతి ఒక్క నియోజక వర్గంలో ట్యాంక్లు పూర్తిగా ఎండిపోయాయి. చుక్క నీరు లేదు. నాగార్జున సాగర్ కుడి కాలువ విడుదల చేసి వాటన్నిటిని నింపాలని కోరుతున్నాను. ఎప్పుడో ఒకప్పుడు వర్షాలు పడకపోవు, వర్షాలు పడితే సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. జిల్లాల్లో ఉన్న నీటి ఎద్దడిని ఎప్పుడు పరిష్కారం చేస్తారు? దీని మీద ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్: అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్రం విపత్తులో ఉంది. ఈ సంక్లిష్టమైన పరిస్థితిలో పాలకపక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా ఈ విపత్తును పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. ఆర్థిక ద్రవ్యోల్బణం ఒకవైపు, నీటిఎద్దడి మరోవైపు అధిక ధరలు ఇంకోవైపు ఉన్నాయి. ఇటువంటి తీవ్రమైన పరిస్థితులలో రైతాంగం , గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ప్రజలు చాలా తీవ్రమైన ఆందోళనతో ఉన్నారు. ఇలాంటి సంక్లిష్టమైన పరిస్థితులలో మన నిండు శాసనసభలో ఉన్న 294 మంది శాసనసభ్యులకు కరువు ఉందనే విషయం తెలుసు.

ఉ.11.40

కరవును వారు, వీరూ ఎదుర్కుంటున్నారు. దీనిలో సందేహం లేదు. మంత్రులకు తెలుసు, ముఖ్యమంత్రిగారు కూడా స్వయంగా కరవు ఉందని ప్రకటించడం జరిగింది. మన రాష్ట్రాన్ని కరవు ప్రాంతంగా ఎందుకు ప్రకటించలేదు? మన పక్కనున్న రాష్ట్రాలకు సంబంధించిన వారు వారి వారి రాష్ట్ర శాసనసభలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపి నిధులు కోరుతుంటే మనం కోరే పరిస్థితి ఎందుకు లేదు? పైగా కరవును మేమే ధైర్యంగా ఎదుర్కుంటామని ఓవర్ కాన్ఫిడెన్స్‌తో ఈ ప్రభుత్వం ముందుకు పోతుందనే అనుమానం వస్తుంది. ఇది మంచిది కాదు. మనం మన శాసనసభలో కూడా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపిద్దాం. కేంద్ర ప్రభుత్వంనుంచి పది వేల కోట్ల రూపాయలను ఈ రాష్ట్రానికి కరవు నిధులుగా ఇవ్వవలసిన అవసరముంది. మన రాష్ట్రాన్ని కరవు ప్రాంతంగా ప్రభుత్వం తప్పకుండా ప్రకటించవలసిన అవసరముంది. దానికోసం తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశపెట్టాలి. లేదా ఈ సభ ముగింపు సందర్భంలో అయినా ఏకగ్రీవంగా తీర్మానం చేస్తామనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించవలసిన అవసరముంది. కరవు నివారణ పనులు విస్తృతంగా చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలి. పేదవారికి కరవు పెన్షన్లు ఇవ్వాలి. అధిక ధరలను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి. దొంగ నిల్వలు వెలికితీయాలి. ఆ విధంగా నిల్వ చేసినవారిమీద ఉక్కు పాదం మోపవలసిన అవసరముంది.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ ఇ.దయాకరరావు, డా.ఎస్.వేణుగోపాలచారి సభలో రెవిన్యూ మినిస్టర్, ముఖ్యమంత్రి లేరని చెప్పసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మంత్రులున్నారు, మీరు కూర్చోండి. మల్లేష్ గారూ మీరు మాట్లాడండి. Dayakar Rao garu, Please don't disturb the proceedings. గౌరవసభ్యులు మాట్లాడుతుంటే ఎందుకు ఇంటర్వీన్ అవుతారు?

(మంత్రులు శ్రీ వట్టి వసంతకుమార్, శ్రీ కె. పార్థసారథినుంచి అంతరాయం)

శ్రీ జి.మల్లేష్ ః అధ్యక్షా, మీద్వారా ప్రభుత్వాన్ని నేనొకటి డిమాండ్ చేస్తున్నాను. అధికధరలను సరిదిద్దలేని వాతావరణం ప్రస్తుతం ఉంది. దొంగ నిల్వలు చేసే వారిమీద ఉక్కుపాదం మోపవలసిన అవసరముంది. కానీ, దురదృష్టమేమంటే దొంగ నిల్వలను వెలికితీసే వారిమీద మదనపల్లిలో దాడులు జరిపి రక్తసిక్తం చేస్తున్నారు. దీనిని ప్రభుత్వం ఖండించాలని కోరుతున్నాను. గౌరవసభ్యులు చెప్పినట్లు సంక్షేమ హాస్టళ్లకు ఈ సాకుతో అయినా వాటన్నింటికీ కోటా పెంచవలసిన అవసరముంది. లేకుంటే హాస్టళ్ల నిర్వహణ చాలా కష్టతరమవుతుంది. అన్ని రకాల బ్యాంకులనుంచి తీసుకున్న అప్పులపైన మారటోరియం ప్రకటించవలసిన అవసరముంది. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇవాళ రాష్ట్రంలోని చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయాయి. చిన్న కథ చెబుతాను.

(అధికార పక్ష సభ్యులనుంచి అంతరాయం)

చెరువు ఎండిపోయి ఆ చెరువులోని చేపలు విలవిలలాడుతున్నాయి. ఒక కొంగ ఆ చెరువు గట్టుమీద విచారంగా చూస్తుంది. కొంగ విచారంగా ఉండడమేమిటని ఆ చెరువులోని చేపలు అనుకున్నాయి. ఒక ఎండ్రకాయ ధైర్యంగా చొరవ తీసుకొని ఏమిటి కొంగ బావా, ఎందుకు విచారంగా ఉన్నావంటే, ఈ చెరువు పూర్తిగా ఎండిపోయింది, ఈ చేపలు ఎట్లా బతుకుతాయని కొంగ చెప్పింది. ఈ చెరువులో నీరు లేదు, నీరు లేనపుడు బతకడం కష్టం, దీని పరిష్కార మార్గమేమిటని చేపలు అడిగాయి. కొంగ ఏమి చెప్పిందంటే పక్క ఊరిలో ఒక చెరువులో పుష్కలంగా నీరుంది, ఈ చేపలను ఆ నీటిలో వేస్తే బతుకుతాయని చెప్పింది. ఆ మాటలను ఆ చేపలు నమ్మాయి. ఆ మాటలను నమ్మిన చేపలు అక్కడికి వెళ్లడం ఎట్లా అంటే, నేనే మిమ్మల్ని తీసుకవెళతానని చెప్పి కొంగ చేపలను తీసుకునిపోయి దిగమింగేసింది. ఈ తెల్ల కొంగలు ఈ రకంగా దిగమింగడానికి పూనుకున్నాయి. ఈరకమైన పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రజలను కాపాడవలసిన అవసరముంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఈ సందర్భంలో చాలా బ్రహ్మాండంగా ఉపయోగించే అవకాశముంది. పార్లమెంటులో చాలా సుదీర్ఘమైన చర్చ జరిగిన తరువాత వామపక్షాల వత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం చేసింది.

(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఈ చట్టాన్ని అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కూలీలకు పని దొరుకుతుంది. ఇది చాలా సంతోషకరమైనదే. దీపం కింద చీకటి ఉన్నట్లు చీకటి శక్తులు ఈ నిధులను కూడా తింటున్నాయి. ఈ విషయాన్ని సోషల్ ఆడిట్ రుజువు చేస్తుంది. అటువంటివి జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు జాగ్రత్తగా తీసుకోవాలి. కరవు వల్ల బాధలుపడుతున్న ప్రజలను కాపాడవలసిన అవసరముంది. ఈ చర్చపై ముగింపు సందర్భంలో ప్రభుత్వంనుంచి స్పందన ఉంటుందని ఆశిస్తున్నాం. ముఖ్యమంత్రిగారు పదే పదే కేంద్రానికి వెళ్లి మాట్లాడి వచ్చారు. వారు బాగానే మాట్లాడి ఉంటారు, కేంద్ర ప్రభుత్వాన్ని కోరే ఉంటారు. మన రాష్ట్రాన్ని కరవు ప్రాంతంగా ప్రకటిస్తామని ప్రకటించేట్లు చేసి నిధులు తెచ్చేలా కృషి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, ఈ కరవు సమస్యమీద అందరం కూడా రాజకీయం చేయవలసిన అవసరంలేదు. ఎందుకంటే రాజకీయాలకు అతీతంగా అందరికి అందరం మనం కరవుకు గురైన ప్రజలను ఏవిధంగా ఆదుకోవాలో.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దయచేసి సభ్యులకు నా మనవి ఏమంటే ఇప్పటికే పది గంటల సేపు దీని గురించి చర్చించుకున్నాం . మరొకసారి ఉపన్యాసాలకు వెళితే ఏమాత్రం ఉపయోగం లేదు. క్లారిఫికేషన్స్‌ని అందరూ ఉపయోగించుకోండి. For few additional Members I can give an opportunity.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలొని 1128 మండలాలకు గాను 1028 మండలాలలో వర్షపాతం పూర్తిగా తక్కువ ఉంటే కరవు మండలాలుగా గుర్తించవలసిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం చెప్పిన లెక్కలే ఇవి. ఈ విషయమై మొన్న ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనలో 76 కోట్ల రూపాయలు కరవు నివారణ చర్యలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేశామని చెప్పారు. 2103 కోట్ల రూపాయలు కేంద్రాన్ని కోరుతున్నామని చెప్పడం జరిగింది. నిన్న ప్రత్యేకంగా జిల్లాకు ఒక కోటి రూపాయలను తాగునీటికోసం విడుదల చేశామన్నారు. ఇవాళ 1028 మండలాలలో కరవు కాటకాలకు గురై రైతాంగం, ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఇప్పుడు ఈ రకంగా తక్కువ మొత్తం విడుదల చేయడంవలన ఈ మొత్తం ఎవరిని ఆదుకోవడానికి సరిపోయే పరిస్థితి లేదు. మీరు విడుదల చేసిన నిధులు చూస్తే ఊరికొక కోడి, ఇంటికొక ఈక ఇచ్చినట్లుగా ఉంది తప్ప వారిని ఆదుకొనే పద్ధతుల్లో లేదు. ఈవేళ దేశవ్యాప్తంగా 210 జిల్లాలను కరవు జిల్లాలలుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. మన రాష్ట్రంలోని ఒక్క జిల్లాను కూడా కరవు జిల్లాగా కేంద్రం ఎందుకు గుర్తించలేదు? ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి ఈ రాష్ట్రంలోని జిల్లాలు కూడా కరవుకు గురైనాయని ఎందుకు చెప్పలేకపోయారు? బీహార్ రాష్ట్రంలోని 26 జిల్లాలలో కరవు ఉందని, వాటిని కరవు జిల్లాలుగా ప్రకటించి ఇరవై మూడు వేల కోట్ల రూపాయలను కేంద్రం నుంచి సహాయం కోరుతూ ప్రతిపాదనలు పంపారు. దానితోబాటు ప్రత్యేకంగా కరవు పోయేంతవరకు కరవు పెన్షన్లకోసం పదివేల కోట్ల రూపాయలు ఇవ్వాలని అడిగారు. మనం కూడా మన రాష్ట్రానికి కరవు నిధులు విడుదల చేయాలని అడగానికి మనకున్న ఇబ్బంది ఏమిటని ప్రజలు అడుగుతున్నారు. కావున ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరముంది. పంటల బీమా పథకం గురించి నిన్న మంత్రి రఘువీరారెడ్డిగారు ప్రకటించారు. పంటల బీమా పథకంకింద మన రాష్ట్రానికి 800 కోట్ల రూపాయలు వస్తే, అందులో 600 కోట్ల రూపాయలు అనంతపురం జిల్లాకు, 118 కోట్ల రూపాయలు కడప జిల్లాకు, 10 కోట్ల రూపాయలు కర్నూలు జిల్లాకు ఇచ్చామని చెప్పారు. మన రాష్ట్రానికి వచ్చిన బీమా మొత్తంలో మూడు జిల్లాలకు అంత మొత్తం వెళితే మిగతా జిల్లాలకు ఏవిధంగా సహాయం చేస్తారు? 800 కోట్ల రూపాయలలో దాదాపు 90 శాతానికి పైగా నిధులు మొత్తం ఈ విధంగా ఇచ్చిన తరువాత తెలంగాణ, ఆంధ్ర సమస్య ఎందుకు రాదు?
ఉ.11.50

మీరు ఈ రకమైన పక్షపాత వైఖరితో పూర్తిగా ఒకవైపే ఈ రకంగా నిధులను కేటాయించడమన్నది ఏ మాత్రం సరైనది కాదు. అందుకని ప్రభుత్వాన్ని అడిగేది ఒక్కటే. దయచేసి ఇప్పటికైనా శాసన సభలో ఒక తీర్మానం చేయండి. యునానిమస్‌గా కరువు రాష్ట్రంగా ప్రకటించాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలి. రు.10 వేల కోట్లతో ప్రత్యేకమైన ప్యాకేజీగా కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని మనం ఈ సభ నుంచి డిమాండ్ చేయవలసిన అవసరం ఉంది. తక్షణమే మంచి నీళ్ల కొరకు ప్రజలు ఇబ్బంది

పడుతున్నారు కాబట్టి ప్రతి మండలానికి రు.2 కోట్లు విడుదల చేయాలి. 20 జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను, ఐఏఎస్ ఆఫీసర్లను నియమించామని చెబుతున్నారు. డబ్బులు ఇవ్వకుండా నోడల్ ఆఫీసర్లు వెళ్లి ఏమి చేస్తారు? కనీసం రు.2 కోట్లు తక్షణమే విడుదల చేయండి. పశుగ్రాసానికి సంబంధించి రెండు మండలాలకు ఒక కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిసింది. రెండు మండలాలకు ఒక కేంద్రం ఏర్పాటు చేస్తే సరిపోదు. ప్రతి మండలానికీ ఒక కేంద్రం ఏర్పాటు చేయాలి. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం కరువు మొత్తం పూర్తిగా పోయేంత వరకు ఉచితంగా ఇవ్వాలి. కరువు పూర్తిగా పోయేంత వరకు రు.500 చొప్పున పెన్షన్లు రైతు కుటుంబాలకు కూడా ఇవ్వాలి. జాతీయ ఉపాధి హామీ పథకం పనులు వ్యవసాయ భూముల్లో కూడా రైతులు చేసుకోవడానికి కావలసిన విధానం ఒకటి చేపట్టాలి. అట్లాగే అనేక మంది రైతులు చనిపోయారు. ఆ రైతులకు compensation ఇవ్వాలి. చనిపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వడం వలన ప్రభుత్వానికే మంచి పేరు వస్తుంది కానీ ఇంకొకటి కాదు.

వలసలు పోతున్నారు. వలసలు పోకుండా వాళ్లను అరికట్టవలసిన అవసరం ఉంది. ఈ రకంగా ప్రధానమైన డిమాండ్స్ అన్నీ పరిష్కారం అయ్యే పద్ధతిలో కరువుకు గురైన ప్రజలను ఆదుకోవడానికి కావలసిన పద్ధతుల్లో చర్యలు తీసుకోవాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని బత్తాయి తోటలు పెట్టుకున్నారు. తరువాత పంటలు వేసుకొన్నారు. పంటలు నష్టపోయిన రైతులు ఎవరైతే ఉన్నారో వాళ్ల బ్యాంకు రుణాలు అన్నీ మాఫీ చేసి ప్రత్యామ్నాయ బ్యాంకు రుణాలు కూడా ఇప్పించవలసిన అవసరం ఉంది. విత్తనాలు కూడా అందించాలి. ఎందుకంటే సీజన్ అయిపోయింది. ఈ సీజనులో పండే పంటలు ఏవైతే ఉన్నాయో ఆ పంటలకు అవసరమైన విత్తనాలు కూడా సరఫరా చేయవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈ రకంగా కరువుకు గురైన ప్రజలను ఆదుకునే విషయంలో మీరు ఒక మంచి నిర్ణయం తీసుకోండి. శాసనసభలో తీర్మానం చేయండి. కరువు రాష్ట్రంగా ప్రకటింప చేయండి. రు.10 వేల కోట్లు కేంద్రం నుంచి రాబట్టడానికి మనమందరం కలిసి కేంద్రం నుంచి వత్తిడి తీసుకొని వచ్చి ఆ రకమైన ప్రయత్నాలు చేద్దాము. మీరు కాలయాపన చేస్తే కరువుకి గురైన ప్రజలు క్షమించరు. వాళ్లు ఎంతో ఆశతో ఉన్నారు. ఈ విషయాలన్నీ కూడా దీనియొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం తగిన విధంగా ముందుకు వచ్చి సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, గత 50 సంవత్సరాలుగా ఎన్నడూ లేనంత కరువు ఇప్పుడు మన రాష్ట్రంలో వచ్చిందని ముఖ్యమంత్రి గారు నిన్న కూడా సభలో చెప్పారు. ఆ స్థాయిలో అంటే అంత సీరియస్‌గా ప్రభుత్వం తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక సభ ముందు పెట్టవలసిందిగా నేను కోరుతున్నాను. 9 గంటలు కరెంటు ఇవ్వబోతున్నారా? ఎప్పటి నుంచి ఇస్తారు? పశుగ్రాసం కొరత... నిన్న మంత్రుల సమీక్షా సమావేశంలో ఒక అధికారి అడిగారు. మా జిల్లాలో పశుగ్రాసం లేదని అంటే, ముఖ్యమంత్రి గారు ఆయన మీద కోపడ్డారట. కోప్పడితే ఎట్లా అధ్యక్షా? పశుగ్రాసం ఏ రకంగా ఎక్కడ నుంచి తెప్పిస్తారు? పశుగ్రాసం తెప్పించే కార్యాచరణ ప్రణాళిక ఏమిటో చెప్పాల్సిందిగా నేను కోరుతున్నాను. పట్టణాల్లో మునిసిపాలిటీల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడం కోసం ఏరకమైన కార్యాచరణ ప్రణాళిక చేపడుతున్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారూ ఒక్క నిమిషం.

డా.ఎస్.శైలజానాథ్ : సార్, మీ ద్వారా గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. ఏదన్నా కన్‌స్ట్రక్టివ్‌గా పనికి వచ్చే మాటలు చెప్పమనండి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మీరు ఆపండయ్యా, ఎంత సేపూ ఏమిటి మీ పరిస్థితి? చెప్పండి సార్, ఏమిటి వాళ్లు? బైల నాటకాలు ఆడుకోమని చెప్పండి సార్, ఇక్కడెందుకు అరుస్తారు? వీధి నాటకాలు ఆడుకోమని చెప్పండి. సభ్యులు రంగారెడ్డి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు రు.600 కోట్లు ఇచ్చామని చెప్పారు. ఎందుకండీ మా జిల్లా గురించి మీకు అంత బాధ? నష్టపడ్డాం కాబట్టి ఇచ్చారు. ఎక్కువ ట్రైస్ చేయకండి. ముఖ్యమంత్రి గారు కోపడ్డారని కిషన్‌రెడ్డి గారు అన్నారు. ఏంటండి ఆయన మాట్లాడేది? వాళ్ల కోపం వాళ్ల నాయకులపైన చూపించారు ఆల్‌రెడీ, జిన్నా గురించి మాట్లాడినందుకు. మా గురించి ఎందుకండీ? కొంచెం ఓపిగ్గా కరువు గురించి మాట్లాడమని చెప్పండి.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : కరువు మీద మాట్లాడుతుంటే చెప్పే ధైర్యం లేదు మీకు. ధైర్యముంటే చెప్పండి కరువు మీద. ఇదా పద్ధతి? ఈ ప్రభుత్వానికి ధైర్యముంటే కరువు మీద చెప్పాలని కోరుతున్నాను. అధ్యక్షా, నేను అడుగుతున్నాను, పశుగ్రాసం తీసుకొని రావడానికి ఏ రకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు? కళేబరాలకు పశువులు వెళుతున్నాయి. అని అట్లా వెళ్లడానికి వీలు లేదు పసిపిల్లలతో సమానమని అసెంబ్లీలో మొసలి కన్నీరుతో సమస్య పరిష్కారం కాదు. పశువులను ఆ కళేబరాలకు వెళ్లకుండా ఏరకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తారు? పశుసంవర్ధక శాఖా మంత్రి నాతో వస్తే నేను చూపిస్తాను. ఎన్ని వేలు కళేబరాలకు వెళుతున్నాయో, అవన్నీ ఆపుతారా? లేగదూడలు కళేబరాలకు వెళుతున్నాయి వాటిని ఆపే కార్యాచరణ ప్రణాళిక ఏముందో చెప్పాలని కోరుతున్నాను. ఎన్‌డిఏ అధికారంలో ఉన్నప్పుడు మేము ట్రాక్టర్ల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి పశుగ్రాసం తీసుకొని వచ్చాము. మీరేమన్నా తీసుకొని వస్తారా చెప్పాలని కోరుతున్నాను.

ఎన్‌ఆర్‌ఈజిఎస్ క్రింద చేపట్టే కార్యక్రమాల్లో వ్యవసాయ పనులు జోడించే ప్రతిపాదన ఏమన్నా చేయబోతున్నారా? గ్రామీణ చేతివృత్తులైనటువంటి చేనేత, గీత, మత్స్య, కమ్మరి, కుమ్మరి , పడ్రంగి లాంటి చేతివృత్తుల కోసం కరువు సహాయక కార్యక్రమాల్లో ఏదైనా కరువు సహాయక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారా? మేఘమధనం ద్వారా ఎంత వరకు లాభం చేకూరింది? ఈ కరువులో మేఘమధనం ద్వారా ఇన్ని సంవత్సరాలుగా చేస్తున్నారు, ఇప్పటి వరకు ఎంత వర్షం అదనంగా పడ్డదని ప్రభుత్వం గుర్తించింది. భవిష్యత్తులో ఈ కరువు దృష్టిలో పెట్టుకొని మేఘమధనం ద్వారా ఏమన్నా విజయం సాధించే ఆలోచన ఉన్నదా? దానికి సంబంధించి చెప్పాలని కోరుతున్నాను.

రైతుల ఆత్మహత్యలు చాలా తక్కువని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేను దానికి ఒప్పుకోవడం లేదు. ముఖ్యమంత్రి గారు RDO గారు చెప్పిందో, MDO గారు చెప్పిందో కాకుండా ఏదైనా థర్డ్ పార్టీ తరపున వాళ్లు న్యాయంగా అప్పులపాలై కుటుంబాలను పోషించలేక ఆత్మగౌరవంతోటి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారా, లేదా అనే విషయం థర్డ్ పార్టీ ద్వారా ఎంక్వైరీ చేయించి వాళ్లకు సహాయక కార్యక్రమాలు అందిస్తారా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు షుగర్ ధర పెరగబోతుందని చెప్పారు. చాలా

ప్రాంతాల్లో షుగర్‌కి సంబంధించి ఈరోజు నుంచే No Stock బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు నిన్న చెప్పారు. ఈరోజు నుంచి No Stock బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు ఆ రకంగా చెప్పడం సరియైనదేనా చెప్పవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారిని ఏదడిగినా నిన్న ఉపన్యాసంలో ఒక్కటే చెప్పారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మేము రు.2000 కోట్లు అడిగాం, ఇంకా అవసరమయితే ఎక్కువ ఇస్తామన్నారు. అది ఒక్కటే సర్వరోగ నివారిణి కాదు. జాతీయ ఉపాధి హామీ పథకం ఈ కరువుకి సంబంధించి సర్వరోగ నివారిణి కాదు. కరువుకి సంబంధించి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది.

కరువుకి సంబంధించి సహాయక చర్యలు ఏమేమి చేయాలనేది కేంద్రప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ కొన్ని మాన్యువల్స్ ప్రింట్ చేయడం జరిగింది. కరువు ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత ఏరకమైన కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలో చాలా స్పష్టంగా మనం అందులో రూపొందించుకున్నాం. దానికి సంబంధించి ఏమి చేయబోతున్నారు? కాబట్టి ప్రభుత్వం ఈ కరువు ప్రాంతాలను ఎప్పుడు ప్రకటిస్తారు? ప్రకటించిన తరువాత దానికి సంబంధించి మాన్యువల్స్ ప్రకారం ఏ రకంగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఈరోజు రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు చేపట్టబోతున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.
మ. 12.00

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అదేవిధంగా ఈ రోజు పంటల వారీగా అప్పులను రీషెడ్యూల్ చేసి క్రొత్తగా అప్పులు ఇచ్చే అవకాశం వుంటుంది. ఈ రోజు బ్యాంకులు కూడా కరువు ప్రాంతంగా ప్రకటిస్తేనే పాత అప్పులు అడగరు. కాబట్టి ఈ రోజు మీరు కరువు ప్రాంతంగా ప్రకటించకుండా, పాత అప్పులు చెల్లించకుండా, మీరు క్రొత్త అప్పులు ఇచ్చే అవకాశం బ్యాంకర్లు ఇవ్వరనే విషయం ముఖ్యమంత్రి గారికి తెలుసు. కాబట్టి, మీరు కరువు ప్రాంతంగా ప్రకటిస్తేనే పాత అప్పులు రీషెడ్యూల్ చేసి, క్రొత్త అప్పులు ఇవ్వడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఎప్పుడు ఈ రకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించబోతున్నారు? అదేవిధంగా, ఈ రోజు మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఏం చేయబోతున్నారు, దానికి ఎన్ని కోట్లు నిధులు కేటాయించారు? ఎందుకంటే, ఈ రోజు రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీముతో వచ్చిన డబ్బుతో పశుగ్రాసం కొనడానికి వీల్లేదు. రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీముతో వచ్చిన డబ్బుతో మంచినీటికి సంబంధించిన బోర్లు వేయడానికి వీల్లేదు, ట్యాంకర్లు పెట్టి నీళ్లు పంపడానికి వీల్లేదు. కాబట్టి, దానికి సంబంధించిన మాన్యువల్స్, దానికి సంబంధించిన నిబంధనలు స్పష్టంగా ఈ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీముకు వున్నాయి. కాబట్టి, అదొక్కటే సర్వరోగ నివారిణి కాదని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఈ రోజు పాత బోర్లు రిపేర్లు చేయాలి. పాత బోర్లు రిపేరు చేయడానికి రూరల్ వాటర్ సర్క్స్ డిపార్టుమెంట్ దగ్గర డబ్బుల్లేవు అనేటువంటి పరిస్థితి వస్తోంది. హైదరాబాదులో కూడా ఈ రోజు బోర్లు రిపేరు చేయలేనటువంటి పరిస్థితి వుంది. ఎక్కడో గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కాదు. హైదరాబాదులో 40 శాతం బోర్లు ఈ రోజు రిపేర్లకు వచ్చాయి. ఆ బోర్లు రిపేర్లు చేయలేనటువంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం వుంది. కాబట్టి, ఈ బోర్లు రిపేర్లు చేయడం కోసం గాని, అవసరమైన కొత్త బోర్లు వేయడం కోసం గాని, ఏ రకమైనటువంటి కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారో చెప్పాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, నిర్దిష్టమైన క్లారిఫికేషన్స్ నేను ప్రభుత్వం నుంచి కోరదల్చుకున్నాను. మొదటిది 90 శాతం గ్రామాల్లో ఇప్పటికే మంచి నీళ్లు ప్రమాణాలు బాగా లేవు.

ఫిల్టరేషన్ వున్నా, క్లోరినేషన్ కాగితం మీద జరుగుతున్నా, నేను ఖచ్చితంగా రుజువు చేయగలను. క్వాలిటీ చాలా అధ్వాన్నంగా వున్నది. కనీసం ఈ దుర్భిక్షాన్ని అవకాశంగా తీసుకుని, ఈ గ్రామాల్లో ఫిల్టర్ బెడ్స్‌ను బాగు చేయడమో, క్లోరినేషన్‌కి సరైన ఏర్పాట్లు చేయడమో, దయచేసి చేస్తారా? ఆ ఏర్పాట్లు చేయండి, ఖర్చు కూడా ఎక్కువేం కాదు. కొత్త పిడబ్ల్యూ స్కీమ్స్ తరువాత చూద్దాం. వున్న స్కీమ్స్ గ్రామాల్లో సద్వినియోగం కాకపోతే, ఇంకా నీళ్లు అడుగంటడం గాని, ముఖ్యంగా చెరువులు వున్న గ్రామాల్లో గాని, ఇతర గ్రామాల్లో గాని ఎండలు వచ్చేసరికి తీవ్రమైన అనారోగ్యం వచ్చే పరిస్థితి వుంది, ఇది మొట్టమొదటిది.

రెండవది, వ్యవసాయ రంగానికి సంబంధించి, ఈ నాలుగు రోజుల్లో కాస్త వర్షాలు పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లోనైనా కొన్ని పంటలు వేసే అవకాశం వుంది. కానీ, నేను స్పష్టంగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి ఈవేళ వున్న వ్యవసాయ విస్తరణ యంత్రాంగం పనికి రాదు. ఈ విస్తరణ యంత్రాంగంతో మీరు కావాలన్నా కూడా స్వల్పకాలిక పంటలు గాని, ఇతరత్రా కంటింజెన్సీ ప్లాన్ గాని, మీరు అమలుచేయడం సాధ్యం కాదు. వెంటనే ఈ దుర్భిక్షాన్ని అవకాశంగా తీసుకుని, రాష్ట్ర మంతటా అగ్రి క్లినిక్‌లను ప్రతి రెండు, మూడు గ్రామాలకు ఒక క్లినిక్‌ను, ఒక మూడు వేల ఎకరాలకు ఒక క్లినిక్‌ను ఏర్పాటుచేయాలి. నిన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ – ఏ పథకం చేపట్టినా విమర్శలు వస్తున్నాయి కాబట్టి, పులివెందులనే నేను పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్నాను అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా తెలియజేసేది.. పులివెందుల నియోజకవర్గంలో అగ్రి క్లినిక్‌లని ఏర్పాటు చేసాం. పేరు ఏం పెట్టినా కూడా. కంప్యూటరైజ్డ్ రిజిస్ట్రేషన్ వుండేట్లుగా, సాంకేతిక సాయం వెంటనే అందేట్లుగా ఆ నియోజకవర్గంలో ప్రత్యేక ప్రాతిపదికమీద ఏర్పాటు చేసాం. మంచి ఫలితాలను ఇచ్చింది. తక్కువ ఖర్చుతో, చాలా స్వల్పమైన ఖర్చుతో బహుశా వంద కోట్లు ఖర్చుపెడితే రాష్ట్రం మొత్తంలో పదివేల అగ్రి క్లినిక్‌లను ఏర్పాటు చేయవచ్చు, ప్రభుత్వానికయ్యే ఖర్చు తక్కువ. కానీ రైతుకు సరాసరి సాంకేతిక విజ్ఞానం అందుతుంది. కనీసం ఈ దుర్భిక్షాన్ని అవకాశంగా తీసుకుని, రాష్ట్రమంతా దీన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. దాని మీద సమాధానం కావాలని కోరుతున్నాను.

మూడవది.. ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్.. దాని మీద వాదోపవాదాలు వున్నా కూడా అది మన రాష్ట్రానికి లైఫ్‌లైన్. కానీ ఇవాళ ఏమౌతోందంటే, ఆ యాక్టు పరిమితుల వలన, ఉపయోగించే తీరు పరిమితుల వల్ల రైతులకు అంతగా ప్రయోజనం కనిపించడం లేదు. దాంతో రైతులకు, వ్యవసాయ కూలీలకు మధ్య ఒక సంఘర్షణ పూరిత వాతావరణం జీరో సంకీర్ణంలో వస్తోంది. ఒక మంచి పని చేశామని నిన్న మంత్రి గారు చెప్పారు. వ్యవసాయంలో రైతులకు ఈ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్ కోసం దీనికి అనుమతిస్తున్నామన్నారు, సంతోషం. దానితోపాటు కల్లాలు కావాలి. రెయిజ్డ్ ప్లాట్‌ఫామ్స్ కావాలి. అలాగే కొన్ని వ్యవసాయ పనులకైనా సరే మీరు ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ యాక్ట్‌లో తీసుకువచ్చే అనుమతులు కావాలి. కేంద్రంతో మీరు మాట్లాడండి. దీనిలో కనీసం కొంత భాగాన్ని కనీసం దుర్భిక్ష సమయంలోనైనా, మామూలు సమయంలో కాకపోయినా అగ్రికల్చర్ ఆపరేషన్స్‌కి కూలీపనుల కోసమని చెప్పి, రైతులకు కనీసం చిన్న రైతులకైనా 5 ఎకరాల లోపు రైతులకైనా అందేట్లు ఏర్పాట్లు చేసినట్లైతే, రైతులకు గుండె కోతన్నా తప్పుతుంది. రైతు ప్రయోజనాలు, కూలీ ప్రయోజనాలు కలిసి నిర్వహించే అవకాశం ఉంటుంది, దుర్భిక్ష తీవ్రత తగ్గుతుంది.

నాలుగవది.. డెయిరీల గురించి చర్చ వచ్చింది. నా ప్రసంగంలో నేను ఒక ప్రస్తావన చేస్తాను. రాష్ట్రంలో పూర్తిగా మూతపడి పోయి ఒక్క లీటరు కూడా సేకరించని డెయిరీలు, 64 చట్టం కింద పనిచేస్తున్న కడప జిల్లా డెయిరీ, చిత్తూరు జిల్లా డెయిరీ. అలాంటిది 95 చట్టం క్రింద బాగా పనిచేస్తున్న డెయిరీలన్నీ కూడా అర్ధరాత్రి

తలుపు తట్టి అకస్మాత్తుగా కలెక్టర్ల చేతుల్లో, అధికారుల చేతుల్లో పెడితే ఈవేళ లక్షలాది రైతులు సుప్రీంకోర్టులో ఈ డెయిరీలను కాపాడుకోవాలని ప్రభుత్వంతో పోరుడుతున్నారు. రాష్ట్ర హైకోర్టు రైతులకు అనుకూలంగా, రాజ్యాంగానికి అనుకూలంగా తీర్పునిచ్చినా మీరు సుప్రీం కోర్టులో రైతులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. కనీసం దుర్భిక్ష సమయంలో రైతులను కాపాడేది డెయిరీ పరిశ్రమ. అందుచేత డెయిరీ పరిశ్రమను కాపాడటం కోసం 95 చట్టం క్రింద స్వయం పాలనతో నడుస్తున్న, బాగా నడుస్తున్న, రైతులందరికీ ఆదాయాన్ని సమకూరుస్తున్న డెయిరీల రక్షణ కోసమని చెప్పి, మీరు రాజకీయాలను పక్కన పెట్టేసి సుప్రీంకోర్టులో మీరు ఈ అప్పీలును ఉపసంహరించుకుంటారా? లేదా? స్పష్టమైన సమాధానం చెప్పండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ः కంక్లూడ్ చేయండి..

శ్రీ ఎన్. జయప్రకాశ్ నారాయణ్ ः అయిదవది అధ్యక్షా, నేను చాలా సూటిగా ప్రశ్నలు అడుగుతున్నాను. ఒక్కటి కూడా అనవసరమైన మాట మాట్లాడలేదు. దయచేసి కొంచెం.. ఎక్కువ సమయం కూడా తీసుకోను. ఎకనామిక్ సర్వే ప్రకారం ఇప్పటికి కూడా మన గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌లో వ్యవసాయం వాటా 23 శాతం. దాంట్లో మళ్లా పంటల వల్ల వచ్చేది 50 శాతం కంటే తక్కువ. నాన్ ఫార్మ్ ఆపరేషన్స్‌కే వ్యవసాయం పేరుతో మనం చూపెడుతున్న రు.80 వేల కోట్లు, సుమారుగా ఆదాయంలో నాన్ ఫార్మ్ ఆపరేషన్స్ రు.40 వేల కోట్ల పై చిలుకు వస్తుంది. అది రావాలంటే మీకు వేల్యూ అడిషన్ కావాలి, ఆగ్రో ప్రాసెసింగ్ కావాలి. అది జరగాలంటే ఆ రకంగా పెట్టుబడి పెట్టే యువ రైతులనే వ్యవసాయంలోకి ఆకర్షించాలి. అది జరగాలంటే టెనెన్సీ యాక్టులో మార్పులు తేవాలి. ఈవేళ టెనెన్సీ యాక్టు వలన ఒక్కసారి నేను కౌలుకి ఇచ్చినట్లైతే, ఇక మళ్లీ దాదాపు ఆ భూమి నాకు దక్కదు. భూమి అమ్ముకుందామనుకున్నా కూడా కౌలుదారుకి అమ్మాల్సిందే తప్ప ఇంకొకరికి అమ్మేది లేదు. అందుచేతనే, రాష్ట్రం మొత్తంలో వంద కౌళ్లు కూడా నమోదు కావడం లేదు. ఎవర్ని మోసం చేసుకుందాం? దీన్ని సవరించి, సింప్లిఫై చేసి సమర్థులైన వాళ్లు వ్యవసాయంలోకి పోవడానికి, రైతు హక్కులు ఉంటూ, రైతుకి ఏ రకంగా భయం లేకుండా, తాత్కాలికంగా టెనెంట్‌కు హక్కులు ఉండే ఏర్పాట్లు చేసి, నమోదయ్యే ఏర్పాట్లు చేస్తే వేలాది మంది సమర్థులైన యువత వ్యవసాయంలోకి వెళ్లి ఉత్పత్తిని సాధిస్తారు, ఆగ్రో ప్రాసెసింగ్‌కి వెళతారు. నాన్‌ఫార్మ్ సెక్టార్‌లో వ్యవసాయం పేరుతో మనం చూపెడున్నటువంటి జిఎస్‌డిపి షేర్ పెంచితే గ్రామాల్లో ఆదాయం పెరుగుతుంది. వర్షాలు ఎట్లా ఉన్నా కూడా ఆదాయం పరిస్థితి బాగుంటుంది. ఈ టెనెన్సీ యాక్టు సవరణకి మీరేదన్నా ప్రతిపాదనలు తెస్తారా?

ఆరవది..జంట నగరాల్లో ఇప్పటికే నీటి సంక్షోభం ఉన్నది. ఇప్పటికే నాగార్జున సాగర్ నుంచి నీళ్లు మనం తీసుకు వస్తున్నాం. మొన్న మన ఇరిగేషన్ మంత్రి గారు ఉండగా, డిఆర్‌సి సమావేశంలో కూడా మాకు మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ బోర్డు వాళ్లు స్పష్టంగా చెప్పారు. కనీసం 510 అడుగుల కనీసం లెవల్ ఉంటేనే మేము పంప్ చేయగలం, 504కి దిగిపోయింది, ఇంకాస్త దిగిపోతే పంపింగ్‌కు కూడా సాధ్యంకాదు, దయచేసి ఈ లెవల్‌ని మెయిన్‌టెయిన్ చేసే ఏర్పాట్లు కావాలన్నారు. ఈవేళ జంట నగరాల జనాభా 80 లక్షలు ఉంది. 80 లక్షల మందికి తీవ్రమైన నీటి సంక్షోభం ఈవేళే ఉంది. As is where is we are in the crisis point. ఇది కొనసాగితే మనం గనుక చర్యలు తీసుకోకపోతే, ఈ వచ్చే వేసవిని గడపటం అసాధ్యం. దాని మీద యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక చర్యలు చేపడతారా? లేకపోతే అలవాటు ప్రకారం మనం చాలా కాలంగా దేశంలో చేస్తున్నట్లుగా చేతులు కాలాక ఆకులు పట్టుకుంటారా?

చివరగా వివరణ. ఈనేళ సహజంగానే వర్షపాతం తక్కువయ్యేసరికి విద్యుత్తు డిమాండు పెరుగుతోంది, కానీ అదే సమయంలో హైడ్రో పవర్ లేకపోవడం చేత సప్లై తగ్గుతోంది. కాబట్టి సహజంగా విద్యుత్తు సంక్షోభం ఉంటుంది. అప్పటికే ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి విద్యుత్తు కొంటున్నది. కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఖజానా అంతా కూడా ఖాళీ అయిపోతుంది. పరిష్కారం కాదు. ఎన్నో ఏళ్ల నుంచి ఎంతో మంది చెబుతున్నాం. ఇప్పటికైనా ఈ సంక్షోభాన్ని అవకాశంగా తీసుకొని Decentralized Distribution Management (వికేంద్రీకరించిన పంపిణీ బాధ్యత) అని, ఎనర్జీ ఆడిటింగ్‌తో సహా మీరు చేపట్టి, విద్యుత్తులో ఉన్నటువంటి వృధాను అరికట్టి, వోల్టేజ్ ఫ్లక్చ్యుయేషన్‌ని నివారించి రైతులకు సేవలందించడంతోపాటు, విద్యుత్తు కొరతను అంటే రేప్పొద్దున పెరగబోయే కొరతను ఈ సంవత్సర కాలంలోనే తగ్గించే ఏర్పాట్లు నిర్దిష్టంగా చేస్తారా? మీరు చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను. థాంక్యూ.
మ 12.10

శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి (నర్సంపేట)ః అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నిన్న ఆర్‌డబ్ల్యుయస్ మంత్రిగారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వున్న మంచినీటి ఎద్దడిని ఎదుర్కోడానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సప్లయ్ చేయడానికి సిద్ధముగా వున్నామని, ప్రైవేటు సోర్స్‌ను ఉపయోగించుకోడానికి మేము అనుమతించామని చెప్పారు. కానీ వాస్తవంగా గ్రౌండ్ రియాలిటీస్ ఏమంటే గత సమ్మర్‌లో ఎట్లా అయితే ప్రైవేటు సోర్స్ ద్వారా నీటిని తీసుకోవడం జరిగిందో అది ఇప్పటికీ కంటిన్యూ అవుతుంది. గత నాలుగు నెలలుగా వారికి డబ్బులు చెల్లించలేక పోవడం వల్ల తిరిగి నీళ్లు ఇవ్వడానికి వారు సిద్ధముగా లేరు. వీరికి వెంటనే పేమెంట్స్ చేయాలని చెప్పి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. సెం.2, ఇంకొక విషయం ఏమంటే బోర్లు కొత్తవి వేసుకోవడం వల్ల నష్టం వున్నది, కొత్త బోర్లు వెయ్యడానికి వీలులేదని అంటున్నారు. కానీ ఇవాళ వాస్తవంగా చూస్తే ఈ అనావృష్టి వల్ల బావులలో గానీ, బోర్లలో గానీ భూగర్భ జలాలు పడిపోవడం వల్ల, ఎగ్జిస్టింగ్ సోర్స్‌లలో కూడా నీటి సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. కనుక దానిని పునరాలోచించి బోర్లు వెయ్యవలసిన అవసరం వుందని చెప్పి ఈ సందర్భంగా మీద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మూడవదేమంటే, ఇవాళ ఆర్‌డబ్ల్యుయస్ స్కీమ్స్ కొన్ని వున్నాయి. ఆ స్కీమ్స్‌కు ఎలక్ట్రికల్ కనెక్షన్స్ లేకపోవడం వల్ల అవి నిరుపయోగంగా వున్నాయి. కానీ వాస్తవంగా సార్ 16వ తారీఖు నాడు ఈ నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని నా నర్సంపేట నియోజక వర్గములో నేను ఆర్‌డబ్ల్యుయస్‌తోటి, ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ వాళ్లతో రివ్యూ పెట్టిన సందర్భంగా వారు చాలా స్పష్టంగా చెప్పారు. ఇవాళ ఆర్‌డబ్ల్యుయస్‌కి ఏవైతే కొత్త కనెక్షన్స్ కావాలో అంటే సోర్స్ వుండీ కావాలంటే ఎలక్ట్రికల్ కనెక్షన్ కొరకు ఆర్‌డబ్ల్యుయస్ ద్వారా ట్రాన్స్‌కోకు డబ్బులు చెల్లించవలసిన అవసరం వుంది. కానీ డబ్బులు చెల్లించక పోవడం వల్ల ఇవాళ చాలా గ్రామాలకు కూడా ఆర్‌డబ్ల్యుయస్ స్కీమ్స్ నిరుపయోగంగా వున్న విషయాన్ని కూడా మీద్వారా నేను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అదే విధంగా ముఖ్యమంత్రి గారు నిన్న కార్యదర్శుల సమావేశంలో జిల్లాకు ఒక కోటి చొప్పున మళ్లా ఇస్తున్నామని అన్నారు. మొన్నటికి మొన్న పది కోట్లు అన్నారు. వాస్తవంగా చూస్తే ఈరోజు వరంగల్ జిల్లాకు సంబంధించి మూడు కోట్ల రూపాయలు మాత్రమే అందుబాటులో వున్నాయని చెప్పి కలెక్టరు గారు చెబుతున్నారు. ఇవి ఏ మాత్రం కూడా సరిపోవు. నియోజక వర్గం ఒక్కింటికి తక్కువలో తక్కువ రెండు కోట్ల రూపాయలు అందుబాటులో పెడితేనే కనీసం ఈ వచ్చే నీటి ఎద్దడి సమస్యను మనం ఎదుర్కోగలమని ఈ సందర్భంగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయం ఏమంటే పశువుల ఫాడర్‌కు సంబంధించి మా వరంగల్ జిల్లాలో ఎక్కడా ఏలాంటి ప్రయత్నం జరగడం లేదు. ఇంకొక విషయం ఏమంటే నిన్న వ్యవసాయ శాఖామాత్యులు మాట్లాడుతూ ఇవాళ వ్యవసాయ ఉత్పత్తులు పెరగడానికి ఆరర్మ రైతులు ఎంతో ఉపయోగపడ్డారని చెప్పి మాట్లాడుతున్నారు. కానీ వాస్తవంగా

చూస్తే ఆ రైతులు అనేది కాంగ్రెస్ యొక్క నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికే దోహదపడింది. దానికి కొన్ని ఉదాహరణలు కూడా నేను చెబుతున్నాను. కావాలంటే మంత్రిగారిని వ్యవసాయం మీద ఎంక్వయిరీ చేయమని చెప్పండి. మేకల బాబు అనే వ్యక్తి గీసుగొండ మండలంలో కాంగ్రెస్ సర్పంచిగా పోటీచేసి ఓడిపోయిన వ్యక్తి.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Send the information, that is enough. It is not a clarification.

శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి : సార్, ఇది ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. కంచనపల్లి దయాకర్ అనే వ్యక్తి మరిపెడ మండలం, ఉల్లెపల్లి గ్రామస్తుడు, ఇతను ప్రైవేట్ స్కూల్‌లో టీచర్, సెంట్ భూమి లేదు. బి. ప్రకాశ్ అనే వ్యక్తి మరిపెడ మండలం, ఎడ్లర్ల గ్రామస్తుడు. ఇతను హైదరాబాదులో పనిచేస్తాడు కానీ గ్రామంలో నివాసం వుండడు.

MR. DEPUTY SPEAKER : Prakash Reddy garu, you send the information. సమాచారాన్ని ఇవ్వండి, మంత్రిగారికి పంపిద్దాము.

శ్రీ ఆర్ ప్రకాష్ రెడ్డి : సర్, ఇది ఆదర్శ రైతులకు సంబంధించిన సమస్య, మంత్రి గారికి ఉపయోగపడుతుంది. ఎందుకంటే వాళ్లకు సరైన సమాచారం రావడం లేదు. ఆదర్శ రైతుల గురించి చాలా గొప్పగా చెబుతున్నారు. ఒక సూచన ఇద్దామని నేను చెబుతున్నాను. నా దగ్గర ఆరు పేర్లు వున్నాయి. వాస్తవంగా చూస్తే హైదరాబాదులో పనిచేస్తున్నాడు, ఇతను గ్రామంలో వుండడం లేదు. నేను ఇచ్చే సూచన ఏమంటే ఒక విషయాన్ని చెబుతున్నాను. దానికి సూచన నేనేమిస్తున్నానంటే గునిగంటి శ్రీనివాస్ అనే వ్యక్తి మర్రిపెడ మండలం, బాల్నేధర్మారం గ్రామస్తుడు, చేపల వ్యాపారి, సెంటు భూమి లేదు. అలాగే బానోయ బాలు అనే వ్యక్తి మర్రిపెడ మండలం, గాలి వారి గూడెం గ్రామస్తుడు, ఎలక్ట్రిషియన్, మహబూబ్ నగర్‌లో పనిచేస్తాడు.

(అంతరాయం)

వాస్తవంగా ఆదర్శ రైతులు రైతులకు ఉపయోగపడడం లేదు కనుక నా విజ్ఞప్తి ఏమంటే ఈ ఆదర్శ రైతులను పూర్తిగా క్యాన్సిల్ చెయ్యండి. చేసి, వాస్తవంగా భూమి వుండి వ్యవసాయంతో అనుభవం వున్న వాళ్లకు అవకాశం ఇవ్వండి. జిల్లా మంత్రిగారి రికమెండేషన్ ద్వారా ఆదర్శ రైతులు ఇవ్వడం వల్ల ఇది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ యొక్క వ్యవస్థగా మారింది కనుక ఇది సరైన పద్ధతి కాదని చెప్పి మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు(విశాఖపట్నం-సౌత్)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కలవరపెడుతున్నటువంటి, రాష్ట్ర రైతులు ఆందోళన చెందుతున్నటువంటి ఈ కరువు పరిస్థితులపై దాదాపు 8,9 గంటల పాటు విస్తృతమైన చర్చ జరిగినటువంటి సంఘటన అంతా కూడా ఇవాళ ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా చూస్తున్నారు. అంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, ఈ ప్రభుత్వం కరువుపై ఏ రకమైనటువంటి శ్రద్ధ చూపిస్తుంది, ఏ రకంగా ఈ పరిస్థితులను అధిగమించి రైతులను ఆదుకుంటుంది, ఈ ప్రజలకు అండగా నిలబడుతుంది అన్న దానికి నిదర్శనం ఈ శాసన సభలో ఇంత పెద్దయెత్తున చర్చ జరగడమేనని నేను ఈ సందర్భంగా భావిస్తున్నాను. ఎందుకంటే కరువుపై, ఈ రైతులపై వాళ్లకే ఏదో ప్రేమ వున్నట్లు మొసలి కన్నీరు ప్రేమ చూపిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి గారికి కూడా ఈ రాష్ట్ర రైతులపై అపారమైన ఒక నమ్మకం, ఒక విశ్వాసం, వాళ్లను ఆదుకోవాలనేటటువంటి ధృక్పథం వున్న ఒక ముఖ్యమంత్రిగా నిన్ననే అధికారులను కూర్చోబెట్టి, వాళ్లతో మాట్లాడి మీరు జిల్లా

లకు వెళ్లండి, సమీక్షలు పెట్టండి, వాళ్లకు కావలసినటువంటి కార్యక్రమాలన్నీ చేసేందుకు మండల స్థాయిలో పార్టీ లకు అతీతంగా అన్ని పార్టీల నాయకులను కూడా కూర్చోబెట్టి అక్కడ కావలసినటువంటి కరువు సహాయక చర్య లన్నీ కూడా చేపట్టేందుకు ఈ ప్రభుత్వం మీతో అండగా వుందని చెప్పే విధంగా నిన్న ముఖ్యమంత్రి గారు అధి కారులతో సమావేశం పెట్టారు. నిన్న నిండు సభలో ప్రతిపక్ష నాయకులు, ఇతర పక్షాల నాయకులు మాట్లాడిన తీరు మీద ముఖ్యమంత్రి గారు ఎంతో విస్తృతంగా ఆయన యొక్క ప్రసంగంలో, సందేశంలో ఈ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు చేపడుతుంది, ఈ ప్రభుత్వం ఏ రకంగా కట్టుబడి వుందన్న దానికి ఎంతో స్పష్టంగా చెబితే అవ హేళన చేస్తున్నారు. వాళ్లు ఎవరిని నమ్ముతారు అధ్యక్షా? ప్రభుత్వాన్ని నమ్మరు, అధికారులను నమ్మరు, ముఖ్య మంత్రి గారిని నమ్మరు, ఆఖరుకి వాళ్ల నీడను వాళ్లే నమ్మేటటువంటి పరిస్థితిలో లేనప్పుడు మరేమి చెయ్యాలి? ఏం, వారు కూడా తొమ్మిది సంవత్సరాలు పరిపాలన సాగించారు, అప్పుడు కూడా కరువుకాటకాలతో ప్రజలు అల్లాడిపోయారు. వారు ఏ రకమైనటువంటి చర్యలు తీసుకున్నారన్నది ఇవాళ, ఇక్కడ మాట్లాడేటటువంటి సందర్భం కాదు. కానీ ఈ ప్రభుత్వం ఇప్పుడేమి చెయ్యాలి? దేశ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యంతో అల్లాడుతుంది ఇవాళ భారత దేశం. అందులో భాగంగానే ఇవాళ ఆంధ్ర రాష్ట్రం కూడా ఆర్థిక మాంద్యంతో వుంది. కేంద్రంలో ప్రధాన మంత్రి ప్రభుత్వం ప్రకటించింది. మొత్తం 604 జిల్లాలలో దాదాపు 171 జిల్లాలు కరువుతో కరువు కోర లకు దగ్గరగా వున్న జిల్లాలు వున్నాయని అన్నారు. అందులో ఆంధ్ర రాష్ట్రం కూడా వుందన్నది ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి గారు గుర్తించారు. అందుకోసమే ప్రధాన కార్యదర్శిని ఢిల్లీకి పంపించి, ఢిల్లీలోని అధికారులతో మాట్లాడి ఏ రకమైన చర్యలు చేపట్టాలని విస్తృతంగా చర్చించిన మీదట ముఖ్యమంత్రి గారు మొన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి వెళ్లారు. ఈ రాష్ట్రంలోని పరిస్థితులన్నీ కూడా ప్రధాన మంత్రి గారికి, సోనియా గాంధీ గారికి కూడా చెప్పారు. ప్రజలకు ఏ రకంగా అయినా సరే ఈ ప్రభుత్వం అండగా వుందని మీరు భరోసా ఇవ్వండని ప్రధానమంత్రి గారికి చెప్పారు. ఆర్థిక సాయం కూడా చేయాలని ముఖ్యమంత్రి గారు కదిలించగలి గారు. ఇవాళ వ్యవసాయ శాఖా మంత్రి గారు వారి దానిలో వారు చెప్పారు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడుతున్నప్పుడు మాకు కూడా అవకాశం ఇవ్వాలి కదా. ఏ రకమైనటు వంటి చర్యలు చేప డుతున్నారని రెవిన్యూ శాఖా మంత్రివర్యులు సమాధానం చెప్పారు. వ్యవసాయ శాఖా మంత్రివర్యులు ఏ రకమై నటువంటి చర్యలు చేపడుతున్నారని వారు చెప్పారు. అలాగే ఆర్‌డబ్ల్యుయస్ మంత్రిగారు చెప్పారు. అందరు మంత్రులు కూడా సమాధానం చెప్పారు. ఆఖరుకి ముఖ్యమంత్రి గారు కూడా సమాధానం చెప్పారు. ఈ ప్రభుత్వం దేనికి, ఏ లక్ష్యాలతో ముందుకు వెళుతుంది అనేటటువంటిది, నిజమే. రైతు బాధపడిపోతే ముఖ్య మంత్రి గారు స్పందించరా అని అడిగారు. అంటే మీరు చెబితే ముఖ్యమంత్రి గారు స్పందించే స్థితిలో లేరు. మీ పరిపాలనలో రాష్ట్ర రైతులు ఏ రకంగా అల్లాడిపోయారు అన్నది. అప్పుడు ముఖ్యమంత్రి గారు పాదయాత్ర ద్వారా కళ్లారా చూసి, మేమున్నామని ఆదుకొని అధికారంలోకి వచ్చినటువంటి ముఖ్యమంత్రి. ఆయన కష్టపడి, కష్టపడుతున్నటువంటి ప్రజలకు అండగా వుండి ఆ రోజు సియలొ నాయకుడుగా వుండి, మళ్లీ ప్రజల అభి నందనలు పొంది ఇవాళ అధికారంలోకి వచ్చారు. ప్రతిపక్షాల వాళ్లు మీరు అధికారంలో వున్నప్పుడు బోర్లు వేశారు, ఆ బోర్లు ఎలా వుండేవండీ? నాకు ఒక దృష్టాంతం కూడా గుర్తుకు వస్తుంది. మిలటరీలో అక్కడ వున్న టువంటి పేషెంట్లు ఎవరైనా సరే ఇతను చనిపోతాడని అనుకున్నవాడికి ఏమి చేస్తారంటే మెడలో ఒక బిళ్ల కడ తారు. ఇతనికి చనిపోయే పరిస్థితి వుంది కాబట్టి అని. ఆ మెళ్లో బిళ్ల కట్టే వాడిని కూడా వీళ్లేమి చేస్తారంటే తీసు కుపోయి మార్చురీలో పడవేస్తారు. ఆ రకంగా మీరేమి చేసేవారు? గొట్టాలు వేసేవారు, అంటే బోర్లు వేశామని

అనిపించుకొనేవారు, కానీ అది ఆచరణలోకి తీసుకువచ్చేవారు కాదు. కానీ, ఈ ముఖ్యమంత్రి గారు బోర్లు వేసి అవి నీరందించేటటువంటి కార్యక్రమంను ఈ ప్రభుత్వం తీసుకొనేటటువంటి పరిస్థితి వుంటుంది.
మ. 12.20

ఇవ్వాళ వాస్తవ రూపంలో మనం ఆలోచించాలి. నిజానికి ప్రస్తుతం రాష్ట్రంలో ఇంత పెద్ద సమస్య ఉన్నప్పుడు ప్రతిపక్షమైన మీరు ఆషామాషీగా తీసుకుంటారు కాని ఈ ప్రభుత్వం ఆషామాషీగా తీసుకోలేదు. ప్రతిపక్షాలు ఏవైతే సలహాలు, నిర్దుష్టమైన సూచనలు, నిర్దుష్టమైన కార్యక్రమాల్ని ప్రభుత్వానికి సూచిస్తుందో అవన్నీ అమలు చేయడానికే ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ప్రతిపక్షాలను ఆషామాషీగా చూడటం లేదు. ప్రతిపక్షం వాళ్లు వారి స్థాయిని వారు తగ్గించుకుంటున్నారు. ఇది బాధ్యత కల్గిన ప్రభుత్వం, ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వం. ఇటువంటి ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకున్నప్పుడు సహకరించాలి కాని ప్రతి దానికి అల్లరి చేసి అడ్డు పడటం మంచి పద్ధతి కాదు.

ప్రతిపక్ష సభ్యులు ఇవ్వాళ ఉదయం ఎండిపోయిన వరి పంగడాలను, ప్లకార్డులను సభకు తీసుకొచ్చారు. ప్రతిపక్ష సభ్యులు శాసనసభ అన్న సంగతి కూడా మర్చిపోతున్నారు. నిండు సభలోకి అటువంటివి తీసుకురావచ్చా? గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ప్రొటెస్టులను ఆక్షేపించిన వారు ఈరోజు ఎందుకు అటువంటి పనులకు శ్రీకారం చుడుతున్నారని అడుగుతున్నాను.

ఈరోజు కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని కీలకమైన నిర్ణయాలను తీసుకుంటుంది. ఆ నిర్ణయాలకు అనుగుణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కూడా ఒక అడుగు ముందుకెళ్లి రాష్ట్ర ప్రజలలో ఉన్న ఆందోళనను, నైరాశ్యాన్ని, ఇబ్బందులను అధిగమించి ఈ ప్రభుత్వం మీతో కలిసొస్తుంది, వెన్నంటి ఉంటుందని తెలియజేస్తున్నాను.

ప్రతిపక్ష సభ్యులు వరుణ దేవుని గురించి కూడా మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానం వాళ్లు యాగం చేస్తే , యాగం చేస్తే వర్షం పడుతుందా అని అడిగారు. అంతే కాకుండా భగవంతుడు ఎక్కడ ఉంటాడని అడుగుతుంటే నాకొక కథ గుర్తుకొచ్చింది. నేను ఈ మధ్యనే ఎన్.టి.రామారావు గారి సినిమా చూశాను. ఆ సినిమాలో కథ ఏమిటంటే ఒక ఆశ్రమంలో గురువుగారు వారి శిష్యులకు బోధన చేస్తూ ప్రతి రాయిలోనూ, మనిషిలోనూ, గోడలోనూ ఎక్కడైనా భగవంతుడుంటాడని చెప్పారు. అయితే అందులో ఒక శిష్యుడికి అసలు భగవంతుడు ఎక్కడుంటాడనే అనుమానం వచ్చింది. అదే గ్రామంలో ఉన్న ఒక ఎద్దు ఊరిలో వున్న ప్రజలందరినీ పొడిచి విధ్వంసం సృష్టిస్తున్నందువల్ల ఆ గ్రామస్తులను ఎవ్వరినీ బయటికి రావద్దని తలుపులు వేసుకుని ఇంట్లో ఉండమని చెబితే ఆశ్రమంలోని గురువు గారు భగవంతుడు కనిపిస్తాడని చెప్పాడు కదా అని దారికి అడ్డంగా నిలబడ్డాడట. అప్పుడు ఆ కుర్రవాడిని ఎద్దు వచ్చి పొడిచి వాడి వళ్లు హూనం చేసింది. మొత్తం శరీరం గాయాలు, రక్తంతో ఆశ్రమంలోని గురువు దగ్గరికి వెళ్లి గురువుగారూ మీరు భగవంతుడు ఎక్కడైనా కనిపిస్తాడని చెప్పారు మరి భగవంతుడు కన్పించలేదు కదా అని అడిగితే అప్పుడు గురువుగారు భగవంతుడు లేడని కాదు బాబూ, భగవంతుడున్నాడు, ఆ భగవంతుని రూపంలోనే అతను వచ్చి ఆపద వస్తుంది నువ్వు తప్పుకో బాబూ అని చెప్పినా నువ్వు వినకుండా మొండిగా, మూర్ఖంగా వెళ్లి ఎద్దుకు ఎదురుగా నిలబడ్డావు కనుకనే అది పొడిచిందని చెప్పారు.

కాబట్టి ఇన్వాళ కష్టం వచ్చినప్పుడు ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను కరవు నుండి ఆదుకోవడం కోసం చేసే కార్యక్రమాలలో మీరు అండగా నిలవాలి. ఆ విధంగా కాకుండా ఈ ప్రభుత్వం ప్రజలను ఏం ఆదుకుంటుంది, వారికి ఏం చిత్త శుద్ధి ఉంది, మేఘ మథనం, వరుణ యాగాలు చేస్తే వర్షం వస్తుందా, మంత్రాలకు చింతకాయలు రాలుతాయా అనే విధంగా ప్రసంగాలు చేయడం చాలా తప్పు.

శాసనసభలో ముఖ్యమంత్రిగారు చిత్తశుద్ధితో, అంకిత భావంతో రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో చేసే గొప్ప కార్యక్రమాలకు మీరందరు కూడా సహకరించాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. మీనాక్షి నాయుడు(ఆదోని)ః- అధ్యక్షా, మా రాయలసీమ ప్రాంతంలో ఖరీఫ్‌లో ప్రధానమైన మెట్ట పంట వేరుశనగ. రాయలసీమలో అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను ఎక్కువ విస్తీర్ణంలో వేస్తారు, తర్వాత కర్నూలు, కడప, చిత్తూరు. గత సంవత్సరం మా జిల్లా రైతాంగం తరఫున మా పార్టీ వారితోబాటు సి.పి.ఐ, సి.పి.యం వాళ్లందరు కూడా కర్నూలు జిల్లాలో వేరుశనగ పంటకు విపరీతంగా నష్టం జరిగింది కనుక వేరుశనగ పంటకు నష్ట పరిహారం, ఇన్సూరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మరి విప్ గారు చెప్పినట్లుగా వారి జిల్లాలో నష్టపోయిన పంటలకు సంబంధించి రైతులకు నష్టపరిహారం వచ్చిందంటే దానికి కారణం మన వ్యవసాయ శాఖ మంత్రి గారు అదే జిల్లాకు చెందిన వారు కనుకనే వచ్చిందని మేం భావిస్తున్నాం . కడప జిల్లాకు కూడా నష్ట పరిహారం వచ్చిందంటే ముఖ్యమంత్రిగారు అదే జిల్లాకు చెందిన వారు కనుకనే వచ్చిందని మేం భావిస్తున్నాం . మరి మా జిల్లాలోని రైతాంగానికి నష్ట పరిహారం చెల్లించకపోవడానికి కారణం ఏమిటి, వారు ఏం అన్యాయం చేశారు? పంట నష్ట పరిహారం చెల్లింపుల విషయంలో జిల్లా పరిషత్ మీటింగులో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా మాట్లాడారు. అక్కడ మాట్లాడిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఈ సభలో కూడా మాట్లాడాలి. అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా అనంతపూర్, కడప జిల్లాలకు వేరుశనగ పంటకు నష్టపరిహారం వచ్చినప్పుడు కేవలం కర్నూలు జిల్లా రైతాంగానికి ఎందుకు రాలేదని జిల్లా అధికారులను నిలదీశారు.

మేం వేరే జిల్లాలకు వచ్చిందని బాధ పడటం లేదు. మా జిల్లాలో ఉన్న రైతాంగమంతా మమ్మల్ని చేతగాని ఎమ్మెల్యేలనుకుంటున్నారు. కాబట్టి గత సంవత్సరం అయిపోయింది కాబట్టి ఈ సంవత్సరం మా నియోజక వర్గంలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలందరూ కలిసి పొలాలను చూసి వచ్చారు. మా జిల్లాలో వేరుశనగ పంట మొత్తం నాశనమైంది. వేరుశనగ పంటకు వెయ్యి రూపాయలు కూడా వచ్చే పరిస్థితులు లేవు. ఈ సంవత్సరమైనా మా జిల్లా రైతాంగానికి న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి గారు, వ్యవసాయశాఖ మంత్రి గారు చూడాలి. ఎందుకంటే నిన్ననే ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుంటున్నామని చెబితే వేరే ముఖ్యమంత్రి గారు విని ఆశ్చర్యపోయారని చెప్పారు, చాలా సంతోషం. మా జిల్లాలో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి గతంలో అనంతపురం జిల్లాలో ఏవిధంగా నష్టపరిహారం ఇచ్చారో అదే విధంగా మా జిల్లా రైతాంగానికి కూడా నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి(ఆళ్లగడఎ)ః- అధ్యక్షా, రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల మొత్తం ఖరీఫ్ పంట ఎంత మేరకు నష్టమైంది, వేసిన పంట ఎంత మేరకు నష్టమొచ్చింది? వేయలేక పోయిన పరిస్థితుల వల్ల ఈ రాష్ట్రంలో ఎంత వరకు నష్టం వచ్చిందనే అంచనాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయా లేవా అని

అడుగుతున్నాను. దాంతో పాటు పంట వేసి నష్టపోయిన రైతాంగానికి పంటల బీమా పథకాన్ని వర్తింపు చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా ఖరీఫ్ పంట గురించి రైతాంగం ఎలాగూ ఆశలు వదులుకున్నారు కాబట్టి రబీ పంటకైనా స్పష్టమైన ప్రణాళిక ప్రభుత్వం చేస్తుందా లేదా అనే విషయాన్ని కూడా ప్రభుత్వం తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. 2004 నుండి 2008 సంవత్సరాలలోనే మనకు ఆహార ధాన్యాలు రికార్డు స్థాయిలో ఉత్పత్తి ఉన్నా నిత్యావసర వస్తువుల ధరలు నలభై శాతం పెరిగాయి. మరి పంటలు పండక కరవు పరిస్థితులు ఏర్పడినప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయడానికి ప్రభుత్వం ఏ విధమైన ప్రణాళికలు చేస్తుంది, ఏ వస్తువులైతే ఈరోజు మార్కెట్‌లో ధరలు ఎక్కువగా ఉన్నాయో అటువంటి వస్తువులను ఎక్కువగా కొనుగోలు చేసి మార్కెట్‌లోకి విడుదల చేస్తే తప్ప, గోదాములలో నిల్వ చేసిన నిత్యావసర వస్తువులు బయటికి వచ్చే పరిస్థితులు లేవు కాబట్టి ఆ విధంగానైనా ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో కొని మార్కెట్‌లోకి విడుదల చేసే అవకాశం ఉన్నదా లేదా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

రాష్ట్రంలో పశుగ్రాసం కొరత వల్ల పశువులను కబేళాలకు పంపిస్తున్నారు అటువంటి పశువుల మేత కోసం ప్రభుత్వం ఏ విధమైన ప్రణాళిక చేసుకున్నది? ముఖ్యంగా పశువులకు కూడా బీమా పథకాన్ని వర్తింపచేసే విధంగా ప్రభుత్వం ఒక ప్రణాళిక చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా కరవు వచ్చినప్పుడు అమర్త్యసేన్ లాంటి వారు చేసిన సూచనల ప్రకారం ప్రజలకు కొనుగోలు శక్తి పూర్తిగా తగ్గిపోతుంది కాబట్టి ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగే విధంగా ఉపాధి హామీ పథకాలను పెద్దయెత్తున వ్యవసాయ పనులకు గాని, వలసలు పోకుండా నివారించడానికి ప్రభుత్వం ఏ మేరకు ఉపాధి హామీ పథకాన్ని చేపట్టబోతున్నది తెలియజేయాలని కోరుతున్నాను.

అదే విధంగా రాష్ట్రంలో కరవు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఫీజుల రాయితీల విషయంలో లక్ష రూపాయల ఆదాయం కంటే తక్కువ ఉన్న వారికే ఫీజులు మాఫీ చేస్తున్నారు. ఆవిధంగా కాకుండా రాష్ట్రంలో ఉన్న కరవు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులందరికీ ఫీజులు మాఫీ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.30

ఆ విధంగా కాకుండా ఇప్పుడు రాష్ట్రంలో సెలకొన్నటువంటి కరువు పరిస్థితులను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం విద్యార్థులందరికి కూడా ఫీజులు మాఫీ చేయాలని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వరి పంటకు మద్ధతు ధర వెయ్యి రూపాయలకు పెంచాలని చిరంజీవి గారు ప్రభుత్వాన్ని కోరారు. ఆ విధంగానే, వేరుశనగ పంటకు కూడా మద్ధతు ధర పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా ముఖ్యంగా కరువులో ప్రధానమైనటువంటి సమస్య త్రాగునీటిసమస్య. అటువంటి త్రాగునీటి సమస్య పరిష్కారానికిగానూ, గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లాకు ఒక కోటి రూపాయలను మాత్రమే ఇస్తున్నట్టు ప్రకటించారు. కానీ, ఆ కోటి రూపాయలు ఒక మండలంలోని ప్రజల త్రాగునీటి అవసరాలకే సరిపోదు. అట్లాగాకుండా కనీసం నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయలైనా మంజూరుచేస్తే తప్ప, ప్రజల త్రాగునీటి అవసరాలు తీరవు. ఇప్పుడున్నటువంటి కరువు పరిస్థితిని ఎదుర్కోలేము. త్రాగునీటి సమస్యను ప్రధానమైనటువంటి సమస్యగా ప్రభుత్వం గుర్తించి, నిధులను ఎక్కువగా కేటాయించాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: హరీష్ రావు గారు ఫ్రమ్ ది టి.ఆర్.ఎస్. ఎక్కువ సమయం తీసుకోకుండా, ముఖ్యమైన అంశాలనే ప్రస్తావించండి.

శ్రీ టి.హరీష్ రావు(సిద్ధిపేట): అధ్యక్షా, నేను ఓన్లీ రెండు, మూడు సూచనలను మాత్రమే ప్రభుత్వానికి ఇస్తాను.

ముఖ్యమంత్రిగారు మొన్న సభలో మాట్లాడుతూ, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఆత్మహత్య లకు ప్రతిపక్షాలు, పత్రికలే కారణమని అన్నారు. నేను మీద్వారా ప్రభుత్వాన్ని ముఖ్యంగా కోరేదేమిటంటే, రైతుల ఆత్యహత్యలు తగ్గాలంటే, ఆగాలంటే, రైతులను ఈ ప్రభుత్వం ఏ విధంగా వారిని ఆదుకుంటుందో ఒక స్పష్టత ఇవ్వాల్సిన అవసరంవుంది. రైతులకు ఒక మనోధైర్యాన్ని ఇవ్వాల్సిన అవసరం వుంది. ఊరికె ఒట్టి చేతులతో, నోటి మాటలతో మనం రైతులు ఆత్మ హత్యలు చేసుకోవద్దు అని వారికి ధైర్యం చెబితే సరిపోదు. మనం కొంతైనా చేతల రూపంలో ఏదైనా వాళ్లకోసం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరి ముఖ్యంగా ఈరోజున వున్నటువంటి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవడానికి మీరు క్రాప్ ఇన్సూరెన్స్ (crop insurance) ద్వారా సహాయం చేస్తారా? లేదా కనీసం ప్రభుత్వ పరంగా రైతులకు క్రాప్ డామేజ్ (crop damage) ద్వారా, అంటే కనీసం రైతు పెట్టిన పెట్టుబడైనా తిరిగి ఇవ్వడం ద్వారా వారికి సహాయం చేస్తారా? లేదా పంట ఋణాలను మాఫీ చేయడం ద్వారా వారిని ఆదుకుంటారా? ఏ విధంగా రైతులను ఆదుకుంటారనేటటువంటిది ప్రభుత్వం స్పష్టం చేయాలని మీద్వారా కోరేది మొదటిది. రెండవ అంశం ఏమిటంటే, ఇ.జి.యస్. రూరల్ డెవెలప్‌మెంట్ మంత్రి గారు సభలో వున్నారు. రైతును ఆదుకోవడం కోసం, ఈరోజున రాష్ట్రంలోనిగ్రామాల్లో చాలా చోట్ల వర్షాలు కురి యక, వారికున్నటువంటి వ్యవసాయ బావుల్లోని నీటిమట్టాలు అడుగంటాయి. ఆ కారణంగా రైతులు డీపెనింగ్ ఆఫ్ వెల్స్ (deepening of wells) అడుగుతున్నారు. ఇ.జి.యస్‌లో డీపెనింగ్ ఆఫ్ వెల్స్ అలౌవ్ చేయడం లేదు. నేను రూరల్ డెవెలప్‌మెంట్ శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ డీపెనింగ్ ఆఫ్ వెల్స్‌ను ఇ.జి.యస్.లో అలౌవ్ చేసినట్లైతే, రైతులు కనీసం ఒక పావు ఎకరమో, అర్ధ ఎకరమో, లేదా ఎకరం భూమిలో కనీసం పశువులకు గడ్డి కోసమైనా నీళ్లు రావడానికి అక్కడ అవకాశం వుంటుంది కనుక డీపెనింగ్ ఆఫ్ వెల్స్‌ను ఇ.జి. యస్.లో అలౌవ్ చేయాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. రెండవది.....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రెండు సలహాలు పూర్తి అయినాయి కదా!

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, అంటే నాలుగైదు ఇష్యూస్ మాత్రమే వున్నాయి. ప్రభుత్వానికి నేను సూచనలు, సలహాలు మాత్రమే ఇస్తున్నాను.

తెలంగాణ ప్రాంతంలోని చాలా చోట్ల కూడా బోర్లలో నీరులేక, ఇంకిపోయి ఆగి నీరు పోస్తున్నాయి బోర్లు. దానికారణంగా స్ప్రింక్లర్స్ గానీ, డ్రిప్ వ్యవస్థ సరిగ్గా నడవడం లేదు. దాని వల్ల రైతులు అడిగేదేమిటంటే, రెండు, మూడు బోర్లను కలిపి ఒక సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును కట్టుకుంటాం, మళ్లీ అక్కడి నుండి డ్రిప్ ద్వారా నీళ్లను పారించుకుంటాం, మా బోర్లల్లో నీటి మట్టం పడిపోయి, తగ్గిపోయి, బోర్లు ఆగుతూ నీరు పోస్తున్నాయని అంటున్నారు. కాబట్టి, ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు కట్టడానికి రైతులకు ఇ.జి.యస్. ద్వారా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా రైతుకు వ్యవసాయ పనులకు, ఇ.జి.యస్.కు కూడా లింక్ చేస్తూ, కొంతైనా ఈ యొక్క లేబర్ కాంపొనెంట్ (labour component) లో ఇ.జి.యస్. ద్వారా దాన్ని

అందుకోవడం ద్వారా, రైతుకు ఒక ధైర్యాన్ని, విశ్వాసాన్ని కల్గించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా, గ్రామీణ ప్రాంతాల్లో వున్నటువంటి ప్రజానీకానికి ఇ.జి.యస్.ద్వారా పనులు చేసుకోమంటున్నాం. పట్టణప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి కూలీలను ఏ విధంగా ప్రభుత్వం ఆదుకుంటుంది, వారికి ఏ రకంగా పట్టణ ప్రాంత కూలీలకు ప్రభుత్వం పనికల్పిస్తుంది, పట్టణ ప్రాంత కూలీలు కూడా వ్యవసాయం మీదనే ఆధారపడివున్నారు. ఎందుకంటే పట్టణ ప్రాంతాల్లోని మార్కెట్ యార్డ్‌ల్లో పనిచేసే కూలీలు కావచ్చు, రైస్ మిల్లుల్లో పనిచేసే కూలీలు కావచ్చు, వాళ్లు కూడా కూలీపనులు లేనందున వాళ్లు వలస వెళ్లే ప్రమాదం వుంది. కావున పట్టణ ప్రాంత కూలీలను కూడా ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. చివరిగా, ఈ క్యాటిల్ క్యాంప్స్ విషయంలో, మండలానికి ఒకచోటో లేదా రెండు మండలాలకు కలిపి ఒకచోటో అని ప్రభుత్వం అంటుంది. దాని వల్ల చాలా ఇబ్బంది వస్తుంది. అక్కడ పశువులకన్నింటికి మంచినీరు సరఫరాచేయడానికి మంచినీటి సరఫరా గానీ, నీటి తొట్టిలు గానీ, అక్కడికి నీరు అందించడానికి వెంబడి వచ్చే అటెండెంట్‌కు భోజన వసతి కల్పించడంలో గానీ అనేక ఇబ్బందులు వచ్చే అవకాశం వుంటుంది కనుక, ఏ గ్రామానికి ఆ గ్రామానికి గ్రామ కమిటీలను వేసి పశుగ్రాసాన్ని గ్రామాల ద్వారా అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: నెక్స్ట్, ఫ్రమ్ ద కాంగ్రెస్, రామచంద్రా రెడ్డి గారు,

శ్రీ కె.రామచంద్రారెడ్డి(రాయదుర్గం): అధ్యక్షా, కరువు గురించి అన్నిపార్టీల సభ్యులందరూ మాట్లాడుతున్నారు. కానీ కరువు గురించి, కరువుకు నిర్వచనం చెప్పాలంటే, అనంతపురం జిల్లా కరువులో పుట్టి, కరువులో పెరిగి, ప్రతినిత్యం కరువుతో యుద్ధంచేస్తూ, బ్రతుకుతున్నటువంటి జిల్లా అనంతపురం జిల్లా ఈరోజు. అందరు సభ్యులు ఈరోజున సభలో కరువు గురించి మాట్లాడితే, మేము కరువును అనుభవించి, కరువుతో ప్రతినిత్యం యుద్ధంచేసి, దానితో బ్రతుకుతున్న వాళ్లం మేము. ఈ సందర్భంలో గత ఐదు సంవత్సరాలకు, అంతకు ముందు తొమ్మిది సంవత్సరాలతో పోల్చిచూస్తే, తొమ్మిది సంవత్సరాలు కరువును అనుభవిస్తున్నప్పుడు ఎవరూ కూడా అనంతపురం జిల్లా కరువు గురించి మాట్లాడిన పాపాన పోలేదు. ఈరోజున ఇన్నీ కష్టాలు పడుతుంటేకూడా, అనంతపురం జిల్లాకు వచ్చేటటువంటి ఇన్సూరెన్స్ గురించి కూడా చాలా మంది విమర్శలు చేస్తున్నారు. పది టి.ఎం.సి.ల నీటిని అనంతపురం జిల్లాకు మళ్లిస్తుంటే, దాన్ని ఓర్చుకోలేక, అనంతపురం జిల్లా వాసులు మీరు చావండి అని, ఆ పది టి.ఎం.సి.ల నీటి డైవర్షన్‌ను కూడా అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇలాంటి వాళ్లు తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్న కాలంలో ఒక ప్రాజెక్టునైనా అనంతపురంజిల్లాలో నిర్మించారా? జిల్లాలో ఒక నీటి కాలువనైనా త్రవ్వినారా అని అడుగుతున్నాను. జిల్లాకు ఒక ప్రాజెక్టు నిర్మించలేదు, ఒక కాలువ త్రవ్వలేదు, కనీసం అనంతపురం జిల్లాను గురించి పట్టించుకున్న పాపాన పోలేదు ఆనాడు. ఒక మాటలో చెప్పాలంటే, తెలుగుదేశం పార్టీ చేసినంత ద్రోహం అనంతపురం జిల్లాకు ఎప్పుడు జరగలేదని తెలియ జేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, కరువు అంటే ఏమిటి? కరువంటే తినడానికి తిండిలేక, చేయడానికి పని దొరకక, రైతులకు పంట ఋణాలు దొరకక కష్టపడుతున్న సమయం. అలాంటి సమయంలో తినడానికి అన్నం లేకపోతే, ఈరోజున తినడానికి అన్నం కోసం కేవలం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ద్వారా పేద ప్రజానీకం కడుపు నింపుకుంటున్నారు. ఋణమాఫీ ద్వారా, రైతులు జీవితాంతం తీర్చినా కూడా తీరిపోనటువంటి పంట ఋణం, ఈరోజున ఋణ మాఫీ ద్వారా ఆ ఋణాన్ని మాఫీచేసి నందు వల్ల రైతు ఆత్మహత్యలు తగ్గాయి, ఆగిపోతు

న్నాయి. అదే విధంగా రైతులకు పావలా వడ్డీ ద్వారా ఋణాలు ఇవ్వడంతో, వాళ్లకు క్రొత్త ఆశలు చిగురించాయి. వాళ్లకు బ్రతకగలమనే ధైర్యం, మళ్లీ పంటలను పండించుకోగలమనే విధంగా ఆశ పెంచుకుని, బ్రతకడానికి ఆశ పుందనే విధంగా, పంట ఋణం పావలా వడ్డీకే అందడం ద్వారా, విత్తనాలు సబ్సిడికి దొరకడం ద్వారా, ఉచితంగా విద్యుత్ దొరకడం ద్వారా ఈరోజున వాళ్లల్లో బ్రతకాలనేటటువంటి ఒక ఆశ కల్గింది.

(సభలో అధికారపార్టీ సభ్యులచే చప్పట్లు)

ఎంతో మంది కరువు,కాటకాలతో అలమటించిపోతున్న తరుణంలో, విద్యుత్ బకాయిలు చెల్లించలేని స్థితిలో రైతులుంటే, అలాంటి సందర్భంలో విద్యుత్ బకాయిలను చెల్లించాలని వారిపై అక్రమ కేసులు బనాయించి, ఎన్నో కేసులు రైతులపై ఉన్నందున, ఆ కేసులకు వాళ్లు భయపడి, ఆ అవమానాలను భరించలేక ఆరోజుల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి. ఇలాంటి సందర్భంలో ఈరోజున ప్రతిపక్షాలు కరువు గురించి మాట్లాడుతున్నారు. వాళ్లకు తెలిసిన కవిత్వాన్ని, సాహిత్యాన్ని, పాండిత్యాన్ని అంతా ఒలకబోసి, కరువుపై సానుభూతి చూపే బదులుగా కరువును వైభవీకరిస్తున్నారు వీళ్లు. డ్రామా డైలాగుల్లాగ, చెప్పరాని డైలాగులన్నీ కరువుపై ఈరోజున మాట్లాడుతున్నారు. వాళ్లకు ఈరోజున కరువు వల్ల బాధలేదు, కరువు పుండడం వల్ల ప్రభుత్వాన్ని నిందించడానికి కరువును ఒక అవకాశంగా తీసుకుని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని లోలోపల వాళ్లు సంతోషపడుతున్నారు.

(సభలో అధికారపార్టీ సభ్యులచే చప్పట్లు)

ఇలాంటి వాటిని పదులుకోవాలి వాళ్లు. కరువు గురించి సానుభూతి పుండేది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మాత్రమే. డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వంలో ఎలాంటి కరువు గానీ, దాని ఛాయలు గాని లేకుండా వారు చూశారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సంబంధించి ప్రతి సమస్యకు కూడా ఒక సమాధానాన్ని చూపించారు.

(అంతరాయం)

ఈ సందర్భంలో ఒక విషయం ఏమిటంటే, రాష్ట్రంలో నిన్న, మొన్న విస్తారంగా వర్షాలు పడి, రాష్ట్ర ప్రజానీకం అంతా సంతోషపడుతుంటే, వీళ్లకు మాత్రం బాధగా పుంది. ఎందుకంటే, వర్షాలు పడితే, ప్రభుత్వాన్ని తిట్టడానికి మాకు అవకాశం లేదని, కరువు లేకపోతే ప్రభుత్వాన్ని నిందించడానికి మాకు అవకాశం లేదనే విధంగా, ఆ అవకాశం కల్పించమని లోలోపల పూజలు చేస్తున్నారు వీళ్లు.

(సభలో అధికారపార్టీ సభ్యులచే చప్పట్లు)

ఇలాంటి సందర్భంలో ప్రజలందరూ చూస్తున్నారు, అనంతపురం జిల్లాలోని ప్రజలు బాగా అర్థం చేసుకున్నారు. అనంతపురం జిల్లా ప్రజలకు తెలుసు. రాబోయే రోజుల్లో రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ఏమి చేస్తుంది, గతంలో తెలుగు దేశం పార్టీ ఏవిదంగా జిల్లాకు తీరని అన్యాయం చేసిందనే కోణంలో ప్రజలు అర్థం చేసుకున్నారు. దీనితోపాటు ప్రభుత్వానికి ఒక చిన్న విన్నపం చేస్తున్నాను. ఏమిటంటే, గ్రామానికైతే ఏదో ఒక విధంగా మంచినీళ్లు దొరుకుతున్నాయి. కానీ, అడవుల్లో వర్షాలు కురియక, అడవి జీవులకు నీళ్లు దొరకక, ఆ నీళ్ల కోసం జీవులు గ్రామాలకు, గ్రామ పొలాలకు వస్తున్నాయి. అక్కడ గ్రామ పొలాల్లో రైతులు ఉపయోగించిన క్రిమిసంహారక మందులు కలిసిన నీటిని, కలుషితమైన నీళ్లు త్రాగి, అక్కడి మేత మేసిన కారణాన జీవప్రాణులు ప్రాణాలు కోల్పోతున్నాయి. కొద్దిరోజుల క్రితం కొన్ని జింకలు మా ప్రాంతానికి వచ్చి ఆ కారణాన చనిపోతు

న్నాయి. అడవుల్లో కూడా అడవి జీవుల కోసం అక్కడక్కడ నీళ్లు నిల్వచేసే విధంగా ఏదైనా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నపం చేస్తున్నాను. మీరు నాకిచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: I have given enough opportunity. Mr. Chandrababu Naidu garu,

(ప్రతిపక్షపార్టీ నాయకుడైన శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు నిలబడి మాట్లాడుతుండగా, ప్రజారాజ్యంపార్టీ సభ్యురాలైన శ్రీమతి వంగా గీత గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కోరగా)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: శ్రీమతి వంగా గీత గారు,

మ.12.40

శ్రీమతి వంగా గీతావిశ్వనాధ్(పఠాపురం): అధ్యక్షా, కరువు గురించి చర్చలో అందరు మాట్లాడారు అన్నీ విషయాలు ప్రస్తావించారు. కరువు, వరద, జ్వరం, జబ్బు వచ్చినా ఏమి వచ్చినా ఎఫెక్టు అయ్యేది మహిళే, ఆ ఇంటి ఇల్లాలే ఎఫెక్టు అవుతుంది. ధరలు పెరిగినా కూడా ఇంటిని చక్కపెట్టలేక, అధిక ధరలకు కొనలేక ఎఫెక్టు అయ్యేది మహిళే. పాల దిగుబడి తగ్గుతుంది, ఫుడ్ సప్లమెంటు ఏది అందడంలేదు, పిల్లలకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఇప్పుడు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మాట్లాడారు, మంచినీటి శాఖ మంత్రి మాట్లాడారు. అన్నీ శాఖలు మాట్లాడినప్పుడు ఈ కరువులో ఎఫెక్టు అయ్యేది స్త్రీ. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గారిచేత కూడా మాట్లాడించాలి. స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ వారు ఆడ పిల్లలకు ఏమి అందిస్తారో చెప్పాలి. అంగన్ వాడి ద్వారా, డ్వాక్రా ద్వారా కాని మహిళలకు ఫుడ్ సప్లమెంటు ఇవ్వాలి . ప్రత్యేకంగా లోన్సు ఇవ్వాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని నేను కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు ఇటీవల కాలంలో 50 సంవత్సరాలలో ఎప్పుడు రానంత కరువు వచ్చిందని వారు చెప్పడం జరిగింది. వారు ఒప్పుకున్నారు. మేము అందరం కూడా దీనిని రాజకీయం చేయకూడదని చాలా స్పష్టంగా పదే, పదే విజ్ఞప్తి చేశాము. మీరు చూస్తున్నారు రూలింగ్ పార్టీ సభ్యులు మాట్లాడిన, మంత్రులు మాట్లాడినా మమ్ములను విమర్శించడం,అ సభ్యపదజాలం ఉపయోగించడం, దూషించడం ఇప్పుడు కూడా మీరు చూశారు. ముఖ్యమంత్రిగారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మమ్ములను విమర్శించడం, మమ్ములను తిడితే ఆత్మహత్యలు ఆగిపోతాయని అనుకుంటే తప్పకుండా తిట్టండి మేము భరించడానికి సిద్ధంగా వున్నాము. మమ్ములను విమర్శించి కరువు సమస్యలు పరిష్కారం అయిపోతాయి అంటే మీరు తిట్టండి, మీ మెంబర్సు చేత తిట్టించండి మేము భరించడానికి సిద్ధంగా వున్నాము. ఇప్పుడు కూడా తప్పట్లు కొడుతున్నారు. మీకు ఏమిటంటే ఈ సమస్యని రాజకీయ సమస్యగా మీరు చూస్తే మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. దానికి మేము బాధపడడం తప్ప చేయగల్గింది ఏమి లేదు. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోమని మరొకసారి నేను ఈ విషయంలో మేము చూసినా మొట్టమొదటిసారిగా మాట్లాడిన సభ్యుడు దగ్గర నుంచి మీరు రికార్డు చూస్తే వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యత ఇచ్చారు తప్ప సమస్యకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఇప్పుడు కూడా అనంతపురం జిల్లాకు సంబంధించిన సభ్యుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గురించి సంభోదించిన విషయం చూస్తే, మీరైనా మా రెస్క్యూకి రావాలి. మీరు కూడా రాలేక పోయారు. దానికి నా నిరసన తప్ప ఇంకొకటి లేదు. ముఖ్యమంత్రిగారు చాలా ఆనందపడుతున్నారు, నవ్వుతున్నారు, మీరు నవ్వుతూ దీనిని ఎంటర్‌టైన్ చేస్తూ ఒక ప్రక్క చేస్తున్నారు. ఇక్కడ ఫ్లోర్ లీడర్సు కాని అన్నీ

రాకీయ పార్టీలు ఏవిధంగా విషయం మాట్లాడడం మీరు ఏ విధంగా తీసుకుంటారు, 9వ రోజు జరిగింది. ముఖ్య మంత్రిగారు మేము అనేక విధాల ప్రయత్నం చేశాము. ఈ రోజు రూలింగ్ పార్టీ సభ్యులు అనుకుంటున్నారు ఇక్కడ ఏదో అరిస్తే, ఇక్కడ భయపడే వాళ్లు ఎవరు లేరు. రూలింగ్ పార్టీ కూడా ప్రజా సమస్యలను బట్టి ఆలో చించుకోవాలి. ఏ సమస్యపై ఏ విధంగా మనం ప్రవర్తించాలి అనేది నేర్చుకుంటే ప్రజలు కూడా మిమ్ములను అభి నందిస్తారు తప్ప మీ ఇష్ట ప్రకారం చేస్తే ప్రజలు అభినందించే పరిస్థితిలో లేరు. ఆ విషయం మీరు గుర్తు పెట్టు కోవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడారు నేను 1,2 క్లారిఫికేషన్లు అడగడానికి ప్రయత్నం చేశాను, ముఖ్యమంత్రిగారు అన్నారు లేదు, లేదు, నన్ను మాట్లాడనీయండి మీకు ఎంత సమయం కావాలంటే ఇస్తాము,మీరు మాట్లాడండి మళ్లీ నేను మాట్లాడుతాను అన్నారు. నేను మాట్లడినప్పుడు ఒకరు, ఇద్దరు మాట్లాడితే కూడా మేము ఈల్డు అయ్యాము, చైర్ స్పష్టంగా హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన తరువాత చాలా సీరి యస్ సమస్య కనీసం మేము కూడా మాట్లాడిన తరువాత నిన్ననే ఈ హౌస్ కన్‌క్లూడ్ చేయాలి. మేము ఈ సమస్యకు సంబంధించి పూర్తిగా సహకరిస్తున్నాము. మళ్లీ కూడా చెబుతున్నాము మీకోసం కాకపోయినా ప్రజల కోసం ఈ సమస్య పట్ల రాజకీయం చేయము పూర్తిగా సహకరించడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగావు న్నాము. మళ్లీ ఒకసారి ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాము మీరు గుర్తు పెట్టుకోవలసిన అసవరం వుంది. నిన్న మీరు ఒక మాట అన్నారు, మేము ఏదో ఒక ప్యానిక్ బటన్ ప్రెస్ చేస్తే ఇది మంచిది కాదు ప్రజలకు ధైర్యం ఇవ్వాలని మాట్లాడినారు. అదే సందర్భంలో మీరు చేసిన పనులు కూడా ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. ఈ రోజు చరిత్రలో ఇటీవల కాలంలో ఏ పేపర్లు చూసినా ఏక్కడ చూసిన 50 సంవత్సరాలుగా ఎప్పుడు రాని కరువు వచ్చిందని అందరు ఒప్పుకున్నారు, మీరు ఒప్పుకున్నారు. ఈ కరువును ఏ విధంగా ఎదుర్కోవలెనో ఎదుర్కో వడంలో మేము ఇచ్చిన సూచనలు తీసుకోవడానికి కాని మీరు చేపట్టే కార్యక్రమాలు మాత్రం ఆ దిశలో లేవు. ఆ విషయం మేము పదేపదే మీ మీద ఒత్తిడి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాము. ఆ రోజు మీరు ఆత్మహ త్యలు గురించి మాట్లాడినారు ఒకసారి మనం గుర్తుకు తెచ్చుకోవలసిన అవసరం వుంది. మీ దగ్గర ఆ రోజు ఏ సాక్ష్యాధారాలు లేవు 3 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని పదే, పదే చెప్పారు. మీరు సాక్షాత్తు సోని యాగాంధీగారిని తీసుకొచ్చారు. ఆ రోజు కూడా మీరు 99 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని ఒక్కొక్కరికి 22,500 రూపాయలు చొప్పున వసూలు చేసి అక్కడ ఇచ్చారు, సంతోషం . ఆ తరువాత ఆ 99 మంది అడ్ర సులు కూడా మీ దగ్గర లేవు, అంటే ఇది ఏ విధంగా చేశారో మీరు అర్థం చేసుకోవల్సిన అవసరం వుంది. మీరు రామచెన్నారెడ్డి కమీషన్ ద్వారా తెలుగుదేశం పార్టీ హయాంలో ఆత్మహత్యలు జరిగాయని ఎస్టాబ్లిష్ చేయడానికి ప్రయత్నం చేశారు. ఇంకొక ప్రక్క జయతీ ఘోష్ కమిటి వేశారు, దానిపైన కూడా ఎస్టాబ్లిషు చేసే ప్రయత్నం చేశారు. ఇప్పుడు వారు ఇద్దరు ఇచ్చిన రికమెండేషన్లు మీరు ఆమోదించారా అని నేను అడుగుతున్నాను. ఇంతవరకు ఆ రికమెండేషన్లు మీరు ఆమోదించలేదు. ఇంకో ప్రక్క రామచెన్నారెడ్డిగారు ఇచ్చిన రికమెండేషన్లు మీరు చూస్తే వెయ్యి మంది మాత్రం ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పే పరిస్థితి వచ్చింది. ఈ రోజు మేము సాక్ష్యాధారాలతో ఇచ్చాము.

మ.12.50

అధ్యక్షా, 5,800 మంది పేర్లు ఇచ్చాం. ఇటీవల కాలంలో 27 మంది అని మీరు చెబుతున్నారు. కాదు మా దగ్గర చాలా స్పష్టంగా లిస్ట్ వుంది. మీరు వెరిఫై చేయండి. వెరిఫై చేస్తే 165 మంది నిన్నటి వరకు రైతుల ఆత్మహత్యలు జరిగాయి. మా దగ్గర లిస్ట్ వుంది. మేము ముఖ్యమంత్రి గారిని అడిగాము, ఈ 165 మందిలో ఎవరు ఆత్మహత్యలు చేసుకున్నారో, కాదో చెప్పమనండీ. ఈయన ఆత్మహత్య కాదు, ఈయన వేరే కారణంతో ఆత్మహత్య చేసుకున్నాడని ఫలానా కారణముతో అని స్పష్టంగా మీ వైఖరి చెప్పండి. అప్పుడు

ప్రజలు కూడా ఆలోచిస్తారు. మీరు లోన్స్ అన్ని బ్రహ్మాండంగా ఇచ్చామని పదే పదే చెబుతున్నారు. నిన్ననే ఈ లిస్టు పంపించాం, మరల మీకు ఇంకొక లిస్టు పంపిస్తాం. ఈ రోజు రాష్ట్రంలో ముఖ్యమంత్రి గారు 5,800 మంది ఈ అయిదు సంవత్సరాలలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ 50 రోజులలో 165 మంది, 166 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మేము పేర్లు ఇచ్చాం, ఊరికే మాట్లాడడం లేదు. మేము అడ్రస్‌లు ఇచ్చాం, మేము వెరిఫై చేశాం, మేము కన్‌ఫర్మ్ చేసుకున్నాం. తర్వాతనే మీకు లిస్టు పంపిస్తున్నాం. మీరు చెప్పండి ఇది ఆత్మహత్య కాదు, ఇది రైతు సమస్య కాదు, ఇది వ్యవసాయ సమస్య కాదని మీరు చెప్పండి. ప్రజలకు కూడా మీరు ఆ మాట చెప్పండి. నిన్ననే కర్నూల్‌లో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ముఖ్యమంత్రి గారికి లెటర్ వ్రాశారు, టు ద చీఫ్ మినిస్టర్, ఆంధ్రప్రదేశ్, జోసెఫ్ అని బి.ఏ. చదువుకున్నాడు. Respected Sir, మీరు రైతులకు మేలు చేస్తున్నామని, మీరు రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారు. కాకపోతే రైతులకు ఒరిగిందేమిలేదు. రాయలసీమలో ప్రధాన పంట అయిన వరి, వేరుశనగలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోండి. నా చావుకు కారణం ఒక విధంగా చెప్పాలంటే శనగలు, అదేవిధంగా నాకు వున్న అప్పులు ఎక్కువ వున్నాయి. నాకు అప్పు ఇచ్చిన వారి నుంచి ఒత్తిడి ఎక్కువ అయింది. ఇంకొక్క కారణం సాయి రామ్ ఫైనాన్స్, ప్రొద్దుటూర్ లక్ష్మీనారాయణ రెడ్డి గారు నా చావుకు ముఖ్య కారణం. అధిక వడ్డీ వసూలు చేస్తూ, లేట్ వడ్డీ అని రు.40,000 వడ్డీ పైనా వడ్డీ వేశారు. మాటి మాటికి ఫోన్ చేసి ట్రాక్టర్ తీసుకొని పోతానని బెదిరిస్తున్నాడు. అయ్యా, ముఖ్యమంత్రి గారు నేను డిగ్రీ వరకు చదవుకున్నాను. కాలం కలిసి రాక వ్యవసాయం చేసుకుంటుంటే పరిస్థితులు అనుకూలించలేదు. ప్రభుత్వం నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. నాకు ఈ లోకంలో ఇంకా బ్రతకాలని ఆశ వుంది. కాకపోతే నాకు సమస్యలు అధికం అయ్యాయి దయవుంచి వరి, శనగలకు గిట్టుబాటుధరలు కల్పించి నాలాంటి పేద రైతులను ఆదుకోవాల్సిందిగా కోరుతున్నానని మీ పేరుతో ఒక లెటర్ పెట్టారు. నేను అడుగుతున్నాను దీంట్లో రెండు విషయాలు గుర్తుపెట్టుకోవాలి. రుణాలన్ని ఇప్పించారని మీరు అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులు లేకుండా చేస్తామని అన్నారు. మీరు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగా ఆయిన తర్వాత ఎక్కడైనా ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులు వుంటే వారి పైనా చర్య తీసుకుంటానని అన్నారు. అది పూర్తిగా ఫెయిల్ అయిందని ఆయన మరణవాంగ్మూలం క్రింద మీకే ఒక లెటర్ వ్రాశారు. వడ్డీ పైనా వడ్డీ చక్ర వడ్డీ కూడా వచ్చే పరిస్థితి వచ్చింది. మీరు నిన్న కూడా మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. రైతులందరూ చాలా ఆనందంగా వున్నారని మీరే ఒప్పుకున్నారు. మీరు గిట్టుబాటు ధర వచ్చిందని అన్నారు. రైతులకు బాధలు లేవని అన్నారు. అతను వరి, శనగ పంట వేసి గిట్టుబాటు ధర రాకుండా, అప్పు తెచ్చుకొని అప్పు తీర్చలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈయన ఏమి ముసలి వాడు కాదు. ఈ రైతుకు 27 సంవత్సరాలు వున్నాయి, పెళ్లి కూడా కాకమునుపు ఆత్మహత్య చేసుకున్నాడంటే జీవితం మీద విర్తకి వుండి కాదు. సమస్యలను ఎదుర్కొనే ధైర్యం లేక ఆయన ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చింది. నేను ముఖ్యమంత్రి గారిని అడిగుతున్నాను, "మీరు ప్యానిక్ బటన్ నొక్కే పని చేయవద్దండీ, మీరందరూ కూడా సహకరించండీ. అందరం కలిసి సమస్యను పరిష్కారం చేద్దాం" అని మీరు అన్నారు. మేము పూర్తిగా సహకరిస్తాం, మీరు కూడా ముందుకు రండీ, బేషజాలకు పోవద్దండీ. ఎందుకంటే ఈ రోజు కూడా 4 మంది, 5 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రతిరోజు పేపర్లలో వస్తున్నాయి, మనం ఈ చర్చ ప్రారంభించిన తర్వాత 50 మంది, 60 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది వాస్తవం, చాలా బాధకరం. మనం ఈ హౌస్‌లో వుండి కనీసం అలాంటి రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా వారికి మనోధైర్యం చెప్పాల్సింది పోయి, మీరు రాజకీయంగా కావాలని చెప్పి దూషించడం, మేము ఎన్నిసార్లు చెప్పినా మీరు మళ్లీ అదే పంథాలో పోతే అది మంచిది కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకని కరువు గురించి చర్చించడం మొదలు పెట్టి 9 రోజులు అవుతుంది, ఈ అసెంబ్లీలో ఇంకా చాలా విషయాలు వున్నాయి. ఇంతకు ముందు చాలా మంది పెద్దలు ఇక్కడ

చెప్పారు. ఎన్ని రోజులు చర్చించాలి? చర్చలతోనే ఈ సమస్యను పరిష్కారం చేద్దామని అనుకుంటున్నారా అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఈ రైతులకు మనం ఒక హామీ ఇద్దాం,అందరం కలిసి చెబుదాం, అందరం కలిసి ఒక ధైర్యం ఇద్దాం, అందరం కలిసి తిరుగుదాం. అందుకనే నేను ముఖ్యమంత్రి గారిని అడిగాను, మీరు ఏమి చేస్తున్నారో చెప్పమని అన్నాం. మొట్టమొదట చూస్తే 10 రాష్ట్రాలు కరువు రాష్ట్రాలుగా ప్రకటించారు. కరువు ప్రకటిస్తే ఏమిటి, ప్రకటించకపోతే ఏమిటి అని ముఖ్యమంత్రి గారు అంటారు. ఈ రోజు మీరు ఒక ప్రోగ్రాం చెప్పారు, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రు.4,000 కోట్లు ఖర్చు పెడుతున్నాం, ఇంకా రు.2,000 కోట్లు కావాలని అన్నాం, ఇంకా అదనంగా రు.2,000 కోట్లు కావాలంటే ఇస్తామని అన్నారు. కాబట్టి ఆ డబ్బులు ఖర్చు పెడుతున్నారు. మన ప్రోగ్రామ్స్ గురించి మీరు ఒకటి కూడా చెప్పే పరిస్థితిలో లేరు. ఈ రోజు నేను ఇంకొక్కటి కూడా కోరాను, రోశయ్య గారు వున్నారు. అవసరం అయితే మీరు బడ్జెట్‌లో రిఅప్రాప్రీయేషన్ తీసుకొని రండి. ముందుగా కరువులో ఏవరైతే బాధితులు వున్నారో, వారిని ఆదుకోలేకపోతే మనం మాటలతో బడ్జెట్ ఉపన్యాసాలు ఇస్తే వారికి అర్థం అయ్యే పరిస్థితి వుండదు. ఆ విషయం గుర్తుపెట్టుకోమని నేను ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. అందుకనే మీరు ఇంకొక్క విషయం చూస్తే, ఈ రోజు కరువును ఎందుకు ప్రకటించాలంటే ఒకసారి ప్రధాన మంత్రి గారు అన్నారు, మేము కరువు రాష్ట్రాలకు సహాయం చేయాలని అనుకున్నాం కాని, రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు రావడం లేదు. కాబట్టి మేము సహాయం చేయాలేకపోతున్నామని వారు మాట్లాడే పరిస్థితి వచ్చింది. ప్రధాన మంత్రి గారు మీటింగ్ పెట్టారు, ఇంకొక్క ప్రక్క మీరు సిడబ్ల్యుసి మీటింగ్ పెట్టారు. 20 శాతం ఒక సంవత్సరం జీతాలలో ఇస్తామని మీరు నిర్ణయం తీసుకున్నారు. దానికి మేము కూడా సహకరిస్తాం, తెలుగు దేశం పార్టీ ఎంఎల్‌ఏ లు మరియు ఎంఎల్‌సీ లు కలిసి మూడు నెలల జీతం ఏదైతే మాకు వస్తుందో దానిని కరువు నివారణ చర్యల నిమిత్తం ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నాం. పూర్తిగా సహకరిస్తాం, మీరు కూడా సహకరించండీ. కించ పరిచే విధంగా మాట్లాడి మీరు ఏదో అపర్‌హ్యాండ్ తీసుకుంటామంటే మా పైనా మీరు అప్పర్‌హ్యాండ్ తీసుకోవడం కాదు. కరువు బాధితులు ఏవరైతే వున్నారో వారి పైన అప్పర్‌హ్యాండ్ తీసుకోవాలని అనుకుంటున్నారు. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలని మరొకసారి కోరుతున్నాను. నిన్న ఇదే హౌస్‌లో మనం మాట్లాడాం, మీకు రాజకీయాలు కొత్త కాదు, మాకు రాజకీయాలు కొత్త కాదు. నిన్న మధ్యాహ్నం 1.30 అయింది మీరు ఆకలి వేస్తున్నదని వెళ్లిపోయారు. మనందరం కలిసి ఏమి మెస్సేజ్ ఇచ్చాం? అవసరం అయితే మీరు రూమ్‌లోకి వెళ్లి భోజనం చేసి రావచ్చు. తప్పు లేదు, కావాలంటే అర్థ గంట హౌస్‌ను అడ్జర్న్ చేద్దాం, అడ్జర్న్ అయిన తర్వాత మరల సమావేశం అయి మనం సమస్య పైనా మాట్లాడుకొని సమస్య పైనా సంఘీభావాన్ని తెలియజేయడమే కాకుండా అందరం కలిసి ఒక మెస్సేజ్ ఇచ్చి వుంటే ఎంత బాగా వుండేది. అది ఇవ్వలేకపోయారు, అది అయిన తర్వాత ఆఫీసర్స్ మీటింగ్ అని అన్నారు, మీరే కాదు ఆఫీసర్స్‌తో మేము మీటింగ్ పెట్టాం. ఆఫీసర్స్‌తో మీటింగ్ అంటే ఆఫీసర్స్ మన కోసం వెయిట్ చేస్తారు. ఇక్కడ అసెంబ్లీలో చెప్పవలసిన విషయాలు మీరు ఆఫీసర్స్‌తో చెప్పవల్సినటువంటి పరిస్థితి వచ్చింది. ఇది మంచి సంప్రదాయం కాదు. మనం నిర్ణయాలు తీసుకోవాలి, నిర్ణయాలు తీసుకున్న తర్వాత అధికారులు ఆ నిర్ణయాలను అమలు చేస్తారు. మీరు రివర్స్‌లో వస్తున్నారు. అది కరెక్ట్ కాదని నేను మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. నేను ఈ రోజు ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ రోజు మనందరం గుర్తు పెట్టుకోవాల్సింది కరువు మండలాల పైన బేషజాలలకు పోవద్దండీ. దేశంలో ఎక్కడా లేనంత కరువు మన రాష్ట్రంలో వుందని మీరు చెప్పారు. రికార్డ్స్ వున్నాయి. ఉత్తర ప్రదేశ్ తర్వాత రెండవ రాష్ట్రంగా మన దగ్గరనే చాలా తీవ్రంగా కరువు వుంది. మొన్న రెండు రోజులు వర్షం పడితే కొంత వర్షం వచ్చిందని అనుకున్నాను. ఆ వర్షం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఫిగర్సే 50 శాతం డెఫిసిట్ వుంది. ఇంతవరకు చూస్తే చరిత్రలో ఎప్పుడు కూడా ఎంత పెద్దఎత్తున కరువు రాలేదు. 1950వ సంవత్సరం నుంచి

మనం ఒకసారి ఫిగర్స్ చూస్తే, 1952-53వ సంవత్సరంలో 28 శాతం. 1968-69వ సంవత్సరంలో 25 శాతం. 1972-73వ సంవత్సరంలో 34 శాతం. 1987-88వ సంవత్సరంలో 21 శాతం. 1994-95వ సంవత్సరంలో 24 శాతం. 2002-03వ సంవత్సరంలో 33 శాతం. 2004-05వ సంవత్సరంలో 23 శాతం. ఈ విధంగా కరువు వచ్చింది.

మ.1.00

ఈ సంవత్సరం ఇప్పటివరకు, వారి లెక్కల ప్రకారమే 50 శాతం పొలాల్లో పంట డెఫిసిట్ ఉంది. చెరువుల్లో, రిజర్వాయర్లలో నీళ్లు లేవు. నారు మళ్లు ఎండిపోయాయి. త్రాగడానికి నీరు లేదు. రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితి ఉంది. కలెక్టర్లు కొంతమంది ఫోన్లు చేసి గడ్డి ఎక్కడ దొరుకుతుందని అడుగుతున్నారు. మంత్రిగారేమో గడ్డికి సమస్యే లేదంటారు. గడ్డి ఎక్కడ ఉందో, ఎక్కడ నుండి గడ్డి తెప్పిస్తారో కూడా మంత్రిగారు చెప్పలేకపోతున్నారు. ఉన్నపళంగా గడ్డి రావాలంటే రాదు. గడ్డి గురించి ముందు జాగ్రత్త తీసుకొని, అడ్వాన్స్‌డ్‌గా ప్లాన్ చేసుకోవాలి. గడ్డి దొరకకపోతే, గ్రీన్ పార్క్‌ని డెవలప్ చేసుకోవాలి. మన రాష్ట్రంలో 79 లక్షల హెక్టార్ల భూమిలో రబీ, ఖరీఫ్ పంటలు పండించాలి. కాని, 40 లక్షల హెక్టార్ల భూమిలో మాత్రమే రబీ, ఖరీఫ్ పంటలను పండిస్తున్నారు. అంటే, 48 శాతం భూమిలో మాత్రమే ఆ పంటలు పండిస్తున్నారు. 40 లక్షల హెక్టార్ల భూములలో పండించే పంటలలో సగం పంటలు ఎండిపోయాయి. వేరుశనగ, మొక్కజొన్న, వరి, సన్‌ఫ్లవర్, ప్రత్తి, జొన్న, ఆముదం పండించే పొలాలు ఎండిపోయాయి. ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని అడిగేదేమిటంటే, మా మీద ఇంత ఎదురుదాడి చేస్తున్నారే, వారి దగ్గర లెక్కలు ఉన్నాయా? 40 లక్షల హెక్టార్ల భూములలో పంట వేస్తే, ఎంత పంట పండిందో, ఎంత పంట ఎండిపోయిందో వారిని లెక్కలు చూసి చెప్పమనండి. ప్రభుత్వ అధికారులు వచ్చి వేసే లెక్కల కోసం ఎండిపోయిన పంటను రైతు అలాగే ఉంచడు. ఎండిపోయిన పంట ఎక్కడ ఉందో వారిని చెప్పమనండి.

మొన్న ఒక రైతు ఖరీఫ్ పంట వేసిన తర్వాత వర్షం పడింది. వర్షం కారణంగా పంట పాడయితే, రైతు పాడయిన పొలాన్ని దున్ని ఉలవలు వేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఇటువంటి సంఘటనలు వారు ఎప్పుడు రికార్డ్ చేస్తారని అడుగుతున్నాను. ఈ మధ్యకాలంలో నేను మహబూబునగర్ జిల్లాను సందర్శించడానికి వెళ్లినప్పుడు అక్కడ వర్షం పడుతుంటే, హనుమా నాయక్ అనే రైతు పొలాన్ని దున్నుతున్నాడు. అప్పుడు నేను అతన్ని పొలం ఎందుకు దున్నుతున్నావని అడిగితే, పాడయిన పొలాన్ని దున్నేస్తే, రెండు, మూడు వర్షాలు పడినప్పుడు ఉలవలు వేసుకుంటే, ఖర్చులకైనా డబ్బులు వస్తాయని అతను చెప్పాడు. మహబూబ్‌నగర్ ప్రక్కన ఒక వూరిలో, ఒక రైతు పాడయిన మొక్కజొన్న పంటను పశువులను పెట్టి మేయిస్తున్నాడు. అటువంటి సంఘటన ఎంత బాధాకరంగా ఉంటుందో ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకోవాలి. వారు చాలా శాతం భూములలో పంటలు వేయలేదు. వేసిన పంటలు ఎండిపోయాయి. వర్షాలు పడినప్పుడు మాత్రమే బ్యాంకులు రుణాలు ఇస్తాయి. ఒకవేళ వారు కరవు మండలాలు డిక్లేర్ చేసినా, వెంటనే వారు నిబంధనలను పరిశీలించి ఫ్రెష్‌గా రుణాలను మంజూరు చేయాలి. బ్యాంకులకు గవర్నమెంట్ డైరెక్షన్స్ ఇవ్వవచ్చు. రుణాల మంజూరుకు బ్యాంకులను ఫోర్స్ చేయవచ్చు. ఆర్‌బిఐ డైరెక్షన్స్ కూడా ఉన్నాయి. కరవు మాన్యువల్ చాలా స్పష్టంగా ఉంది. కరవు మాన్యువల్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంటే మనమే తయారు చేసుకున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక క్రైసిస్ మేనేజ్‌మెంట్ కమిటీ వేసింది. అది పెట్టిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి ఆ కమిటీని పెట్టింది. కేంద్ర ప్రభుత్వం కన్నా రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ముందు పెట్టి ఉంటే నేను సంతోషించేవాడిని. కేంద్ర ప్రభుత్వం వారు కమిటీ పెట్టి వారు ఆలోచన చేయమన్నప్పుడు, ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో కరవు డిక్లేర్ చేయకపోతే, ఈ అంశం ఎంత సీరియస్‌గా ఉంటుందో వారిని

ఆలోచించమనండి. ఇక్కడే కాదు, ఢిల్లీలో కూడా పెద్ద బ్యూరోక్రసీ ఉంది. కరవును ప్రకటించడంవల్ల మిగతా రాష్ట్రాలకు ఏం వచ్చింది, మనకు రానిది ఏమిటని వారు అన్నారు. కనీసం ముఖ్యమంత్రిగారు ప్రయత్నం అయినా చేయాలి. మనమందరం కలసి కేంద్రంపై వత్తిడి తీసుకువస్తే, కొంతవరకు అయినా మన రాష్ట్రానికి న్యాయం జరుగుతుంది. మిగతా రాష్ట్రాలకు వచ్చింది ఏమిటి, ఏమీ మనకు రానిది ఏమటని అనుకుంటూ, చర్యలు తీసుకోకపోతే చాలా ప్రమాదం. దేశం మొత్తం మీద 246 జిల్లాలను కరవు జిల్లాలుగా తేల్చారు. భారతదేశంలో సగం పైన కరవు ఉందని ఒప్పుకున్నారు. 50 సంవత్సరాలలో ఎప్పుడూ రాని విపత్తు ఈ సంవత్సరం వస్తే, ఇది జాతీయ విపత్తు అవుతుందా కాదా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. వారు ఎందుకు కేంద్రాన్ని ప్రెజరైజ్ చేయలేకపోతున్నారని అడుగుతున్నాను. ఒక జాతీయ విపత్తు వచ్చినప్పుడు, పెద్ద ఎత్తున సమస్య వచ్చినప్పుడు ఆ సమస్య పరిష్కారం చేయడంలో కూడా, అంతే ఎత్తున సమావేశం కావలసిన అవసరం ఉంది. అటువంటి సమావేశాన్ని వారు ఏర్పాటు చేయలేదని నేను బాధపడుతున్నాను. ఈ రోజున రైతులు ఎకరానికి రు. 10,000 చొప్పున నష్టపోయారు. రైతులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాను. వారు నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ ఇప్పిస్తారా ? ఇప్పిస్తే, ఎంతమంది రైతులకు ఇన్సూరెన్స్ వస్తుంది? రైతులకు పంట నష్టాన్ని ఇప్పిస్తారా? ఎంతమంది రైతులకు ఇప్పిస్తారు?

ప్రభుత్వం డ్వాక్రా సంఘాల గురించి ఎప్పుడూ చెపుతుంది. డ్వాక్రా సంఘాలలోని మహిళలు నాలుగు శాతం వడ్డీ చెల్లించాలని మహిళలకు తెలియక, పావలా వడ్డీ అనుకొని ఎక్కువ మొత్తంలో రుణాలు తీసుకున్నారు. రుణాలు తీసుకున్న మహిళలలో కొంతమంది మాత్రమే స్వయం ఉపాధికి ఖర్చు పెట్టారు. కొంతమంది మహిళలు తీసుకున్న రుణాలను, బియ్యం కొనడానికి, పప్పులు కొనటానికి, పిల్లల చదువులకు ఖర్చు పెట్టారు. మిగిలిన రుణాలను ఏదో విధంగా ఖర్చు పెట్టాలి కాబట్టి, మహిళలు మిగిలిన డబ్బులను వ్యవసాయానికై ఖర్చు పెట్టారు. కాని, ఈ రోజు వ్యవసాయం పూర్తిగా దెబ్బతిన్నది. రుణాలు తీసుకున్న మహిళలు అప్పుల పాలయ్యారు. రుణాలు తీసుకున్న మహిళలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని నేను అడుగుతున్నాను. మహిళలను ఏ విధంగా ఆదుకుంటారని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గతంలో అప్పులు లేని మహిళలు, ఇప్పుడు అప్పుల ఊబిలో చిక్కుకోవలసిన పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం మహిళలను లక్షాధికారులని చేస్తామని చెప్పింది. కాని, ఇప్పుడు మహిళలకు చాలా సమస్యలు వచ్చి, మహళలు చాలా భయంకరమైన పరిస్థితిలో ఉన్నారు. అప్పుల పాలైన మహిళలపై, ఇంట్లో భర్తలు కూడా వత్తిడి తీసుకువస్తున్నారు. మహిళలు చేసిన అప్పులను వారి భర్తలు చెల్లించవలసిన పరిస్థితి వచ్చింది. ఈ అంశాన్ని కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

మరొక ముఖ్యమైన అంశం ధరలు. ముఖ్యమంత్రి గారిని నేను ఒకటే కోరుతున్నాను. ధరల విషయంలో వారే ప్యానిక్ బటన్‌ను ప్రెస్ చేశారు. చక్కెర ధరలు పెరగబోతున్నాయని గతంలోనే మేము ముఖ్యమంత్రిగారికి చెప్పాం. చక్కెర ధరల విషయంలో మేము చాలా సార్లు ఆందోళన చేశాం. చక్కెరకు మద్ధతు ధర రాలేదు. రైతులకు అప్పులు ఇవ్వలేదు. అందువల్లనే, చెరకు రైతులు పంటలు వేయడం మానేశారు. అందువల్ల సమస్యలు కూడా వచ్చాయి. ఈ రోజున చక్కెర ధర రు. 36 అయింది. ఒక విషయం ప్రభుత్వం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ప్రజలు వారికి ఓట్లు వేశారు. ప్రజలు ఓట్లు వేసిన మూడు నెలల్లోనే చక్కెర ధర రు.19 నుండి రు.36 కు పెరిగింది. కందిపప్పు రు. 40 నుండి రు. 100 కు

పెరిగింది. బియ్యం రు.20 నుండి రు.40 కి పెరిగింది. ధరలు ఇంకా ఎంత పెరుగుతాయని నేను వారిని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు ధరలకు ఒక ప్రణాళికను తయారు చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు మార్కెట్ ఇంటర్‌వెన్షన్‌పై కూడా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

ముఖ్యమంత్రి గారికి నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. వారు నేను చేసిన సూచనలను డిమాండ్లు అనుకోకుండా, మేము చెప్పిన సూచనలను ఎందుకు అమలు చేయాలని వారు అనుకోకుండా, సూచనలను అమలు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు సమస్యలను సానుకూలంగా పరిష్కారం చేయడం చాలా అవసరం. తక్షణమే రాష్ట్రంలోని కరవు మండలాలను ప్రకటించండి. భేషజాలకు పోవద్దు. రాష్ట్రంలో త్రాగునీరు సమస్య ఉంది. మండలానికి రు.50 లక్షలు ఇవ్వండి. మున్సిపాల్టీకి కోటి రూపాయలు ఇవ్వండి. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమును వ్యవసాయానికి కూడా వర్తింప చేయండి. ప్రభుత్వం 50 శాతం ఇస్తే, అవసరమయితే రైతులు 50 శాతం పెట్టుకుంటారు. రైతు కూలీలు కూడా అవసరం కాబట్టి మినిమమ్ వేజెస్ కంటే పది రూపాయలు వారికి ఎక్కువ ఇచ్చినా నష్టం లేదు. రైతులు కష్టాల్లో ఉన్నారు కనుక ఇద్దరూ షేర్ చేసుకుంటే, పర్‌పస్ సర్వ్ అవుతుంది కనుక ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేయమనండి. రుణాలు మాఫీ కాని రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించండి. డ్వాక్రా సంఘాల మహిళల రుణాలను కూడా మాఫీ చేయండి.

అధ్యక్షా, రైతులకు తొమ్మిది గంటలు విద్యుత్ ఇస్తామని వారు అన్నారు. కనీసం ఏడు గంటలయినా రైతులకు విద్యుత్ సరఫరా చేయమనండి. వాటర్ కన్సర్‌వేషన్ కూడా ఒక ముఖ్యమైన అంశం. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, గుంటలు తవ్వి వర్షపు నీరు వెళ్లే విధంగా పైపులు పెడితే, ఆ నీరు అంతా చేరి పూట చెరువులుగా మారడం వల్ల, బోరుల్లో నీరు రీచార్జ్ అయ్యింది.

మ.1.10

అలాంటిదొకటి ఆలోచించండి. మొత్తం ఎక్కడికక్కడ చెరువులలో పూడిక తీస్తున్నారు. దానిని ఇంకా ముమ్మరం చేయండి. మామూలుగా చెరువులలో నీళ్లు ఉండే టైములో ఇప్పుడు పూడికలు తీసే పరిస్థితి వచ్చింది. ఇంకో పక్క ఎన్యూమరేషన్ కంప్లీట్ చేయండి. ఏఏ పంట వేస్తే ఎంత నష్టం వచ్చిందనేది వారం పది రోజులు చేయండి. మేము కూడా సహకరిస్తాము. ఆ లిస్టు పెట్టండి అసెంబ్లీలో. ఎమ్మెల్యేలు అందరం సహకరిద్దాం. ఎవరెవరు ఎంత పంట నష్టపోయారో అది చూడాల్సిన అవసరం ఉంది.

ఇప్పటికైతే కంటింజెన్సీ ప్లాను లేదు. మీరు ఆదర్శ రైతులన్నారు. ఆదర్శ రైతులెక్కడా పని చేయడం లేదు. వీళ్లకు సబ్జెక్టు తెలియదు. మేము విమర్శించడం కాదు. ముఖ్యమంత్రి గారు ఆలోచించుకోవాలి. వ్యవసాయం తెలియని వాళ్లని ఆదర్శ రైతులుగా పెట్టి చాలా దారుణంగా వారు ప్రభుత్వం ధనాన్ని దుర్వినియోగం చేసే పరిస్థితి ఉంది. మేము అడుగుతున్నాం. 50 వేల మందిని పెట్టారు. ఆ 50 వేల మంది క్వాలిఫికేషన్సు పెట్టండి. వాళ్లకి భూమి ఎంత వుంది? ఎక్కడ ఉంది? ఏం చదువు వుంది? వీళ్ల వల్ల ఏం లాభం ఉంది? డీటెయిల్సు పెట్టండి. కంటెంజన్సీ ప్లాను వుంటే 90 శాతం విత్తనాలను సబ్సిడీ మీద ఇవ్వండి. డ్రౌట్ మాన్యువ

ల్‌లో స్పష్టంగా చెప్పారు. కరువు వచ్చినపుడు పంట సరిగా రాదు. కొంత పంట వున్నా ఈల్డ్ సరిగా రాదు. అలాంటపుడు కొంత ఫెర్టిలైజర్ కూడా సబ్సిడీ మీద ఇవ్వాలని. 50 శాతం ఫెర్టిలైజర్ వేస్తే కొంతవరకూ అయినా పంట వస్తుంది. ఇంకో పక్క కరువు వచ్చినపుడు పంటకు తెగులు వస్తుంది. అలాంటి తెగులు వచ్చినపుడు మీరు 50 శాతంతో పెస్ట్‌ని ఇవ్వడం, పురుగు మందులు ఇవ్వడం, లేకపోతే ఉచితంగా మీరే కొట్టించడం లాంటివి చేయాల్సిన అవసరం ఉంది. పంట కొద్దిగా వున్నా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి, పంటను రివైవ్ చేయడం చాలా అవసరం. ఇంకో పక్క వాటర్ సెస్ ఉంది. దానిని రద్దు చేయండి. స్టూడెంట్సుకు ఫీజ్ వేవర్ ఇవ్వండి. సోషల్ వెల్ఫేర్ హాస్టల్సులో మెస్ ఛార్జీలను పెంచండి. స్కాలర్‌షిప్పులు చాలా బకాయిలు ఉన్నాయి. వాటిని క్లియర్ చేయండి. మిడ్‌డే మీల్సు స్కీమును రివైవ్ చేయండి.

ఇంతకు ముందు మిత్రులు చాలా మంది చెప్పారు. కరవులో అనారోగ్య సమస్యలు వస్తాయి. ఏజెన్సీ ఏరియాలో పౌష్టికాహారం లేదు. చాలా రోగాలు వచ్చే పరిస్థితి వుంది. అలాంటపుడు 25 కేజీల బియ్యం, ఒక కేజీ పప్పు ఉచితంగా సరఫరా చేసి, వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఇక పశువులకు మేత. నేను ఒకటే కోరుతున్నాను. ఇది మానవత్వంతో ఆలోచించాల్సిన అవసరం ఉంది. కొన్ని మేము ఉన్నపుడు చేశాము. ఎక్క డైతే చెరువులు ఉన్నాయో ఆ చెరువుల బెడ్‌లో బోర్లు వేసి, అక్కడ ఫాడర్ రెయిజ్ చేసి చుట్టుపక్కల గ్రామాలకు ఇచ్చాము. రైతులు గాని ఫాడర్ రెయిజ్ చేస్తే, అతని వద్ద డబ్బులకు ఫాడర్ కొని పశువులకు ఫాడర్ సరఫరా చేశాము. ఊర్లలో తొట్టెలు కట్టి నీళ్లు నింపాము. ఈ రోజు మీరు ఆ పని చేయకపోతే దానిని రివైవ్ చేయాల్సిన అవసరం ఉంది. అలాగే చేతివృత్తుల వారి రుణాలను మాఫీ చేయాలి.

అలాగే ఇంకో పక్క స్వామినాథన్ కమిటీ రిపోర్టు ఉంది. ఆ రిపోర్టును అసెంబ్లీలో చర్చిస్తారా? కొన్ని మనం చేయాలి, కొన్ని కేంద్రం చేయాలి. తర్వాత, ఇజిఎస్ కింద సోషల్ ఆడిట్ – నేను ఒకటే ముఖ్యమంత్రి గారిని కోరేది, దీనిని ఇంకా పకడ్బందీగా చేయాలి. మొన్న నారాయణ్‌ఖేడ్‌లో జరిగింది ఎమ్మెల్యే గారు చెప్పారు. అవే అనుభవాలు ఇక్కడ కూడా ఉన్నాయి. అందువల్ల సోషల్ ఆడిట్ రిపోర్టు అన్నీ అసెంబ్లీలో పెట్టండి. అది స్టాట్యుటరీ కూడా. మన యాక్టులో కూడా ఉంది. ఆ రిపోర్టు పెట్టగలిగితే మనం అందరం కూడా కాన్ సెంట్రేట్ చేస్తాము. పత్తిడి తీసుకువస్తాం. సక్రమంగా జరగడానికి అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని తెలి యజేస్తున్నాను.

డ్రౌట్ పెన్షన్సు ఇవ్వండి. ఇప్పుడిస్తున్న దానిని రూ.500 చేయండి. రెగ్యులర్‌గా ఇవ్వండి. రుణాలు మాఫీ చేశామని అన్నారు. మేమెప్పుడో స్వాగతం చేశాము. కాని ఎవరైతే రుణాలు కట్టేరో వారికి మాత్రం మాఫీ చేయలేదు. అవి కూడా బకాయిలు ఉన్నాయి. ఇది ఫస్టు టైము కాదు. 1990లో దేవీలాల్ డెప్యూటీ ప్రైమ్ మినిస్టరుగా ఉన్నపుడు నేషనల్ ఫ్రంట్ గవర్నమెంటులో రూ.10 వేల వరకూ రుణాలను మాఫీ చేశారు. ఇది అవసరం. ఈ రోజు ఇంకా పెద్ద ఎత్తున కరువు వచ్చినందున భేషజాలు అవసరం లేదు. రైతు బలంగా వుంటేనే కొంతవరకూ ఫుడ్ సెక్యూరిటీ వుంటుంది. నేను అడిగేది, డిమాండ్సు అనుకుంటారో, సూచనలు అను కుంటారో, ఏదైనా సరే, దయచేసి పాజిటివ్‌గా స్పందించి, ప్రజలకు అందరం కలిసి ఒక మెసేజ్ ఇద్దాం. మనోధై ర్యాన్నిద్దాం. ఈ ప్రభుత్వం ఉంది. అసెంబ్లీ జరుగుతోంది. ఈ అసెంబ్లీ సమావేశంలో అందరూ మాట్లాడుకు న్నారు. ఐకమత్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు అని ఒక మంచి మెసేజ్ ఇవ్వడం కోసం మీరు ముందుకు రావలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతూ, మరొకసారి హామీ ఇస్తున్నాం అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ పూర్తిగా

సహకరిస్తాం. మీరు కూడా కరువు బాధితులను దృష్టిలో పెట్టుకుని, భేషజాలకు పోకుండా అన్ని చర్యలూ తీసు కోవలసిందిగా మరొకసారి ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్ : స్పీకర్ సార్. చాలా విషయాలు ప్రస్తావించారు సభ్యులు. చాలా సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా నాగం జనార్దనరెడ్డి గారు సోషల్ ఆడిట్‌లో జరుగుతున్న అవినీతి గురించి ప్రస్తావించారు. నిన్న స్పష్టంగా చెప్పాను. గతంలో ఫుడ్ ఫర్ వర్క్‌లో ఎక్స్‌పీరియెన్సెస్‌ను దృష్టిలో వుంచుకుని, గతంలో ఏవైతే తప్పిదాలు జరిగాయో, వనికి ఆహార పథకంలో జరిగినవి మళ్లీ రిపీట్ కాకూడదని చాలా చర్యలు చేపట్టాము. చేపట్టిన చర్యలు కూడా క్లియర్‌గా చెప్పడం జరిగింది. కావాలంటే మరొకసారి చదివి వినిపిస్తాను. దీనికి జిల్లా కలెక్టర్లను బాధ్యుల్ని చేస్తూ ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మొత్తం మైనర్ ఇరి గేషన్, రెవిన్యూ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, పంచాయతీరాజ్, అగ్రికల్చర్ – ఈ డిపార్టుమెంట్సుకు సంబంధించిన అధికారులను పూల్‌గా డ్రా చేసి, ప్రతి మండలానికి జిల్లా స్థాయి అధికారులను స్పెషలాఫీసర్లుగా నియమిస్తూ ఆర్‌డివోల పర్యవేక్షణలో ఎండివో, ఎమ్మార్వో లను ఆదేశించి, ఎక్కడెక్కడైతే ఈ ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులు జరుగుతున్నాయో అక్కడ మస్టర్ రోల్సు వెరిఫికేషన్, మెజర్‌మెంట్సు, చెక్‌మెజర్‌మెంట్స్ బై వేరియస్ ఇంజనీర్స్ – ఇవన్నీ జరిగితే గాని పేమెంట్స్ చేయడానికి వీలు ఖచ్చితంగా లేదని; ప్రతి గ్రామంలో జరిగే పనులలో మస్టర్ రోల్స్ వెరిఫికేషన్ వారంలో కనీసం రెండు సార్లు జరగాలి అని చెబుతూనే; ఏదైతే నాగం జనార్దన రెడ్డి గారు చెప్పారో, పోస్టు మాస్టర్స్ అవినీతి వల్ల కూడా పేమెంట్సు సక్రమంగా జరగడం లేదని అంటే, పోస్టు మాస్ట ర్సుతో కూడా రెగ్యులర్ బేసిస్ మీద ఇంటరేక్ట్ అయ్యే అధికారాన్ని ఆర్‌డివోలకి, ఎమ్మార్వోలకి కల్పిస్తూ, పేమెంట్సు సక్రమంగా జనరేట్ అయ్యే విధంగా మేము చర్యలు చేపట్టడం జరిగింది.

(సోషల్ ఆడిట్ గురించి చెప్పమని కొందరు సభ్యులు కోరారు.)

Social Audit is already there in the Net. You please verify and come back to me. సోషల్ ఆడిట్ గురించి దయచేసి వినండి సార్.

డా. నాగం జనార్దన రెడ్డి : నెట్‌లో లేదు సార్.

శ్రీ వట్టి వసంత కుమార్ : జనార్దన రెడ్డి గారూ, దయచేసి వినండి. గతంలో ఇదే సభలో చర్చ జరి గింది ఫుడ్ ఫర్ వర్క్ గురించి. మీ డెప్యూటీ లీడరు గారు అశోక్ గజపతి రాజు గారు ఉన్నారు ఆ రోజు. ఫ్లోర్ ఆఫ్ ద హౌస్‌లో చెప్పారు, 20 శాతం అవినీతి కార్యక్రమాలు జరిగాయి, ఆ మాత్రం జరగకుండా వుంటాయా అని. ఈవేళ 90 ఉన్నాయా 70 ఉన్నాయా అని కాదు. ఈ రోజు 50 లక్షల మంది కూలీలు ప్రతి రోజూ ముందుకు వచ్చి ఉపాధి కార్యక్రమాలు చేసుకుంటున్నారంటే, ఈ ప్రోగ్రాం మీద ఎంత విశ్వాసం ఉంటే ఆ కార్య క్రమాలు జరుగుతున్నాయి? ఈవేళ 60–70 లక్షల మందికి ప్రతి రోజూ ఉపాధి కల్పించడానికి సిద్ధంగా ఉన్నా ము. మీరు దయచేసి అడిగిన ప్రతి క్లారిఫికేషనుకూ సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నాము.

(ప్రతి పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఈ రోజు మొత్తం భారతదేశం చెబుతోంది, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ప్రోగ్రాము ఇంప్లిమెంటేషనులో నెంబర్ వన్ పొజిషనులో ఆంధ్రప్రదేశ్ ఉందని. ఈ ఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో సోషల్ ఆడిట్‌లో గాని, ట్రాన్స్‌పరెంట్ మేనర్‌గా

కంప్యూటర్‌లో జనరేట్ చేసి ఆన్‌లైన్‌లో పెట్టడంలో గాని, ఈ రోజు ఆంధ్రరాష్ట్రం దీనిలో అగ్రగామిగా ఉందని నిన్న కూడా యూనియన్ మినిస్టర్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ మాట్లాడటం జరిగింది.
మ.1.20

I am answering every point that is raised. Kindly cooperate with me. There are so many aspects. With an endeavor to support the farmers we have taken up. వాటన్నిటి గురించి సవివరంగా సభ్యులకు తెలియకపోతే, వాటి గురించి సవివరంగా చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. దయచేసి please listen to me without any interruptions.

(అంతరాయం)

నాగం జనార్ధనరెడ్డి గారు వినండి. శతావధాన ప్రక్రియ జరిగేప్పుడు, దాంట్లో ఆ అవధాని యొక్క కాన్‌సన్‌ట్రేషన్‌ని డైవర్ట్ చేయడానికి ఉండే 108 మంది పృచ్ఛకుల్లో 'అప్రస్తుత ప్రసంగి' అని ఒక క్యారెక్టర్ ఉంటాడు. కేవలం ఆ అవధానిని డైవర్ట్ చేయడానికి ఆయన ఉంటాడు. సీరియస్‌గా డిస్కషన్ జరుగుతుంటే, అయ్యో 'ఐశ్వర్యరాయ్‌కి ఏదో స్వైన్‌ఫ్లూ' వచ్చిందంట అనే పద్ధతిలో ఆయన మాట్లాడుతుంటారు. రాష్ట్రంలో ఉన్న దుర్భిక్షంపై సీరియస్‌గా చర్చ జరుగుతోంది. What is the Endeavour and what are the efforts taken up by the Government అన్నది ఈ రోజు మా సభ్యులందరకు వినిపిస్తున్నాము. మీ ద్వారా ప్రజలందరికి వినిపిస్తున్నాము. దయచేసి వీరందర్ని అన్ ఇన్‌టరప్టెడ్‌గా వినాలని కోరుతున్నాను.

(అంతరాయం)

బోర్‌వెల్స్ డీపెనింగ్ గురించి చాలా మంది సభ్యులు అడిగారు. ప్రత్యేకించి రాజేందర్‌గారు మాట్లాడారు. రాష్ట్రంలో 'ఓల్టా' యాక్ట్ ఉంది. ఒక ప్రక్కన ఈ సంక్షోభ సమయంలో గ్రౌండ్ వాటర్ డిప్లీట్ ఔతోంది. ఎక్కడైతే డ్రింకింగ్ వాటర్ బోర్ వెల్స్ ఉన్నాయో, అవి ఎండిపోయినప్పుడు, డీప్‌గా మళ్లీ మళ్లీ త్రవ్వించినా ప్రయోజనం ఉండదని, చుట్టు ప్రక్కల ఉండే వ్యవసాయ బోర్లు చాలా డీప్‌గా ఉన్నాయి, కాబట్టి టెంపరరీగా వేసినా అవి మళ్లీ డ్రై అయ్యే పరిస్థితులు ఉంటాయని, అక్కడ ఉన్న అగ్రికల్చర్ బోర్స్‌ని ప్రైవేటైజ్ చేసుకోమని, రైతులకు నష్టాన్ని, దాని మెయింటెనెన్స్ కాస్ట్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. చాలా మంది సభ్యులు రీ ఛార్జ్ ఆఫ్ ఓపెన్ వెల్స్ గురించి అడిగారు. Already we have put this under NREGS దీని కోసం దాదాపు మూడు వందల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గతంలో Food for Work కార్యక్రమంలో చాలా మ్యాసీవ్ లెవల్లో అవకతవకలు జరిగాయి. కాబట్టి, కాషియస్ ఎఫర్ట్‌తో వెళ్లాలని మేము నిర్ణయం తీసుకొన్నాము. హరీష్‌రావు, రాజేందర్ గార్లు కొన్ని యాస్పెక్ట్స్‌లో ఈ Deepening of open wells కావాలని అడిగారు. స్పెసిఫిక్‌గా వారు పాయింట్ అవుట్ చేశారు. మేము ముందుగా పైలెట్ ప్రాజెక్టు మోడ్‌లో టేకప్ చేసి,ఎటువంటి అవకతవకలు లేకుండా చెక్‌లో పెట్టాలని చూస్తున్నాము.

చిన్న చిన్నప ట్టణాల్లో Urban agglomeration area ల్లో చాలా మందికి జాబ్ కార్డ్స్ రాలేదు. వీరికి ఉపాధి కల్పిస్తే వారు పనిచేసుకోడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే దీనికి ఆమోదం తెలిపారు. అర్బన్ అగ్లామరేషన్‌లోను, చిన్నచిన్న పట్టణాల్లో ఉండే ప్రజలకు కూడా ఈ ఎన్.ఆర్.ఇ.జి.ఎస్.లో పనులు కల్పించే ప్రయత్నాలు చేస్తున్నాము. ఈ ఫాడర్ గురించి పెద్దఎత్తున అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడెక్కడైతే వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ ఇప్పటికే చేపట్టామో, ఎక్కడెక్కడైతే ట్యాంక్ బెడ్ ఏరియాలు ఉన్నాయో, వాటన్నిటిని వంద శాతం సబ్సిడీతో NREGSలో we are taking up

growing up of green fodder దానికి apart from the Endeavour of the Government and the regular Department మేము NREGS ని కూడా.... రైట్.

కన్వర్షన్స్ విషయానికి వస్తాను. గతంలో ఈ ల్యాండ్ డెవలప్‌మెంట్ గురించి కానీ, Irrigation system development గురించి కానీ, Horticulture గురించి కానీ, కన్వర్షన్స్ అన్నది it was only confined to S.C., S.T. and below poverty line ప్రజలకు ఉండేది. గడచిన వారంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, గ్రామ గ్రామంలో ఉండే small and marginal farmers అందరికీ ఈ కన్వర్జన్స్ అన్నీ ఆక్సెప్ట్ చేయడం జరిగింది. కాబట్టి ఈ ల్యాండ్ డెవలప్‌మెంట్ కానీ, హార్టీకల్చర్ ప్రోగ్రామ్స్ కానీ, మైక్రో ఇరిగేషన్, ఇతర వాటర్ సిస్టమ్స్ గానీ వీటన్నిటినీ NREGS లో తీసుకొంటామని మీకు చెపుతున్నాను. అలాగే స్టోరేజీ ట్యాంకుల గురించి అడిగారు దాన్ని కూడా టేకప్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. సోషల్ ఆడిట్‌కి సంబంధించిన సమాచారం it is already in the Web site. గత ప్రభుత్వంలో నీరు–మీరు కార్యక్రమంలో జరిగిన వ్యవహారాల్నింటిని దృష్టిలో పెట్టుకొని, అటువంటివి మరోమారు జరుగకుండా చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, అన్ని మండలాల్లో సోషల్ ఆడిట్ జరిగింది. ఆ వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలని కోరాము. వారు వెబ్‌సైట్‌లో పెట్టామని అన్నారు. మేము మళ్లీ అది చూసి వస్తాము. At a glance చూస్తే, Number of Mandals covered 830, Number of Gram Panchayats covered 1720, Number of cases of irregularity noticed 12842. అంటే 17000 గ్రామ పంచాయతీల్లో 2/3 గ్రామాల్లో అవకతవకలు, అవినీతి జరిగిందని మీ సోషల్ ఆడిట్ నివేదికలే తెలియజేస్తున్నాయి. అదేమాదిరిగా అదిలాబాద్‌లోని భీమిడి మండలంలో దాదాపు కోటి రూపాయల అవినీతి జరిగింది. స్వయాన గ్రామీణ కమీషనర్ వెళ్లి చూసి వచ్చి, అక్కడ కోటి 50 లక్షల రూపాయల అవినీతి జరిగిందని చాలా స్పష్టంగా చెప్పారు. కుబీర్ మండలంగానీ, తెల్కపల్లి, నాగర్ కర్నూల్‌లో ఎక్కడ చూసినా, కోటి, రెండు కోట్లు మూడు కోట్ల రూపాయల అవినీతి జరిగింది. ఇటువంటివి జరిగినప్పుడు ఇంకా భయం ఉండాలి. మీరు తీసుకొనే ఇ యాక్షన్ చిన్న చిన్న వారిపైన ఉంటోంది. అది కూడా, ఎవరైతే వారిని ప్రోవోక్ చేసి తప్పు చేయించారో వారిపైన లేవు. ఎమ్.పి.డి.ఓ.లు 14 మంది, మండల ఇంజనీర్స్ 9మంది, Additional P.Os removed 14, Computer Operators removed 18, Technical Assistants removed 18, Field Assistants removed..... వారు మీ పే రోల్స్‌లో కూడా లేరు. మొత్తం 1894 మంది.

శ్రీ వట్టి వసంతకుమార్ : మేమే వారికి పేచేస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఈ రోజు 'పనికి ఆహార పథకం' లో జరిగిన అవకతవకల గురించి చెప్పారు. ఈ పనికి ఆహార పథకం తీసుకువచ్చినప్పుడు మేము 'ఆస్కీ' ద్వారా రెవ్యూ చేయించి, ఆ రిపోర్టుని హౌజ్‌లో పెట్టి చర్చించాము. ఆ రోజు పనికి ఆహార పథకం దేశంలో ఎక్కడా లేదు. కేవలం మన రాష్ట్రంలోనే ఉండేది. ఆనాడు మన రాష్ట్రానికి 50 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం తీసుకువచ్చి, బియ్యం ధర పెరకుండా మేము కాపాడగలిగాము. పేద వాడి ఇంటి ఇంటికి మూడు బస్తాల చొప్పున బియ్యం వెళ్లడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని పేద వారు నేటికీ గుర్తు పెట్టుకొన్నారు. మీరు ఏదో ఎదురుదాడి చేస్తే సరికాదు. వినండి. సభలో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. మొత్తం రాష్ట్రంలో, కనీసం 50 శాతం అవినీతి

జరిగినట్లు ఈ సోషల్ ఆడిట్‌లో ఉంది. సోషల్ ఆడిట్‌లో ఎస్టాబ్లిష్ అయిన కేసుల గురించే మేము చెపుతున్నాము. మీరు ఫీల్డ్ ఆఫీసర్లను, ఫీల్డ్ అసిస్టెంట్స్‌ని పట్టుకొన్నామని అంటున్నారు. ఎవరండి వారు. ఔట్‌సోర్సింగ్ వారు. వారి దగ్గర నుండి మీరు ఒక్క రూపాయి కూడా మీరు రికవరీ చేయలేరు. మీ కార్యకర్తలు తిన్నారు. మీ కార్యకర్తలు ఇష్ట ప్రకారం భోజనం చేస్తే, మీ నాయకులు భోజనం చేస్తే, వారిపైన యాక్షన్ తీసుకోకుండా, ఫీల్డ్ అసిస్టెంట్స్‌పై యాక్షన్‌తీసుకొంటామని అంటున్నారు.

మ. 1.30

నేను ఒకటే అడుగుతున్నాను. ఈ రోజు వాళ్లు ఆలోచించవలసింది రాష్ట్రంలో కరువు వుంది. ప్రజ లకు సమస్యలు వున్నాయి. మేం కొన్ని సూచనలు యిచ్చాము. సోషల్ ఆడిట్ రిపోర్టు అన్నీ చూద్దాము. అవ సరం అయితే, ఒక హౌస్ కమిటీని వేయండి. ఎందుకు భేషజం? ఒక హౌస్ కమిటీని వేయండి. ఇచ్చిన సూచ నలు పకడ్బందీగా అమలు చేయడానికి ఏం చేయాలో చూద్దాము. ఒక హౌస్ కమిటీని వేయవలసిందిగా మేం డిమాండు చేస్తున్నాము.

రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది హౌస్‌లో ఆయన ప్రతిపక్ష నాయకుడుగా వున్న ప్పుడు 6 వ తేదీ మార్చి,2003 వ సంవత్సరంలో అడిగినది; ఆ రోజు మీ అందరూ నేను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అడిగారు; మనం అందరం కలసి యునానిమస్‌గా ఒక తీర్మానం చేసి దానిని కేంద్రానికి పంపిద్దామ న్నారు. నేను తీర్మానం ప్రవేశపెట్టాను. ఇప్పుడు మేం అందరం కూడా మిమ్మల్ని రిక్వెస్టు చేస్తున్నాము. ఈ రోజు డ్రౌట్ మీద చర్చ 9 వ రోజు కూడా జరిగింది. మీరు డ్రౌట్ మండలాలను అనౌన్సు చేయండి. ఈ రోజు ఈ హౌస్‌లో కూడా అలారమింగ్ సిట్యుయేషన్ వుంది కాబట్టి, ఒక తీర్మానాన్ని పాస్ చేద్దాము. మీరు ఇంట్రడ్యూస్ చేయండి. మేం అందరం మీకు సహకరిస్తాము. ఆ తీర్మానాన్ని కేంద్రానికి పంపిస్తే, ఈ రాష్ట్రంలో వుండే కరువు తీవ్రత కొంతవరకూ అయినా కేంద్రానికి అర్థం అవుతుంది. అది కూడా మూవ్ చేయవలసిందిగా ముఖ్య మంత్రి గారిని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు కరువుకు సంబంధించి చర్చ 9 వ రోజు అను కుంటాను. అంతకు ముందు నేను, మా మంత్రులు అందరం ప్రభుత్వం తరపున చెప్పిన జవాబుకు క్లారిఫికే షన్సు అయ్యాయి. క్లారిఫికేషన్సుకు మళ్లీ నేను జవాబు చెబుతున్నాను. ఈ జవాబు పైన మళ్లీ క్లారిఫికేషన్సు అడిగేటట్లయితే, అధ్యక్షా, నాకు మధ్యాహ్నం గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించి రైల్వే మినిస్టర్ ఆఫ్ స్టేట్ వచ్చారు. రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులందరినీ కూడా పిలిచి మీటింగు పెట్టడం జరిగింది. రైల్వేకు సంబంధించిన స్కీమ్సు అన్నీ కూడా అక్కడ డిస్‌కస్ చేసే అవసరం ఉంది కాబట్టి , క్లారిఫికేషన్సు లేవు అంటే నేను ఒక 5 నిమిషాల్లోనో, 10 నిమిషాలలోనో పూర్తి చేసే ప్రయత్నం చేస్తాను. లేదూ నా క్లారిఫికేషన్సుపై, రిప్లై పై మళ్లీ క్లారిఫికేషన్సు కావాలంటే , మళ్లీ ఆ క్లారిఫికేషన్సుపై మళ్లీ నా రిప్లై కావాలి కాబట్టి ..

MR. DEPUTY SPEAKER : దేర్ కెనాట్ బి సెకండ్ రౌండ్ ఆఫ్ క్లారిఫికేషన్స్. ముఖ్య మంత్రి గారూ మీరు కంప్లీట్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, అయితే నేను పూర్తి చేస్తాను. గౌరవ ప్రతిపక్ష నాయకుడు గారూ, దాదాపు ఇంతకు ముందు నేను చెప్పిన జవాబులన్నీ కూడా మళ్లీ చెప్పవలసి వుంటుంది, ఇప్పుడు

ఆయన అడిగిన తాలూకు క్లారిఫికేషన్స్‌కు. అంటే మళ్లీ ఇంకొక గంటన్నర స్పీచ్ నాకు అవుతుంది. సో యింతకు ముందు నేను చెప్పిన స్పీచే ... therefore, I would request the Leader of the Opposition to take that and again read it out. లేకపోతే నేను పంపించే ఏర్పాటు చేస్తాను. ఆయన కొత్త పాయింట్ ఒక్కటి కూడా చెప్పలేదు. But I have to answer it again. I think there is no need for me to repeat it again. ఒకటైతే చెప్పాలి, రైతులు సంతోషంగా వున్నారా లేదా మా పరిపాలనలో? లేరూ అని చెప్పే ప్రయత్నం చేస్తున్నారాయన. రైతులు, ప్రజలూ అందరూ కూడా సంతోషంగా వున్నారా లేదా అన్నది గడచిన మూడు మాసాల క్రితమే కదా అందరూ చెప్పింది. మళ్లీ చెప్పాలా? పూట పూటా చెప్తారయ్యా? చంద్రబాబు నాయుడు గారూ, వీలు కాదు, ప్రతి రోజూ చెప్పడానికి కష్టం అవుతుంది.

(ప్రతి పక్షాల నుంచి అభ్యంతరాలు)

మాకు వచ్చిన పర్సంటేజి కంటే మీరూ, మీ మిత్ర పక్షాలకు అందరికీ కలిసి వచ్చిన పర్సంటేజి రెండు పర్సంట్ తక్కువ. అది కూడా తీసుకోండి. వూరికే ఎందుకు మాట్లాడతారు? అధ్యక్షా, కిషన్ రెడ్డి గారన్నారు, ఎన్ఆర్ఇజిపిఎస్‌నే సర్వరోగ నివారిణి కాదన్నారు. కాదు. సర్వరోగ నివారిణి అని మేమన్నామా? కాదు. కాని కరువు వచ్చినపుడు most important గా ఇబ్బంది పడేదెవరు? మొట్ట మొదట ఇబ్బంది పడేది రైతు కూలి. ఆ రైతు కూలీకి సంబంధించి ... అధ్యక్షా, దయచేసి రన్నింగ్ కామెంటరీ ఆపమని చెప్పండి. That is not correct.

(Interruptions for TDP Benches)

MR. DEPUTY SPEAKER: Please restore the dignity of the House. అందరికీ వర్తిస్తుందండీ ఇది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఇది సర్వరోగ నివారిణి కాదు గానీ, most important vulnerable section is farm labourers. అధ్యక్షా, ఒకటైతే గమనించండి. ఎప్పుడైనా కూడా మామూలుగా పొలాలలో విత్తనాలు వేసేది ఎప్పుడండీ? Early Kharif తెలంగాణాలో కొంత ముందు విత్తడం జరుగుతుంది. ఉత్త రాదిలో తెలంగాణాకు ఆల్‌మోస్టు ఈక్వెలెంట్‌గా అదే సమయంలో విత్తడం జరుగుతుంది. మిడిల్ కోస్టులో రాయలసీమలో పోనీ వారమో, రెండు వారాలో, మూడు వారాలో లేటుగా జరుగుతుంది. ఇంకా కొంత నెల్లూరు ప్రాంతాలకు పోతే అక్కడ ఖరీఫ్ ఏ అక్టోబరులోనో మొదలవుతుంది. Nellore and part of Chittoor, అటువంటి పరిస్థితులలో మామూలుగా అయితే జూన్ సెకండ్ వీక్‌లోనో, చివరలోనో ఖరీఫ్‌కు సంబంధించిన విత్తనం వేయాలి. దీనికి సంబంధించిన క్రాప్ వచ్చే సరికి జులై, ఆగస్ట్, సెప్టెంబరు ఆఖరుకల్లా వస్తుంది. రైతుకు సంబంధించిన ఇబ్బందులు, ముఖ్యంగా ఫాడర్‌కు సంబంధించిన ఇబ్బంది, పంట రాకపోతే, దిగుబడి రాకపోతే వచ్చే ఇబ్బంది, కొంత ఆలస్యంగా బయట పడతాయి. కొంత ఆలస్యంగా ఇబ్బంది పడతారు. కాని అంతకంటే ముందు రైతు కూలీ బాధ పడతాడు. రైతు కూలీకి వ్యవసాయ పనులు లేకపోయే సరికి జూన్ మధ్య నుంచే ఇబ్బంది పడతాడు. కాబట్టే నేనన్నాను రైతు కూలీకి సంబంధించిన ఇబ్బందులు జూన్‌లోనే మొదలవుతాయని. కాబట్టి ఆ ఇబ్బందులకు సంబంధించి ఎన్ఆర్ఇజిపిఎస్ పనికి వస్తుందని అన్నాను గానీ, సర్వరోగ నివారిణి అని నేను అనలేదు.

పోతే ఇంకొక సభ్యుడు అన్నారు, క్రాప్ ఇన్సూరెన్సు ఏమిటి? ఒక్క అనంతపురం జిల్లాకే రూ.650 కోట్లు, కడప జిల్లాకు రూ.110 కోట్లు, కర్నూలు జిల్లాకు రూ.10 కోట్లు – ఇంక మిగిలిన జిల్లాలకు ఏమీ లేవా, తెలంగాణా జిల్లాలకు అసలే లేవా అన్నారు. అధ్యక్షా, ఎక్కడైనా ఇన్సూరెన్సు ఎప్పుడు చేసుకుంటారు? మనుష్యులకీ ఇన్సూరెన్సు చేసుకుంటారు అధ్యక్షా. కాని దీనిలో చచ్చిపోయిన వారికి ఇన్సూరెన్సు వస్తుందా లేక బతికున్న వారికి కూడా ఇన్సూరెన్సు వస్తుందా అధ్యక్షా? అలాగే కదా క్రాప్ ఇన్సూరెన్సు కూడా? క్రాప్ ఇన్సూరెన్సుకు అనంతపురం జిల్లా ఎలిజిబుల్ అవుతుంది. అనంతపురం జిల్లాకు ఎలిజిబిలిటీ వచ్చింది కాబట్టి అనంతపురం జిల్లాకు ఇన్సూరెన్సు వచ్చింది. అతనేమో చచ్చిపోతే అతనికి ఇన్సూరెన్సు ఇయ్యాలా? నేను చావకుండా బతికుంటే నాకు ఇన్సూరెన్సు వస్తుందా అంటే? ఇట్లా మాట్లాడితే ఎలా? ఇన్సూరెన్సు కట్టిన వాళ్లందరికీ ఎవరెవరికైతే రావాలో దాని ప్రకారం నారమ్సు ప్రకారం after all ఇన్సూరెన్సు అంటే ఇన్సూరెన్సు కంపెనీ ఇచ్చేది కాదు. ఇన్సూరెన్సు కంపెనీ అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పని చేస్తుంది. అది కేవలం అకౌంటు మెయింటెయిన్ చేసేది. వాళ్లు ఒక్క రూపాయి కూడా నష్టం భరించరు. ఇన్సూరెన్సుకు సంబంధించిన లాభ నష్టాలన్నీ గవర్నమెంటాఫ్ ఇండియా, స్టేట్ గవర్నమెంట్సుకు సంబంధించినవే. మనం కట్టిన ప్రీమియం పోతే, బ్యాలెన్సు మొత్తం ఎంత అయితే కట్టాల్సి వుంటుందో అది స్టేట్ గవర్నమెంటు సగం, సెంట్రల్ గవర్నమెంటు సగం భరిస్తుంది. అనంతపురం జిల్లాకు రూ.650 కోట్లు ఇచ్చింది అంటే, సగం రాష్ట్ర ప్రభుత్వం, సగం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చింది. కడప జిల్లాకు రూ.110 కోట్లు ఇచ్చింది అంటే అది కూడా సగం రాష్ట్ర ప్రభుత్వం, సగం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిందే. ఎవరెవరికైతే ఎలిజిబిలిటీ వుంటుందో ఆ ఎలిజిబిలిటీ ప్రకారం తప్పకుండా ఇన్సూరెన్సు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం అధ్యక్షా. చాలా సీరియస్‌గా మైక్రో లెవల్లో పోయి, ప్రతి విలేజిని యూనిట్‌గా తీసుకుని, ఎక్కడైక్కడైతే రైతులకు సంబంధించిన మేళ్లు రాగలగుతాయో అక్కడ ప్రతి మేలును వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాం.

మ.1.40

ప్రతి విలేజ్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని మైక్రో లెవెల్లో పరిశీలిస్తూ ఎక్కడెక్కడైతే రైతుకు మేలు చేయగలమో ఆ మేలు చేయటానికి ప్రయత్నిస్తున్నాము. జయప్రకాష్ నారాయణగారు మాట్లాడుతూ డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించిన క్లోరినేషన్ మొదలగు కార్యక్రమాలు జాగ్రత్తగా చేయమన్నారు, తప్పకుండా చేస్తాము. అదేవిధంగా అగ్రి యూనిట్స్ బాగా పనిచేస్తున్నాయి, మిగిలిన స్టేట్‌లో కూడా ఏర్పాటుచేయమన్నారు. ఈ అగ్రి యూనిట్స్‌కు సంబంధించిన రెవ్యూ నావద్దే తీసుకుని whatever has to be done, I will do it. పవర్ డిస్ట్రిబ్యూషన్ జాగ్రత్తగా చూడాలని లేకపోతే ఇబ్బందులు ఎదురౌతాయని అన్నారు. పవర్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో కూడా చర్యలు తీసుకుంటాము. మాగ్జిమమ్ సేవింగ్స్ ఎక్కడెక్కడైతే రాబట్టుకోగలమో అదంతా రాబట్టుకునే ఏర్పాటుచేస్తాము. క్లౌడ్ సీడింగ్‌కు సంబంధించిన రిజల్ట్స్ మీవద్ద ఏమైనా ఉన్నాయా అని అడిగారు. క్లౌడ్ సీడింగ్‌కు సంబంధించిన ఎసెస్‌మెంట్ అంతా సీజన్ కంప్లీట్ అయిన తరువాతే వస్తుంది. ఎక్కడెక్కడైతే క్లౌడ్ సీడింగ్‌చేస్తే వర్షాలు పడటానికి అవకాశం ఉన్నదో అక్కడకు విమానాలు వెళ్లి క్లౌడ్ సీడింగ్ చేసే ఏర్పాటు తప్పకుండా చేస్తాము.

డ్రౌట్ డిక్లేర్ చేయమని అన్నారు. చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ మీకేమైనా నమోషీనా, భేషజాలు ఉన్నాయా అని అడిగారు. మాకెటువంటి నామోషీ లేదు, భేషజాలు లేవు. మేము చాలా క్లోజ్‌గా అబ్జర్వ్ చేస్తున్నాము. Everyday we are observing the situation. నిన్న, మొన్న నేను చెప్పిన మేరకు ఆగస్ట్ నెల రెవ్యూ తీసుకుంటే అప్పటికి 16% వరకు మాత్రమే క్రాప్ లోన్స్ ఇచ్చారు. నిన్న చూసేసరికి అది 50% అయినది. సోమవారం I called the meeting of all the bankers. ఆ రోజు ప్రోగ్రెస్‌చూసి వారు ఇంకా నాలుగైదు రోజులు కావాలంటే ఆ తరువాత చేస్తాము, ఏమీ ఇబ్బందిలేదు చేయండని చెబితే, వారికి మనకు కాన్సెసెస్ వస్తే సోమవారమే డిక్లేర్ చేస్తాము. దీంట్లో భేషజాలకు పోవలసిన అవసరం ఏముంది? మీకుగాని, మాకుగాని అల్టిమేట్‌గా ఇంట్రెస్ట్ ఏమి ఉంటుంది? రైతులకు ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ మేలు చేయాలనే ఉంటుంది. మీకైనా వేరే ఉద్దేశ్యం ఉంటుందని మేము అనుకోవటంలేదు. మీకుగాని, మాకుగాని, ఇక్కడకు వచ్చిన 295 మందికి ఏదో ఒక విధంగా రైతాంగానికి మేలుచేయాలనే ఉద్దేశ్యం తప్ప వేరే ఉద్దేశ్యం ఉంటుందని మేము అనుకోవటంలేదు. As a responsible Government, ఎప్పుడు డిక్లేర్ చేయాలనేది జాగ్రత్తగా చూస్తున్నాము. మీరు చెప్పిన విషయాలన్నీ మేము గమనిస్తున్నాము. ఎక్కడ, ఎప్పుడు, ఏది చేయాలంటే అది చేయటానికి every day and every minute, we will keep our eyes wide open and I assure you that we will try to do everything that is needed.

లోన్ వేవర్‌గురించి అడిగారు. ఇది కష్టమౌతుంది. మాటమాటకు లోన్ వేవర్ అంటే కష్టం. గడచిన 5 సంవత్సరాలలో కరువు లేదు. ఈ సంవత్సరం కరువు వచ్చింది. అంతకుముందు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న 9 సంవత్సరాల్లో 7 సంవత్సరాలు కరువు వచ్చింది. ఆ 7 సంవత్సరాల్లో కనీసం ఒక్కసారైనా లోన్ వేవర్ చేయండని అడగాలనే ఆలోచన చంద్రబాబునాయుడుగారికి రాలేదు. గడచిన 5 ఏళ్లలో వర్షాలు పడ్డప్పటికీ కూడా కేంద్రప్రభుత్వం లోన్ వేవర్‌చేసి ఒక్క మన రాష్ట్రానికే రూ.11,350 కోట్లు ఇచ్చింది. ఇంకో రూ.1850 కోట్లు మేము ఇచ్చాము. మొత్తం కలిపి సుమారు రూ.13,000 కోట్లు. అంతకుముందు ఇచ్చిన ఇంట్రెస్ట్ వేవర్ సుమారు రూ.2000 కోట్లతో కలిపి మొత్తం సుమారు రూ.18,000 కోట్లు వేవర్స్ గత సంవత్సరమే ఇచ్చాము. అప్పుడు క్లియర్‌గా చెప్పటం జరిగింది. ఇది ఒన్‌టైమ్ ఎఫైర్, ప్రతిసారి చేయలేమని చెప్పాము. ఆల్టర్‌నేటివ్‌గా ఏమిచేయాలంటే ఇన్సూరెన్స్ ఎఫెక్టివ్‌గా ఉండేట్లు ప్రయత్నం చేయాలి. ఏ ఒక్క రైతుకైనా క్రాప్ పోయినట్లయితే దానిపైన ఇన్సూరెన్స్ వచ్చేట్లు ఏర్పాటుచేసుకోవాలి, ఆల్టర్‌నేటివ్ క్రాప్స్ వేసుకోవలసి వస్తే సీడ్స్ సబ్సిడి, ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చి రైతులు నిలబడేట్లు చేయాలి. ఇవన్నీ మేము చేస్తున్నాము. దీంట్లో ఏమాత్రం తేడా లేదు. గడచిన అయిదు సంవత్సరాలలో our Government is known as farmers' friendly Government. మాది రైతు పక్షపాతి గవర్నమెంట్ అని ప్రజలు అనుకున్నందుకే మేము మరల అధికారంలోకి వచ్చాము. నేను అందరినీ మరలా ఒకసారి కోరుతున్నాను. దయచేసి panic buttons నొక్కవద్దు. We are here to protect the farmer in every possible way. Please cooperate with us. I

assure you that with your cooperation and also with the cooperation of all the Members of this August House, we will get over the crisis. మనందరం యుద్ధప్రాతిపదికపై చేయవలసిన ప్రతి కార్యక్రమాన్నిచేసి రెతులకు, రైతుకూలీలకు, చేతివృత్తులవారికి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరకు కావలసిన ప్రతి పనిచేసి మనం ఈ సిట్యుయేషన్‌ను ఓవర్‌కమ్ చేశామని తప్పనిసరిగా అనిపిస్తామని సవినయంగా మనవిచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, I want to protest. కరువుపైన 9 రోజులు చర్చ జరిగింది.

(అంతరాయం)

డెఫినెట్‌గా ప్రొటెస్ట్‌చేసే హక్కు నాకు ఉన్నది. స్పీకర్‌గారు ఎలా చేశారు, ప్రొటెస్ట్ చేయనీయండి. అధ్యక్షా, తొమ్మిదవ రోజు.....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: I am sorry to interfere అధ్యక్షా. నేను ఇంతకుముందే మనవిచేశాను. కావాలంటే ఈ చర్చ కొనసాగిద్దాము. మీరు ఆయనకు ప్రొటెస్ట్‌చేయటానికి అవకాశం ఇచ్చారు. ఆయన ప్రొటెస్ట్ అని అర్ధగంట మాట్లాడతారు. ఆయన మాట్లాడిన తరువాత మరల మేము అర్ధగంటసేపు మాట్లాడాలి. ఇంతకుముందే నేను మనవిచేశాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియానుండి రైల్వే మినిస్టర్ వచ్చారు. వెళ్లకపోతే నాకు మర్యాదగా ఉండదు. మొత్తం ఎమ్.పి.లను రమ్మని చెప్పాను. పోకపోతే బాగుండదు. ఆయన ప్రొటెస్ట్ చేయాలనుకుంటే సోమవారం చేయమని చెప్పండి, నాకేమి అభ్యంతరం లేదు. ఇంకొక విషయం ఏమంటే అధ్యక్షా నిన్న కూడా ఇదే పరిస్థితుల్లో స్పీకర్‌గారు హౌస్ ఎడ్‌జర్న్ చేసినప్పుడు ఇది స్పీకర్‌గారి తప్పు అన్నట్లు ప్రొజెక్ట్ చేసే ప్రయత్నం తెలుగుదేశం పార్టీ చేసింది. ఇది మీ తప్పు కానే కాదు. 1.30 తరువాత యునానిమస్‌గా హౌస్ జరపాలని అనుకుంటేనే హౌస్ జరపాల్సి వస్తుంది. అప్పుడైనా ఈ విషయమై opinion of the House తీసుకోవలసి వస్తుంది. అటువంటి సమయంలో సభా నాయకుడు లేచి నాకు సమయం లేదు, వీలు కాదు అని అంటే స్పీకర్‌గారికి వేరే ఏవిధమైన బాధ్యత ఉండదు. ఉన్న పరిస్థితినిబట్టి తప్పనిసరిగా సోమవారం పెట్టుకుందాము. నాకేమి అభ్యంతరం లేదు.

MR. DEPUTY SPEAKER: The Leader of the House is very much within his rights to advise this House on how to function. What the Leader of the House said yesterday is nothing wrong. There is nothing wrong in advising the House about the need to take a break. I am setting the records straight. గౌరవ ముఖ్యమంత్రిగారు అన్న పాయింట్స్‌పై I am only setting the records straight. The Leader of the House is definitely entitled. The Business of the Government and

the Business of the House is generated by the Leader of the House. దయచేసి ఆ మాత్రం కూడా తెలియకుండా aspersions cast చేయవద్దు. There is no need to cast aspersions. I am only giving a minute for your Protest. After that, I will adjourn the House. Leader of the Opposition, only on the Protest.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ముఖ్యమంత్రిగారికి చాలా స్పష్టంగా చెప్పాము. తెలుగుదేశం పార్టీ తరపున అన్ని విధాల సహకరిస్తున్నాము. మీరు కూడా కరువు బాధితులను ఆదుకోవటానికి ముందుకు రమ్మని పదేపదే రిక్వెస్ట్ చేశాము. 9 రోజులు అయినది. మరలా పదవ రోజు కూడా ఈ సమస్యను సాగదీద్దామనే ఆలోచన తప్ప రైతులకు హామీ ఇచ్చి వారిలో ఒక నమ్మకాన్ని క్రియేట్ చేయాలనే ఆలోచన మీకు రావటంలేదు. దీనికి నిరసనగా తెలియచేస్తున్నాము. ఇదే ముఖ్యమంత్రి, ఇదే హౌస్‌లో అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు 8 మార్చ్, 2003లో ఒక తీర్మానం పాస్ చేశాము. రూ.2,374 కోట్లు గ్రాంట్ కావాలని, 2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కావాలని, అదేవిధంగా ఋణాలపై వడ్డీ మాఫీ చేయాలని మనం ఒక తీర్మానాన్ని పాస్ చేశాము. ఈరోజు కూడా ఒక తీర్మానం పాస్ చేద్దామంటే దానికి కూడా ముందుకు రాలేదు. కరువు మండలాలు డిక్లేర్ చేద్దామంటే దానికి కూడా ముందుకు రాలేదు.

మ. 1.50

రాష్ట్రంలోరైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తొమ్మిది రోజులగా మనం చర్చించాము. ఈ తొమ్మిది రోజుల చర్చ ఫలితంగా రైతులకు మనోధైర్యం రాలేదు. దీనికి ప్రధాన కారణం మీరు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రైతుల ఆత్మహత్యలను నివారించడానికి కాకుండా వారి మనోభావాల్ని దెబ్బ తీసే పరిస్థితులను మీరు తెస్తున్నారు. దానికి నిరసన తెలుపుతున్నాము. రాష్ట్రంలో పంటలు పూర్తిగా పోయాయి. కరువు వల్ల చాలా బాధలు పడుతున్నారు. ఈ రోజు మీ ప్రవర్తన చూస్తుంటే రోమ్ నగరం తగలబడిపోతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుకున్నట్లు మీరు ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టమొచ్చిన ప్రకారం ప్రవర్తిస్తున్నారు. దీనికి నిరసన తెలుపుతున్నాము. సమస్య జటిలంగా ఉన్నా సమస్యను పరిష్కారం చేసి బాధితుల్ని ఆదుకోవాల్సిన అవసరముంది. మేం చాలా డిమాండ్స్ పెట్టాము. డ్రౌట్ డిక్లేర్ చేయమన్నాము. పంటలకు నష్టపరిహారమివ్వమన్నాము. కరెంటు ఇవ్వమన్నాము. ఉపాధి హామీని ఎక్స్‌టెండ్ చేయమన్నాము. ఏదీ మీరు చేయడం లేదు. మీ ప్రవర్తనకు నిరసన తెలుపుతున్నాము. కరువు బాధితుల్ని ఆదుకోవడంలో మీరు పూర్తిగా ఫెయిలయ్యారు. దానికి నిరసనగా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది

(తెలుగుదేశం సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ కె.చిరంజీవిః అధ్యక్షా, నిజంగా ఎలాంటి పరిస్థితి అంటే 50 సంవత్సరాల తరువాత దారుణమైన కరువు అని అందరూ అనుకున్న తరువాత దానికి సంబంధించి ఆదుకునే ప్రయత్నంలో క్లారిటీ అంటూ లేదు. మేమందరం అన్నిరకాలుగా డిమాండ్స్ పెట్టినా సరే వాటిపై ఒక క్లారిటీ ఇవ్వకుండా మమ్మల్ని కొంచెం అయోమయానికి, గందరగోళానికి గురి చేశారు. రైతులను ఎలా ఆదుకుంటారన్న దానికి ఖచ్చితమైన అభిప్రాయం వ్యక్తం చేయలేదు. దీనిపై వ్యవసాయదారుల్లో, రైతు కూలీలలో మరియు కరవు బాధితుల్లో

కూడా అయోమయం, గందరగోళం నెలకొని వుంది. వీటిపై సరైన సమాధానం ఇవ్వకపోవడాన్ని మేము హర్షించలేకపోతున్నాం , దానికి మేము నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాం .

(ప్రజారాజ్యం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, రెండ్మిది రోజుల చర్చ తర్వాత ఇంత భయంకరమైన కరవు సందర్భంలో కరవు జిల్లాలుగా ప్రకటిస్తారని భావించాం . దానిని ప్రకటించనందుకు నిరసనగా, ఈ సభ యునానిమస్‌గా పది వేల కోట్ల రూపాయల ప్యాకేజీ అందజేయాలని కోరుతూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరినప్పటికీ ఆ ప్రయత్నం చేయనందుకు నిరసనగా, అదే విధంగా మాట ల్లో చెప్పినంత గొప్పగా చేతల్లో ముందుకు రానందుకు నిరసనగా టిఆర్‌యస్ ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తోంది.

(టిఆర్‌యస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ జి. మల్లేష్ : అధ్యక్షా, ఈ హౌస్‌లోని సభ్యులందరూ కరవు వుందని ఏకాభిప్రాయం వ్యక్తం చేసినా, అలాగే మంత్రులకు కూడా ఇక్కడ కరవు పరిస్థితులున్నాయని తెలిసినప్పటికీ, మేమందరమూ కూడా చెప్పినా కరవును డిక్లేర్ చేయనందుకు మేము నిరసన వ్యక్తం చేస్తున్నాం . రైతులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోనందుకు నిరసన తెలుపుతున్నాము. కరవును డిక్లేర్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడానికి ముఖ్యమంత్రిగారు ఎందుకు సిద్ధంగా లేరో అర్థం కాని పరిస్థితి వుంది. ఈ కరవు పరిస్థితిని ఎదుర్కోవడానికి కేంద్రం నుంచి పది వేల కోట్ల నిధులు సాధించుకోవలసిన అవసరం వుంది. అందుకు ముఖ్యమంత్రిగారే చొరవ చూపించాలి. ఎందుకంటే ఈ రాష్ట్రం నుంచి 33 మంది యంపీలను పంపించిన ఘనత మనకుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం మనపై చిన్నచూపు చూస్తారని నేను అనుకోవడం లేదు. కానీ మనకు అడిగే శక్తి లేనందున మనం నష్టపోయే పరిస్థితి వుంది. కాబట్టి ప్రభుత్వం కరవు డిక్లేర్ చేయకుండా వున్నందుకు నిరసన వ్యక్తం చేస్తూ సిపిఐ పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాం .

(సిపిఐ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, 50 సంవత్సరాల తర్వాత అత్యంత కరవు పరిస్థితులున్నాయని ప్రభుత్వమే అంగీకరించింది. ఇటువంటి పరిస్థితుల్లో పశుగ్రాసం సరఫరా విషయంలో గానీ, విద్యుత్ సరఫరా విషయంలో గానీ రైతుకు సంబంధించిన బ్యాంకు అప్పుల వసూలును వాయిదా వేసే విషయంలో గానీ, ఈ ప్రభుత్వం సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిను ఈ సభ ముందు పెట్టనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాం .

(బిజెపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రమొత్తం కరవు గురైందనే విషయంలో అందరమూ ఏకాభిప్రాయంతో వున్నాం . ఈ కరవు పరిస్థితుల్లో రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాలనే దానికి సంబంధించి నిర్దిష్టంగా ఫలానా, ఫలానా చేయబోతున్నాం అనే పద్ధతులు గవర్నమెంటు ఇచ్చిన రిప్లైలో రాలేదు. దానికి సంబంధించి మేము అనేక సూచనలు చేసినప్పటికీ తగిన సమాధానం ప్రభుత్వం నుంచి రాలేదు కాబట్టి మా పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

(సిపియం పార్టీ సభ్యుడు సభ నుంచి వాకౌట్ చేశారు.)

డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి ః అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీలకు కేవలం రాజకీయ దివాలాకోరుతనం తప్ప మరొకటి మటుకు కనబడడం లేదు. మరీ ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షనాయకుడైతే తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నపుడు ఏమి చేశారన్నదాన్ని ఆయనను ఆయనే ప్రశ్నించుకుంటే ఆయన దివాలాకోరుతనం ఆయనకే అర్థం అవుతుంది. వీళ్లందరూ కలిసి మాపైన తప్పులు పట్టడానికి ఒక్క చిన్న పాయింట్ ఏదో ఉందని చూపించే ప్రయత్నం చేస్తున్నారు. అదేమంటే – కరవు ప్రకటించాలి, కరవు ప్రకటించాలి, మీ సొమ్మేమి పోతుందని అంటున్నారు. మాకు తెలియదాండీ అది? మా సొమ్మేమి పోదు. కరువు ప్రకటిస్తే ఇంకా ఏదైనా మేలు జరిగే అవకాశం వుంది. రైతులకు ఎంత ఎక్కువ మేలు చేయడానికి అవకాశం వుందో అంత ఎక్కువ ప్రయత్నం చేస్తున్నాం మేము . ఎన్ని సార్లు చెప్పాలండీ? ఈ నెల రెండో తేదీన నేను రెవ్యూ చేస్తే రూ. 14వేల కోట్లలో కేవలం 16 శాతం పంట రుణాలు మాత్రమే శాంక్షన్ అయ్యాయి. మళ్లీ నిన్న గాక మొన్న రెవ్యూ చేసినప్పుడు 50 శాతం అంటే రూ.7వేల కోట్ల వరకు మంజూరయ్యాయి. రేపు మళ్లీ సోమవారం నాడు బ్యాంకర్స్‌తో మాట్లాడబోతున్నాం . డ్రౌట్ డిక్లేర్ చేయండి, ఇబ్బంది లేదని వాళ్లంటే వెంటనే చేస్తాం . లేదంటే ఇంకొక వారం రోజులు టైము ఇమ్మంటే ఇస్తాము. కరవు డిక్లేర్ చేస్తే రుణాలు ఇవ్వడానికి మాకు సమస్యలు వస్తాయని వాళ్లు అంటున్నారు. ఎందుకంటే ఈ నెల 15 నుంచి 20 వరకు మంచి వర్షాలు పడ్డాయి. ఈ వర్షాలలో రైతులకు సంబంధించి ఏ పంటలు వేయాలనే విషయాలు క్లోజ్‌గా అబ్జర్వ్ చేసి, ఆ పంటలు వేయించడానికి దానికి సంబంధించిన రుణాలు ఇప్పించే కార్యక్రమాలు అన్నీ ఈ ఖరీఫ్‌లో చేస్తున్నాం . మనం టార్గెట్ పెట్టుకున్న రూ.14వేల కోట్ల రుణాలకు సంబంధించి ఏ ఐదు శాతమో, పది శాతమో తగ్గినా కూడా ఆ మేరకు రైతులకు పంట రుణాలు ఇప్పించగలిగితే రైతులకు ప్రయోజనం కలగదాండీ? వీళ్లు చెప్పారు కాబట్టి ఏదో వాళ్లను గాలికి వదలేసే పరిస్థితి రానివ్వం . ఏదో కొంతమంది చిరంజీవి లాంటి కొత్తవాళ్లు తెలియక మాట్లాడినా అర్థం చేసుకోవచ్చు . కాని చంద్రబాబు నాయుడు గార్కి తెలియక కాదు కదా ! కేవలం రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడు చంద్రబాబు నాయుడు. ఏదో ఒక విధంగా రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నాడు . చంద్రబాబు నాయుడు వర్షాలు పడుతున్నందుకు బాధ పడుతున్నాడు. ఇదేంది, నేను అధికారంలో వున్నపుడు ఇంత బాగా వర్షాలు రాలేదే అని బాధ పడ్డాడు . పోయిన ఐదు సంవత్సరాలు వర్షాలు బాగా పడినందుకు బాధ పడ్డాడు, ఈ సంవత్సరం మొదట్లో అంతో ఇంతో వర్షాలు రానందుకు సంతోషపడ్డాడు . కేంద్రప్రభుత్వానికి సంబంధించి కేంద్రం మీద ఒత్తిడి తీసుకరావడానికి ఒక రెజల్యూషన్ పెడదామంటున్నాడు . వాళ్లు(కేంద్రం) చేయకపోతే కదా ? వాళ్లే పిలుస్తున్నారు, మాట్లాడుతున్నారు, జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రూ. 4800కోట్ల బడ్జెటు ఈ సంవత్సరం పెట్టుకుంటే దానికి అదనంగా ఇంకొక రూ. 2వేల కోట్లు ఇవ్వాలని మొన్న గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రితో మాట్లాడినపుడు అడిగితే రెండు వేల కోట్లు కాదు, మూడు వేల కోట్లయినా నాలుగు వేల కోట్లయినా సరే ఇస్తామన్నారు.

మ.2.00

దానికి మళ్లీ రెజల్యూషన్ పెట్టాలండీ ఇక్కడ? మావల్లే ఏదో వచ్చిందనిపించుకోవడానికే వీళ్ల కష్ట మంతా తప్ప మరొకటి కానేకాదు. ఇంత చేసి, వీళ్లు చేసిందల్లా ఏమిటంటే – ఏదో అయిపోయింది, ఏదో అయిపోయిందని ..... మామూలుగా పంట రాకపోతే అప్పుడు రైతులకు కష్టాలు కనబడుతాయి గానీ పంట వేసుకోకుండానే మొదటి రోజు నుంచీ ఏదో అయిపోయింది, ఏదో అయిపోయిందని చెప్పి మాట్లాడుతు న్నారు. వీళ్ల పుణ్యమా అని చెప్పి కనీసం 25 మంది రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు. ఈ సంవత్సరం జనవరి ఒకటి నుంచి జూలై ఒకటి వరకు ఆ ఆరు నెలల్లో కేవలం ఇద్దరు మటుకే రైతులు ఆత్మహత్యలు చేసు కుంటే ఈ నలభై, యాభై రోజుల్లో కనీసం 25 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం వీళ్లే . వాళ్ల

మనోధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం వీళ్లు చేయడం వల్లే, ఆ panic button ను అనవసరంగా ఒత్తడం వల్లే. గవర్నమెంటు పట్టించుకోవడం లేదని వీళ్లు, వీళ్లకు సంబంధించిన పత్రికలు విపరీతంగా రాయడం జరిగింది. మరీ ముఖ్యంగా ఆంధ్రజ్యోతి, ఈనాడులకైతే పనీ, పాట లేదు. ప్రతిరోజూ ఏదో ఒక విధంగా .. అది బాగాలేదు, ఇది బాగాలేదు, అదట్లా పాయె, ఇదట్లా పాయె, చిరంజీవి పార్టీలో మనుషులు లేరు, ఇంకొక చోట మనుషులు లేరు, అక్కడ వున్న వాళ్లు ఇట్ల పోతున్నారు, ఇక్కడ వున్న వాళ్లు అట్ల పోతున్నారని చెప్పి రాయడం . ఇదే పని. ఇది కాదు అధ్యక్షా . ప్రతిపక్షాలకు ఒక రెస్పాన్సిబిలిటీ ఉండాలి, పత్రికలకూ ఒక రెస్పాన్సిబిలిటీ వుండాలి. చాలా అన్యాయంగా, ఈ విధంగా వ్యవహరిస్తున్న ప్రతిపక్షాలకు కనీసం ఆ దేవుడైనా కొంచెం మంచి బుద్ధి ఇవ్వాలని నేను ఆశిస్తున్నాను. నేనైతే రాష్ట్ర ప్రజలకు మనవి చేస్తున్నా, వాళ్లు(ప్రతిపక్షాలు) ఏమైనా అనుకోనీ, ఏమైనా మాట్లాడనీ . మాకు ప్రజల పట్ల బాధ్యత వుంది అధ్యక్షా . మేము ఐదు సంవత్సరాలు అధికారం చేసిన తర్వాత కూడా మళ్లీ మమ్ములనే అధికారంలోకి తీసుకొచ్చారంటే వాళ్లకు మామీద ఎంత విశ్వాసం వుందన్నది మేము మరచిపోం . రాష్ట్ర ప్రజలు మా పట్ల ఉంచిన విశ్వాసాన్ని ఏ ఒక్కరోజూ పొరపాటున కూడా వమ్ము చేయం . అహర్నిశలు, రాత్రిపగలూ, నిద్రపోయినా నిద్రలేచినా వారి యొక్క మంచిచెడ్డలే మేము ఆలోచన చేస్తాం తప్ప మరొకటి కానే కాదు. ఎంత ఇబ్బంది వచ్చినా మీరు ఏ కొంచెం కూడా భయపడకండి, మనోధైర్యాన్ని కోల్పోకండి, మన అదృష్టవశాత్తు కేంద్రంలో కూడా కాంగ్రెస్ మెజారిటీలో వున్న ప్రభుత్వం అధికారంలో వుంది. తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం, మేము కలిసి ఏ ఒక్క పేదవాడికి, ఏ ఒక్క రైతుకూ, ఏ ఒక్క చేతివృత్తుల వాడికీ ఏ ఒక్కరికైనా ఏ విధమైన ఇబ్బందులు లేకుండా, ఈ కష్టాల నుంచి బయట వేయడానికి మళ్లీ మేము పునరంకితం అవుతామనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY SPEAKER : Now, the House is adjourned to meet again at 8.30 a.m. on Monday.

(The House, then adjourned at 2.04 p.m. to meet at 8.30 a.m. on Monday, 24th August, 2009.)

***